# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*




ఆంధ్రవిష్ణువు నాదరించిన ప్రవాసాంధ్రుల తన్మయతలు
త్యాగరాజుని సరిగమధ్వని ప్రతిధ్వనించు సంగీతగతులు
కూచిపూడిని కాచిపోసిన నృత్యనాట్య మరుస్రవంతులు
పారి ప్రవహించు పశ్చిమము వెలిగించె తెలుగుజ్యోతి

--పి.వి.జి.

Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE
PAID
Permit # 55
Somerset, NJ

June

~~MAY~~ 1994

**Address Correction Requested**



SJB TUBES LIMITED

### ATTENTION ALL T-NRIS !

***A special invitation for Telegu NRIs to own preferred stock in the No.2 company in A.P.***

Before you consider investing in this company, read these **TEN COMMANDMENTS!!!**

1. SJB has built a manufacturing mill in our ***"Bhagyanagaram"*** (Hyderabad), soon to produce precision ERW steel pipes for global industrial and agriculture use.
2. Technical collaboration with a world leading company **Mannesmann Demag of Germany.**
3. State-of-the-art technology, **A First in India**, to break all existing companies' records (Tata and Birla's) in quality, dimensions, and effciency.
4. Matches International Standards like API and DIN.
5. The demand-supply gap is 7.56 !!!
6. SJB has the best of talents for production and mangement.
7. 100% capital appreciation in ***only 3 years and still liquid!***
8. Your investment is **fully Repatriable.**
9. SJB Tubes Limited *Gurantees* your investment fully.
10. This investment helps to provide a *happy retirement* build up at home.

This offer requires a minimum of Rs.25,000 investment capital.

CATCH IT BEFORE IT GOES PUBLIC IN JUNE OF '94!

*You can contact me to discuss details and the company profile:*


**MANAGING DIRECTOR OF SJB TUBES LIMITED**

**DR. SRI SAILAM VARDHA**

**1-(800)-818-SJBS**

**FAX (908) 866-4405**

THE HUNTVIEW PLACE P.O. BOX 8451 RED BANK, NJ 07701, USA

**FROM THE PRESIDENT....** **June 1994**

**Dear Members/Guests:**

Our president in India on a personal trip at the time when this issue is being prepared. Therefore, I am communicating with you. Our president will be at a very special function in Vijayawada on June 18, 1994 organized by Telugu Fine Arts Society, Raja Lakshmi Foundation and Andhra Jyothi to award the prizes in the Telugu Short Story Competition.

We are planning to celebrate 10th anniversary on 28th August, 1994. A special issue of Telugu Jyothi will also be published. We request you to send articles, comments, experiences with TFAS...etc as early as possible.

We are planning to edit a 60 minute Video of TFAS Activities and achievements in the past 10 years. Therefore we request you to send any videos you may have. This video will represent TFAS as a successful Indian Immigrant Cultural Association both in US and in India. If you have any ideas that would be helpful to organize 10th anniversary celebrations you are welcome to call any of the trustees.

All of us agree that the success of a function depends on the number and ability of volunteers. We need a good number of those volunteers for the anniversary function.

**Srinivas K. Rao**
**Secretary-TFAS**




## బృందగీతి

కోటిగొంతు లొకటి చేసి పాడుదునా! జననీ!
జాతిగుండెలొకేసారి మీటుదునా! ...॥కోటి॥

ఈ హృదయం సాగరం ఎల్లలు లేనేలేవని
నా విశాల భారతావని ఏనాడూ ఒకటేనని
గగనాలను కదిపించి సాగరాల కుదిపించి
దిక్కులు నాలుగు కలిపి ఒక్కటిగా మ్రోగించి...॥కోటి॥

మహోత్తుంగ తరంగాలు మానవాంతరంగాలు
ఎగిరిపడే సాగరాలకెన్నో నిమ్నోన్నతాలు
తరంగాలు వేరైనా ప్రవాహం ఒకటేనని
విహంగాలు ఎన్నైనా గగనం ఆధారమని ...॥కోటి॥

తరతరాల చరిత్రలో తరతమాల రూపిమాపి
ఎగిసిపడే గీతంలో ఎన్ని భిన్నస్వరాలో!
స్వరం స్వరం వేరైనా గీతం పరమార్థమని
గళాలన్ని ఒకటైతే బృందగీతి సాధ్యమని ...॥కోటి॥

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*



# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి

**************************
సంపుటి:11 జూన్ 1994 సంచిక:6
**************************



**Board of Trustees 1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

*Special Programs*
Dr. Krishnamurthy Guda
(609) 371-9143

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
(718) 886-4647

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:
'మన సంస్కృతంటే..'
చిత్రకారుడు:
పి.వి.జి Atlanta, GA

మామాట

## మామాట

తెలుగు కళా సమితి, రాజ్యలక్ష్మి ఫౌండేషన్, ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యాన నిర్వహింపబడ్డ చిన్నకథలపోటీలో గెలుపొందినవారికి జేజేలు.

ఈ సంచిక 7వ పేజీలో శ్రీ పరిటాల శ్రీనివాసరావు గారి స్పందన, 15 వ పేజీలోని శ్రీ గవరసాన సత్యనారాయణగారి వ్యాసం చదివాక, ఈ సంచికలో అమెరికా వలసదారులు – ఇక్కడి జీవనవిధానం అనే అంశాలతో వ్రాయబడ్డ కథానికలను క్రొత్తవి, కొన్ని గత తెలుగుజ్యోతులలో ప్రచురింపబడ్డవి, ఈ నెల ప్రచురించాము. ఇక్కడి వైవందిన జీవితాలలో గల వైవిధ్యాలను ప్రతిబింబింపజేసే కథానికలనే ఎన్నుకొన్నాము. శ్రీ ఆర్.కే. నారాయణ్ (21,22), లావినా మెల్వాని (16,17) వ్యాసాలను చదువుతుంటే వలస రావడం సులభమేనా అనిపిస్తుంది. రాను రాను అమెరికాలో కూడా ఆర్థిక మాంద్యం ఏర్పడి జీవన విధానంలో అనుకోని మార్పులు సంభవిస్తున్నాయి. ఎప్పటికైనా మాతృదేశం అభివృద్ధికి తోడ్పడటం అవశ్యము. వలసవచ్చేటప్పుడు అన్నీ కూలంకషంగా చర్చించుకొనే రావాలి. చిన్నతనంలోనే వస్తే బాగుంటుంది. మంచి ఉద్యోగంలో ఉండి వద్దామనుకుంటే, ఇక్కడ భారతదేశపు అనుభవం ఎందుకూ పనికిరాక మళ్లీ మొదటినుండీ ప్రారంభించవలసివస్తుంది. పెట్టుబడిదారీ వ్యవహారాలలో, ఆర్థిక పరిస్థితికే ప్రాముఖ్యం హెచ్చు. రక్త సంబంధానికి ప్రమేయం లేదు. ఎవరిదారి వాళ్లదే. మనం ఎప్పటికైనా పరాయిదేశస్థులమని మన రంగు, జీవనవిధానాలు పట్టిస్తాయి. 'విరాళ', 'పెద్ద మనసు' కథల్లో ఇక్కడ ఉంటున్న విధానాల లోని తేడాలు, 'దృక్పథం'లో ఆంధ్రదేశంలోని మార్పు, 'కిష్కింధ...', 'అమెరికాలో...', 'ధనమూలం..'లలో అమెరికాలో ఉన్నా మన రాజకీయాలలో, ఆరంభశూరత్వంలో ఆంధ్రులకు తీసిపోమనీ, 'నీడలు'లో మన సంస్కృతి ఎప్పటికైనా ఆసరాగా ఉంటుందని సూచిస్తున్నాయి. 'మెఱుపులు'లోని రసకందం మానసోల్లాసం. యువత పేజీలలో ఇక్కడ పెరుగుతున్న పిల్లల ఆలోచనలు ప్రతిబింబిస్తున్నాయి. మీ అభిప్రాయాలు తెలుపుతారుగా.

ఈ కథాసంకలనానికి అడిగినదే తడవుగా చిత్రించి యిచ్చిన శ్రీ పి.వి.జి.గారికి కృతజ్ఞతలు. కొన్ని వ్యాసములను ఇండియా టుడే, ఫ్రంట్‌లైన్‌ల నుండి తీసుకొనడం జరిగింది. వారికీ కృతజ్ఞతలు. పాఠకులు ఇతోధికంగా ముందుకువచ్చి మన తెలుగు కళా సమితి దశమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికకు రచనలు పంపగలరనే ఆశిస్తున్నాము.

ఇట్లు,....

మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. From the President ....... 3
2. బృందగీతి...గేయం...దూసి ధర్మారావు ....... 3
3. మామాట ....... 4
4. ఉగాది....గేయం....కొంటి శారదాపూర్ణ ....... 5
5. 20 qns. of the month....KVR ....... 9
6. మా ఆంధ్రా అన్నపూర్ణ....బహుమతి కథ..సాయిరాం ....... 12,13
7. అమెరికా ఎలా ఉందండీ...వ్యాసం....గవరసాన సత్యనారాయణ ....... 15
8. కలల అలలపై...సమీక్ష... లావినా మెల్వాని ....... 16,17
9. Step in the Right Direction ....... 19,20
10. My America..... R.K. Narayan ....... 21,22
11. ధనమూలమిదం జగత్...మానపురి చలపతిశర్మ ....... 23, 25
12. అమెరికాలో.....వ్యాసం....శ్రీనివాస్ ....... 24,25
13. జోలపాట....లక్ష్మి కొంకపాక ....... 25
14. వసోపియా...బహుమతి కథ...వల్లూరు శివప్రసాద్ ....... 26,27
15. నీడలు....వ్యాసం....పార్వతి హవ్వలూరి ....... 28
16. పెద్ద (చిన్న) మనసు.....కథ....శశి ....... 29
17. విరాళ...కథ..... దశిక శ్యామల దేవి ....... 30
18. కిష్కింధలో రజతోత్సవం....కథ....విజయశ్రీ ....... 31–33
19. ప్రేమికుడు.....గేయం....బేతవల్లి లోప్ ....... 33
20. దృక్పథం....కథ...పూడిపెద్ది శేషుశర్మ ....... 34,35
21. Matrimonials ....... 36
22. విప్లవగీతం...ధనికొండ వెంకటేశ్వరి ....... 36
23. భారతావనికి అన్నపూర్ణ...గేయం...శేషుకుమారాచార్యులు ....... 36
24. మెఱుపులు...వేమూరి వేంకట రామనాధము ....... 37
25. Application Form ....... 38
26. Answers to 20 Questions ....... 39



Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of business-men in your area and ask for donations. Your help will very much be appreciated.



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

## Evolution of the Telugu Short Story and Cartoon Awards by TFAS

*During the USA visit of Sri Puranam Subrahmanya Sarma , the then editor of Andhra Jyothi in 1983, Dr. K.V. Rao discussed the idea of Short Story Competition with him, he readily accepted and the concept took a concrete shape. Telugu Jyothi was born in January 1984 with Dr. Kidambi Raghunath as the editor.*

*Later awards to the cartoons were also added to the competitions. 1n 1984 Dr. Rao donated the whole amount . Between 1985-89 donations were made by several TFAS members. In 1989 Mr. Murali Chanduri has contributed most of the amount and then Dr. Ben Gupta contributed in 1990, 1991 and 1992. From 1993 on TFAS and Raja Lakshmi Foundation are combining to hold the competition under the auspices of Andhra Jyothi Weekly under able management and execution by the present editor Sri Thotakura Raghu and management of Andhra Printers. For the first time, a function is being organized in Vijayawada to present the awards to the winners. Funds for this 1994 competition and the function are being donated partly by Sri Satyam Srikonda, K.V. Rao, Vardha Srisailam, Kocherlakota Krishna, Nuli Balakrishna, Dama Venkaiah and Pinisetti Prasad. The function is organized by Andhra Jyothi Weekly. TFAS congratulates the winners and pledge to continue to support several worthy causes like these in future.*

*We thank the management of Andhra Jyothi and Andhra Printers for their continued support in conducting these competitions.*




2nd North American Telugu Cultural Competition was inaugurated by Kalaprapoorna Anasuya Devi (Folksongs fame) L to R: Kotapati Sambasiva Rao (President), Anasuya Devi, Kotapati Krishnavati & Kuchibhotla Anand (Cultural).



A scene in Best Play "Aha! Na Pellanta". L to R: Kondaparti Dilip, Yedavalli Nagesh & Manikonda Chalapati

## ఉగాది

ఏమన్నది ఏమన్నది
ఏమంటున్నది అది
వస్తుందా ఉగాది
ఏడాదికి ఒకసారే
వస్తుందా ఉగాది
అందరు చెప్పేమూటే
వేస్తుందట పునాది
దివనిశల చీకట్లని
మరిపించే ఉగాది.
    పోయిన సంవత్సరాది
    ప్రథమ దివస కాలంలో
    మనమంతా చేసుకున్న
    మాటలన్ని ఏమైనై
ఏదో ఒక సమయంలో
ఎపుడో ఏదో అయితే
క్షణం క్షణం అల్లాగే
అవాలని అంటూంటే
    ప్రగతి మాటకు మరి ఏమిటి
    సద్గతి కాదా కల్లోల సరిత్పతి!
అసలుమాటు అడుగంటితే
విడిపోడం కడుసులభం
కార్యానికి బలమా కయ్యం!
కాదా మూర్ఖత్వం బుద్ధికి వియ్యం!
    వస్తుందా మరి ఉగాది
    అవుతుందా దివ్యశకాది!
కనిపించేదది నిజమా
గుండెల మండించే దిది నిజమా!
వివేకాన్ని కాల్చి కాల్చి
కాష్ఠం చేస్తే ఆశని
ప్రశ్నిద్దాం! ఎదురిద్దాం!
ప్రతిఘటనోద్ఘాటిద్దాం!
    మానవతా మరి సమతా
    రథికులమో పథికులమో
    ప్రవాసులం మనమంతా
    చేతబట్టవలసినదిక
    పగ్గాలే అది సత్యం
    వెయ్యాలిక ముందడుగు
    వెనక అడుగుమాట మరచి
పరిష్కారమేలేని
సమస్యలని పోషిస్తే
మనసులోని దౌర్బల్యం
ప్రాబల్యం కాదా మరి
    ఏమిటి అంటున్నది
    నైతికత్వం ఆత్మహత్యా!
    కాదయ్యా కాదు కాదు
    మనమంతా కలిసికట్టుగ
    చక్కగ చేసిన సరిహత్య!
    గర్వోద్విగ్న త్రేతాగ్నికి
    ఆజ్యధార మనం కామా!
    అరే అరే అటు చూడు
    'భారతి' కాదూ ఆ 'సమిధ'!

— శొంఠి శారదాపూర్ణ

*Flossmor, IL*




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# టీ.వీకే పరిమితమైన 'తెలుగు తనం'

## డాక్టర్ వరిణం శ్రీనివాసరావు

వివేకనగర్, జనవరి 20 (న్యూస్ టుడే): ఈనాడు తెలుగునాడులో తెలుగుతనం లుప్తమైందనీ, తెలుగు వారి పండుగలు- పబ్బాలు, ఆచార వ్యవహారాలు నేడు టీ.వి.కే పరిమితమయ్యాయనీ అమెరికా న్యూజెర్సీలోని జెవెష్ మెడికల్ సెంటర్ (లాంగ్ ఐలాండ్) కార్డియో థొరాసిక్ సర్జరీ రీసెర్చ్ విభాగం అధిపతి డాక్టర్ వరిణం శ్రీనివాసరావు అన్నారు. శ్రీ త్యాగరాయగాన సభ రజతోత్సవ సంవత్సర కార్యక్రమాల్లో భాగంగా సభాసదనంలో 'నృత్యోత్సవం' ముగింపు గురువారం జరిగిన సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గురువారం జరిగిన నృత్య ప్రదర్శనల్లో శ్రీమతి శ్రీవిద్య శశికుమార్ కూచిపూడి నాట్య కార్యక్రమాన్ని వంశీ ఆర్ట్ థియేటర్, న్యూజెర్సీ తెలుగు కళా సమితి, త్యాగరాయ గాన సభల ఉమ్మడి నెలవారీ నృత్య కార్యక్రమంగా నిర్వహించారు. తెలుగుగడ్డపై అసలు సిసలైన సంక్రాంతి సంబరాలను ప్రత్యక్షంగా చూచి ఆనందించాలన్న ఆశతో అమెరికా నుంచి [illegible] నాలుగు దశాబ్దాల తర్వాత ఇక్కడికి వచ్చిన తమకు ఆశాభంగం కలిగిందని డాక్టర్ శ్రీనివాసరావు ఆవేదన వెలిబుచ్చారు. తెలుగువారి పండుగ వేడుకలను స్వచ్ఛందంగా సందర్శించదలచిన వారికి ఇప్పుడు అమెరికాలో అవి కనిపిస్తాయని చెప్పటానికి తాను గర్విస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతపు తెలుగు సాహిత్యం తీరుతెన్నులు, కట్టాలు- లాంఛనాలపట్ల పెరుగుతోన్న వ్యామోహం కూడా తమకు చాలా నిరాశ కలిగించిందని ఆయన వివరించారు. శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా సుబ్బారావు, 'వంశీ' సంస్థల అధ్యక్షుడు వంశీ రామరాజు, సంగీత విద్వాంసుడు ఎ.ఆర్.వెంకట్రామన్, అధ్యాపకుడు కె.నాగేశ్వరరావు, భారత్ ఖాదీ కేంద్రం అధిపతి ఎ.మురళీధర్, హైదరాబాద్ బాట్లింగ్ కంపెనీ డి.ఎం.ఎం. షేక్ బద్రుద్దీన్ సభా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో డాక్టర్ వరిణం శ్రీనివాసరావు, శ్రీమతి లక్ష్మి దంపతులను సత్కరించారు. వారు నేటి కార్యక్రమంలో పాల్గొన్న నృత్య, సంగీత, వాద్య కళాకారులకు సత్కారాలు చేశారు. మొదట శ్రీమతి శ్రీవిద్య శశికుమార్ (అస్సాం) కూచిపూడి శైలిలో సంప్రదాయకంగా ప్రార్థన నృత్యం చేసి వెంకట సుబ్బయ్య విరచిత మరకత మణిమయ చేల...ను అభినయించారు. చివరన అన్నమయ్య కృతి 'ముద్దుగారే యశోద ముంగిలి ముత్యం...'ని నృత్యబద్ధం (కురవంజి) చేశారు. గురువు డి.కె.సత్యకుమార్ నట్టువాంగం చేయగా కుమారి బి.సరోజిని గానం చేశారు. కె.ఎస్.మణి, జి.కె.దేవర, రాధాకృష్ణ నాయుడు వాద్య సహకారం ఇచ్చారు. తర్వాత కుమారి పల్లవి తరంగం, కృష్ణ శబ్దం, కీర్తన (కొలువైతివా...)లను ప్రదర్శించారు. గురువు వెంకటేశ్వరరావు నట్టువాంగం, శ్రీమతి శ్రీవల్లి శర్మ గానం చేశారు. అప్పారావు, గోపి, రవిచంద్రలు వాద్య సంగీతం కూర్చారు. ఆ తర్వాత శ్రీమతి సరిత దిలీప్ శిష్యురాళ్లు మనీష, హర్షిణి, మేఘ, అనుపమ, మయూరి, రంజనిలు పుష్పాంజలి, గణపతి కౌతం, అలరిపు, జతిస్వరం, కీర్తనం, తిల్లానా తదితర అంశాలను ప్రదర్శించారు. ఎం.ఆశ్రిత, భాలక్ష్మిలు గాత్ర సహకారం, ఉమాశంకర్, వినోద్‌లు వాద్య సహకారం ఇచ్చారు. చివరన కుమారి కె.సరోజ భామాకలాపం, శృంగారలహరి అంశాలను సమర్పించారు. నట్టువాంగం, గానం కుమారి రమాసుందరి చేశారు. విష్ణు శర్మ, దేవర, సుబ్బరామయ్య, శ్రీమతి శ్రీదేవి వాద్య సహకారం ఇచ్చారు. సభా కార్యక్రమం ముగింపులో రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్, వంశీ సంస్థల పూర్వాధ్యక్షుడు, గానసభ జీవిత సభ్యుడు దివంగత జె.రాజారావుపట్ల గౌరవ సూచకంగా రెండు నిమిషాల సేపు మౌనం పాటించారు.




శ్రీ త్యాగరాయ గానసభ సదనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వరిణం శ్రీనివాసరావు, శ్రీమతి లక్ష్మి దంపతుల (న్యూ జెర్సీ)ను సత్కరించినప్పటి దృశ్యం. ఫొటోలో నృత్య కళాకారిణులు శ్రీమతి శ్రీవిద్య, కుమారి పల్లవి, ఎ.ఆర్.వెంకట్రామన్, ఎ.మురళీధర్, షేక్ బద్రుద్దీన్, వంశీ రామరాజు, కళా సుబ్బారావులు ఉన్నారు.

( ఈనాడు - జనవరి 21, 1994 నుండి .


**Individual Asset Planning Corporation**
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

మీ భవిష్యత్తుకు పునాదికోసం
మీ పొదుపు పథక రూపకల్పనకోసం
మీ పెట్టుబడులపై పెంపుదలకోసం
మీ రాబడుల అభివృద్ధికోసం
ఉచిత సలహాలు

రామ్ కొల్లూరి, సి.ఎఫ్.పి

"మీ ఆర్థిక క్షేమమే మా ఆకాంక్ష"

**1-800 637-9955**

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue. The subject for this issue is "Birds". Here are the questions :

1. Which is the smallest bird ? How small is it ?
2. The bird that lays the biggest egg is .....?
3. Some seeds germinate only when they go thro' gut of birds. True ?
4. Can a badger and a bird co-exist ?
5. The fastest bird is .....?
6. The slowest flying bird, when not hovering, is .....?
7. Which birds can stay stationary in midair ?
8. Which bird has the fastest wing beats ?
9. Which bird has the largest wing-span ?
10. Which is the highest flying bird ?
11. How can birds survive thin air at great heights ?
12. The only mammal that can fly, is ....?
13. Which other animals can fly ?
14. What is the weight of a humming bird ?
15. Do birds have a 'magnatic pull'?
16. What is a 'flyway' ?
17. Which is the best place to watch the migrating birds ?
18. Can any bird fly one million miles in its lifetime?
19. Which birds get maximum sunshine in thier lifetime ?
20. India has peacock. South America has Mccaws. Which is the most beautiful bird of Australia ?

For answers please see 39

For Financial Planning

Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company

AMERICAN EXPRESS

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# The Most Versatile Singer in the World Comes to New York !



PRESENTS
**LIVE SILVER JUBILEE CONCERT**

YOUR FAVORITE SONGS IN
*** HINDI * TELUGU * TAMIL * KANNADA**

Memories from ... "Maine Pyar Kiya" "Roja" "Gentleman" "Nakkare Adhe Swarga" and many more.

**Where:** Colden Center Auditorium/Queens College
**When:** 6:30 pm Sunday July 10,1994
**Tickets:** V.I.P $150.00*
Other $100, 50, 25 & 15
Children $15 (Under 12 years)
**Contact:** Sunil: (718) 539-3045
Ajeet: (516) 579-6112
Suresh: (718) 463-3920
Box Office: (718) 793-8080
**(Major Credit Cards Accepted At Box Office Only)**



S.P.SAILAJA

*Dinner with the artists and dignatories at Tandoor Restaurant.

## SIROMANI. SRI. S.P.BALASUBRAHMANYAM

### COLDEN CENTER AUDITORIUM / QUEENS COLLEGE
### Sunday July 10, 94 6:30 PM

**SPONSORS:**
***INDIA MONITOR *NRI TODAY *MOVIE**
***INDIA BROADCASTING NETWORK**
***HOUSE OF SPICES**
***JEWELS INDIA JEWELS**
***LAND MARK TRAVELS**
***EAST WEST AIR LINES**
***AIRWING TRAVELS**
***MOVIE TIME VIDEO**

# CALL: (718) 539-3045

**DIRECTION TO COLDEN CENTER AUDITORIUM:**

-- **FROM EAST**: Take Long Island Expy (495) westbound; get off at Exit 23 (Main St.). Make a left at the light onto Main St, continue over the expy; and turn left again onto the service road (Horace Harding Expy). Continue east on the service road and turn right onto Reeves Ave, into the parking lot.

-- **FROM WEST**: Take Long Island Expy (495) eastbound; get off at exit 24 (Kissena BLvd). Make an immediate right onto Reeves Ave. into the parking lot.

--**BY BUS:**Take #7 subway to Main St., Flushing. Take Q25,Q25-34 or Q17 bus to Queens College.

# "BALU"
## THE STORY OF A MUSIC LEGEND

**Siromani. Sri S. P. Salasubrahmanyam,** popularly known as "BALU", was born in Konetempet, (Chitoor District), on June 4, 1946 to a famous "Harikatha" vidwan. He persued an engineering degree although he had been immersed in music since his early childhood.

As a playback singer, he recorded 24,000 songs at an amazing average of 1000 songs a year, in 8 different languages! world record soon to be entered in the Guiness Book of World Records. He also recorded 17 songs in less than 12 hours non-stop. In one of the songs the "saranam" lasted 26 seconds in one breath. Balu won 4 national awards in addition to the 13 state and 20 Film Fan Association Awards.

National Award for Best Playback Singer

| Year | Movie |
|---|---|
| 1979 | Sankarabharanam |
| 1981 | Ek Duje Keliye |
| 1983 | Sagara Sanganam |
| 1989 | Rudra Veena |

Balu was first introduced by Late Sri. Kodhandapani, in the movie "Sri Sri Sri Maryada Ramamna" in 1966. He succeeded singing in other movies in different languages such as Kannada, Tamil, Malayalam, and Hindi.

Balu is so far the sole artist to have received the prestigious **Mia Tansen Award** by Sur Singar Sanjad (Bombay) for the best classical rendition of a song from " Tere Payal Mere Geeth" composed by Naushad Sab.

His talent as a composer/director became world known after the score for the Telugu movie " Kanya Kumari" in 1975. He has composed scores for up to 52 films in 4 languages.

As an actor, Balu participated in 15 films and projects the different characters with great talent. As a result, he has become the coutry's most sought after character actor.

Balu is very active in the community, striving for the integration of music and dance programs from all over the country. He is the Vice-President of Madras Telugu Academy. His reverence to his seniors is evident in the inauguration of the bronze statue of Late Sri. Ghantasala, the phenomenon in playback singing of Andra Pradesh, which was unveiled by none other than Ms. Lata Mangeshkhar on February 4, 1993 in Hyderabad, in the presence of the Honorable Chief Minister of A. P., Sri. Vijaya Bhasker Reddy. The entire state lauded Balu for his great deed. Balu build the first and the most sophisticated digital recording studio, and named it after his mentor-Kodhandapani Audio Labs. He is not only a great musician but also a man of infinit humility.

The talent and success of Balu have reached every corner on this globe, from Srilanka to Switzerland and all the way to Canada. No wander, when asked what he reveres the most, his reply was without hesitation: "Family, Friends and Fans".

# మా ఆంధ్రా అన్నపూర్ణే!

— నల్లగట్ల సువర్ణా సాయిరాం



అప్పటికి పదిసార్లయినా అని వుంటాది నా భార్య ప్రసన్న, "ఈ పాసింజర్ రైలు ఎక్కించారు, ఇది ఏ రోజుకు వూరికి చేరుస్తుందో మనల్ని!"– అని.

మొదట్లో "ఈ రోజు కాదు రేపు" అని వేళాకోళం చేసినా, అదే పనిగా అంటుండేసరికి సీరియస్‌గా చూడడం మొదలుపెట్టాను. నా మొహం చూసి ఏమనుకుందో, మరి మాట్లాడకుండా పుస్తకాలు చదవుకుంటూ కూచుంది.

నా స్నేహితుడి చెల్లెలి పెళ్ళి మా స్వగ్రామంలో. ఉద్యోగం చేస్తూ మా వూరికి దూరమైనందువల్ల, ఎప్పుడూ మా ఆవిడ ఆ వూరు చూడని కారణం వల్ల భార్యా పిల్లల్ని తీసుకుని బయల్దేరాను. పల్లెల్లో గడిచిన బాల్యం గురించి వేరే చెప్పక్కర్లేదు. చక్కని అనుభూతుల్ని, మళ్ళీ మా వాళ్ళతో కలిసి పంచుకోవడంతోపాటు సిమెంటు గోడల మధ్య ప్లాస్టిక్ ఇండోర్ ప్లాంట్స్‌లో బతుకుతున్న మా పిల్లలకి చక్కని చేలూ, పిల్లకాలువలూ, తోటలూ చూపించాలనుకున్నాను. పాసింజర్ రైల్లో ప్రయాణం చేస్తే పచ్చని పంట పొలాల మధ్య వెళ్ళే ఆ ప్రయాణం ఎంతో బావుంటుందని చెప్పి, వాళ్ళని బయల్దేరతీశాను.

అయితే, ప్రసన్నకేమాత్రం ఈ రైలు ప్రయాణం నచ్చలేదు. టాక్సీ మాట్లాడుకుని వెళ్తే నాలుగు గంటల ప్రయాణం, పాసింజర్ రైల్లో ఎనిమిది గంటల ప్రయాణం! అందుకే ఈ సణుగుడు. ఇప్పటికి నాలుగు గంటల ప్రయాణం గడిచింది. ఇంకా రెండు, మూడు గంటలు పడుతుంది ఈ రైలు మా వూరు చేరేసరికి. అన్ని స్టేషన్‌లలోనూ ఆగుతూ నత్తనడకతో నడుచుకుంటూ పోతూంది. పిల్లలిద్దరూ ఇప్పటి వరకూ కిటికీ పక్కన చేరి ఉత్సాహంగా చూసినవాళ్ళు ఇంక చూడలేక బిస్కెట్లు తిని నిద్రపోయారు.

ఒక పొడవు సీటులో కిటికీ దగ్గర నేనూ, పిల్లలూ సీటు చివర ప్రసన్న కూచున్నాము. మా ఎదురు సీటులో ఒక రైతు కుటుంబం. భార్య, భర్త, ముగ్గురు పిల్లలూ. ఒక పెద్ద గిన్నెడు అన్నం వండుకొచ్చింది ఆవిడ, అందులోకి ఏదో కారం పచ్చడి తెచ్చింది. ఒక కారేజీలో మజ్జిగ పోసుకొచ్చింది. పిల్లలకి ఆకలన్నప్పుడల్లా, ఒక చిన్న గిన్నెలో కాస్త పచ్చడో, మజ్జిగో వేసి పెడుతూంది. ఆ పిల్లలు తినడం పడుకోవడం. మా పిల్లలు తింటూ బిస్కెట్లూ పళ్ళూ పెడితే తీసుకున్నారు. మా పిల్లలిద్దరూ చివరగా బ్యాగ్ దులిపి ఖాళీ చేసేశారు. ఎలాగూ వూరు దగ్గర కొచ్చిందని మా ఆవిడ అన్నీ సర్దేసింది.

ప్రసన్నకి రైలెక్కిన దగ్గర్నించి కూడా ఎదురుగా కూచున్న ఆ కుటుంబం నచ్చలేదు. ఆ పిల్లలు అన్నం తినడం, ఆ ఎంగిళ్ళు కిందపడడం, అని మా పిల్లలూ, ఆ పిల్లలూ తొక్కడం, పెట్టిందే తడవుగా వాళ్ళు ఆత్రంగా తినడం సహించలేకపోతూంది. తన పిల్లలకి శుభ్రంగా బిస్కెట్లూ పళ్ళూ పెడుతుంది. అందుకని వాళ్ళని చూసి ముఖం చిట్లించుకోవడం చూస్తుంటే నాకు నవ్వు వస్తూంది. ఒక రకంగా ఆకలి తీరడానికి పిల్లలకి గడ్డి గాదం పెట్టకుండా శుభ్రంగా అన్నం తినిపించే ఆవిడిని చూస్తే, నాకు సంతోషమే కలిగింది. వాళ్ళు ఏవో మాటలు కలపబోయారు కానీ, ప్రసన్న కల్పించుకోకపోవడం చూసి ఆగిపోయారు. నేను కూడా వాళ్ళని గమనించడమే కానీ మాటలు కలపలేదు.

ఇంక మా వూరికి మధ్యలో నాలుగు స్టేషన్లున్నాయనగా ఒక పల్లె స్టేషన్‌లో రైలాగింది. ఎంతకీ కదలడం లేదు. కిందికెళ్ళి చూసి వద్దామని దిగి వెళ్ళాను. బాగా చిన్న స్టేషనది. స్టేషన్ మాస్టరి దగ్గరకెళ్ళి అడిగాను.

ముందు వెళ్ళిన ఒక గూడ్సు బండి పట్టాలు తప్పిందనీ, అటునుంచి రైల్వేవాళ్ళు వచ్చి దారికి అడ్డం తీస్తే గాని, ఆ సింగిల్ లైన్లో రైలు వెళ్ళడానికి వీల్లేదనీ, ఒక రెండు మూడు గంటలు పట్టవచ్చని చెప్పాడు. ఆ వూర్నించి ఏమన్నా కార్లుంటే పోవచ్చునేమోనని వాకబు చేశాను.

అసలు స్టేషన్నుంచి వూర్లోకే ఒక మైలు దూరమనీ, ఎడ్ల బళ్ళు తప్ప ఏ ప్రయాణ సాధనాలు వుండవనీ తెలుసుకుని బుద్ధిగా రైలెక్కి కూచున్నాను. 'నేను చెప్తే విన్నారా' అన్నట్లు నా వైపు చూస్తున్న ప్రసన్న కోపం చూపులు తప్పించుకుంటూ, పిల్లలు లేవడంతో వాళ్ళిద్దర్నీ తీసుకుని కిందికి దిగాను.

పిల్లలిద్దరికీ ఏమన్నా కొందామన్నా చిన్నబడ్డీకొట్టు కూడా లేదు ఆ



తెలుగు కళాసమితి, న్యూజెర్సీ – రాష్ట్రస్థాయి కథల పోటీలో
ద్వితీయ బహుమతి రూ. 1000/- పొందిన కథ

స్టేషన్‌లో. కాసేపు పిల్లలిద్దరూ అటూ ఇటూ తిరిగి ఆడుకున్నారు. ఆ స్టేషన్‌లో వాటర్ ఫెసిలిటీ కూడా లేదు. సింటెక్స్ డ్రమ్ ఒకటుంది. అందులో కూడా నీళ్ళు అడుగున వున్నాయి. ఆ నీళ్ళతోనే ముఖాలు కడిగించాను. ప్రయాణికులందరూ కిందికి దిగి గాలికి అటూ ఇటూ తిరుగుతున్నారు. పిల్లలు సిమెంటు బెంచీల మీద కూచుని ఆడుకున్నారు కాసేపు. రైలు పట్టాల మీద స్వేచ్ఛగా తిరిగారు కొద్దిసేపు. ఇద్దరూ చిన్ని చిన్ని పిల్లికూనల్లా తిరిగారు.

ఆకాశంలోకి నించున్న అపార్ట్‌మెంట్‌లో నించుని కింద రోడ్లమీద తిరిగే కార్లుల్ని చూస్తూ, ఆ పొగలు పీలుస్తూ బతుకుతున్న మా పిల్లలు గంటసేపు స్టేషన్‌లో చెట్ల కింద హాయిగా ఆడుకున్నారు. "డాడీ, భలే బాగుంది ఇక్కడ" అంటూ రైలెక్కలేదు. చీకటి పడబోతోంది. కిటికీలో మమ్మల్ని చూస్తూ సామాన్లు కాపలా కాస్తున్న ప్రసన్న రమ్మని పిలిచింది.

మళ్ళీ స్టేషన్ మాస్టర్‌ని అడిగితే లైన్ క్లియర్ చేస్తున్నట్టు తెలిసిందని ఇంకో రెండు గంటలు పట్టవచ్చని చెప్పాడు.

రైలెక్కగానే పిల్లలిద్దరికీ ఆకలి గుర్తువచ్చింది. బేగ్‌లు తడిమారు బిస్కెట్లన్నీ అయిపోయాయి. కాసేపు దిక్కులు చూసి, మమ్మీనడిగితే తిడుతుందని, నా చెవుల్లో గొణగడం మొదలుపెట్టారు ఆకలని.

ప్రసన్నకి తెలుసు పిల్లలకి ఆకలేస్తోందని. కానీ ఏం పెట్టాలో తెలియడంలేదు. ఉదయం పదిగంటలకు తిన్న అన్నం, ప్రయాణం సందట్లో అసలు తిననేలేదు సరిగ్గా. నేనైతే అంత ఉదయమే తినే అలవాటు లేక తినలేదు. ప్రసన్న ఒక్కపూటే తింటుంది. పిల్లలు పుట్టాక వళ్ళు వస్తుందని డైటింగ్ చేస్తోంది. ఊరెళ్ళిన రాత్రికి తింటాము కదా అని తినలేదు.

ఎదురు పిల్లలు ఇంకోసారి అన్నాలు తినేసి, సీటు మీద ఇద్దరూ కింద ఒకడూ పాత దుప్పట్లు వేసుకుపడుకున్నారు. ఆ భార్యభర్తలిద్దరూ కూడా చెరి కాస్త అన్నాలు తిని కూచున్నారు. 'చేతిలో అన్నం వుంది కాబట్టి ఎంత నిశ్చింతంగా కూచున్నారు' అనిపించింది. సమయం గడుస్తోంది.

పాప, బాబు ఇంక ఏడుపు లంకించుకున్నారు ఆకలికి. ఇద్దరం వాళ్ళని సముదాయించ లేకపోతున్నాము. అంతా చూస్తున్న ఎదురావిడ గిన్నెని శుభ్రంగా కడిగి అన్నం పెట్టి మజ్జిగ పోసి ఇచ్చింది. ప్రసన్న వద్దు వద్దంది. నేనే భేషజాలు పక్కకు పెట్టి గిన్నెనందుకుని ప్రసన్నకిచ్చాను.

పిల్లలు కూడా మమ్మీ ఆ అన్నం పెడితే బాగుండునని చూస్తున్నారు. పిల్లల ముఖాలు చూసి ఏమనుకుందో గబగబా ఆ మజ్జిగ అన్నం కలిపి వాళ్ళ నోటిలో పెట్టింది. పిల్లలిద్దరూ ఎన్నాళ్ళ నుంచో అన్నం ముఖం చూడని వాళ్ళలా ఆత్రంగా తిన్నారు.

వాళ్ళిద్దరికీ పెట్టి చెయ్యి కడుక్కురావడానికి లేస్తూ గబుక్కున వళ్ళు తూలి పడిపోతూ నా భుజం పట్టుకుంది ప్రసన్న. నీరసంతో ప్రపా తప్పేలా కళ్ళు తేలేస్తోంది. ఎదురావిడ గబగబా ఇంత అన్నం గిన్నెలో పెట్టి, పచ్చడేసి ఇచ్చింది. ఎటూ చూడకుండా ఆ అన్నం గబగబా తినేసి చెయ్యికడుక్కుంది. పిల్లలు ఆకలి తీరడంతో అప్పుడే ముఖాలు తేటబడి నిద్రపోయారు. కడుపులోకి అన్నం వెళ్ళడంతో ప్రసన్న ముఖం ప్రసన్న ముఖం అయింది.

"అందరూ తిన్నారు సామీ! మీరు కూడా తినండి" అని, వద్దంటుంటే బలవంతాన నా చేతిలో అన్నం గిన్నె వుంచాడు ఆ రైతన్న. అన్నం పరబ్రహ్మ స్వరూపం చేతిలో పెట్టినదాన్ని వద్దనిపించలేదు. భారతదేశమే బంగారు భూమి అంటే- ఆంధ్రదేశమంటే అన్నపూర్ణే కదా! ఆకలి తీర్చిన ఆ తల్లి అన్నపూర్ణలా కనిపించింది నా కళ్ళకి.

అప్పటి వరకూ ఎంగిళ్ళని ఏసగించుకున్న మా ఆవిడ మనస్సులో మార్పు కలిగిందన్న సూచనగా తన హేండ్‌బాగ్‌లోంచి వంద రూపాయిలు తీసి పడుకున్న వాళ్ళ చంటివాడి చేతిలో వుంచింది. తన భుజాల చుట్టూ వున్న ఖరీదైన షాల్ తీసి, కాళ్ళ దగ్గర కింద పాత దుప్పటి ముక్కమీద ముడుచుకుపడుకున్న వాడికి కప్పింది.

వాళ్ళిద్దరూ "ఎందుకు తల్లీ ఇవి మాకు. ఆకలిగొన్న వాళ్ళకి మా దగ్గర వుంది కాబట్టి ఇంత అన్నం పెట్టాము. ఇందులో మేము చేసిందేముంది? తల్లీ మాలాంటి వాళ్ళ దగ్గర మీరు తిన్నారు. మారాజులు మీరు, మా తిండి మీకు ఏపాటిది సామీ" అంటూ ఇచ్చినవి- తిరిగి ఇవ్వబోయారు.

"లేదు, లేదు. ఈ రోజు నేను జీవితంలో మర్చిపోని రోజు. పట్టణ ప్రజల మధ్యే తిరిగిన నాకు, ఈ సహజ వాతావరణంలో మీ వంటి మనుష్యుల మధ్య గడిపిన ఈ క్షణాలు నాకు మర్చిపోలేనివి, మరపురానివి" మనస్ఫూర్తిగా అంటున్న ప్రసన్న మాటలకి నేను నిజంగానే అంటున్నావా' అంటున్నట్టు తనవేపు చూసాను. నిజమే సుమా అన్నట్టు మా రైలు పెద్ద కూత పెట్టి ముందుకు కదిలింది.

★

*MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY*

Make your search for life partner easy by registering with us.

For better and wider choice register with us.

You will pay only $25 for six months list.

Information will be in our Newsletter.

If you wish to get your name registered FREE please call

***Shashi at (908) 755-5123***



Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



Livingston Pediatrics
(Limited to infants children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901

(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816

(908) 238-6644

**Weekend and Evening Hours Available**

# అమెరికా ఎలా ఉందండీ?

గవరసాన సత్యనారాయణ, Boston, MA

రెండు సంవత్సరాలు అమెరికాలో ఉండి, మార్చిలో ఇండియా వెళ్ళినప్పుడు మిత్రులు అడిగిన ముఖ్యమైనప్రశ్న 'అమెరికా ఎలా ఉందండీ'. అదే ప్రశ్న ఎవరైనా తెల్లవాడు అమెరికాలో అడిగితే 'బ్రహ్మాండంగా ఉంది, గొప్పదేశం, సర్వవిధాలా సర్వజనులు సర్వ స్వేచ్ఛతో ఆనందోపాసన( pursuit of happiness) చేయుటకు అనువైన దేశం అని చెప్పతాను. కాని భారత దేశంలో ఉన్న మిత్రులు వాళ్ళ పిల్లల్ని అమెరికాలో చదివించుటకో, లేక ఇంతకు ముందు అమెరికా వచ్చి స్థిరపడిన జనం తాలూకు అన్నలో, తమ్ముళ్ళో, అక్కలో, చెల్లెండ్రో రాబోయే గ్రీన్‌కార్డు (ఈ మధ్య గులాబిరంగు కార్డులిస్తున్నారనుకోండి!) కోసం ఎదురుచూస్తున్నవారో అడిగారనుకోండి, అప్పుడు పై సమాధానం ఒక్కటే సరిపోతుందని అనుకోను. అమెరికాలో ఆర్థిక మాంద్యం వలన, అమెరికాలో స్థిరపడిన వాళ్ళకే ఉద్యోగాలు ఊడిపోతున్నప్పుడు, పెద్ద పెద్ద కంపెనీలు వాటి స్వరూపాన్ని మారుస్తున్న రోజుల్లో (Re-engineering the industry), ఫెడరల్ ప్రభుత్వ యంత్రాంగాన్ని కొత్తమూసలో (Re- investing the Government) పొయ్యాలని చూస్తున్నప్పుడు, అమెరికాలో అంతా బాగుందని ఎలా చెప్పగలను?

అయ్యా, పరిస్థితులు బాగులేవు, ప్రస్తుతం అమెరికాలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది, మీరు అమెరికా రావద్దు అని చెప్పాననుకోండి. చూడండి, ఈయన భారతదేశం వదిలి వెళ్ళినా, థర్డుక్లాసు మెంటాలిటీ (పూర్వం భారతదేశంలో రైళ్ళల్లో మూడో క్లాసు పెట్టెలు ఉండేవి. ఎప్పుడు క్రిక్కిరిసి ఎక్కటానికి చోటులేకుండా ఉండేది. అటువంటి పెట్టె లోనికి ఎక్కినవాళ్ళు, మిగిలినవాళ్ళకు చోటు లేదు, బండి ఎక్కవద్దని చెప్పే తత్వం) పోలేదు. అమెరికా వెళ్ళటం ఈయనకు ఇష్టం లేక మనకు కుంటి సలహా చెప్తున్నాడు అనుకోవచ్చును. లేదా, అమెరికాలో అంతా సవ్యంగా ఉంది, ప్రతి అమెరికను ఇంటిలో డాలరు చెట్లు వుంటాయి, ప్రతి నెలా డాలరు పళ్ళు కాచినపుడు, చెట్లును ఊపి డాలర్లు రాల్చుకోవచ్చును, అట్టి డాలర్లను నల్లమార్కెటులో డాలరుకు ముప్పైఅయిదు రూపాయల చొప్పున అమ్ముకోవచ్చును, అని చెప్పాననుకోండి. ఇది మిథ్యావాదమో లేక పరవంచనో అవుతుంది కాని వాస్తవం మాత్రం కాదు.

ఇటీవల నలభై సంవత్సరాలు పైబడిన స్త్రీలు, పురుషులు, ఎదిగిన పిల్లలతో, బంధువులిప్పించిన గ్రీనుకార్డులు తీసుకుని, ఇండియాలో ఉన్న ఇళ్ళు అమ్ముకునో లేక లక్షలు పెట్టి టిక్కట్లు కొనుక్కుని, ఇరవై సంవత్సరాలు కష్టపడి సంపాదించిన ఉద్యోగమునకు తిలోదకాలు ఇచ్చి అమెరికాలో దిగిపోతున్నారు. వీరు బాగుగా చదువుకొన్నా, అనుభవం ఉన్నా, వారికి తగిన ఉద్యోగం దొరకటం లేదు ఇప్పుడు. దాంతో ప్రథమ షాక్ తగలటం, దానినుంచి తేరుకొనేలోపున, గేస్ స్టేషనులోనో, లేక రెస్టారెంటులోనో పనికుదరటంతో రెండో షాకు తగులుతుంది. అన్నిటికన్నా పెద్ద షాకు తన తమ్ముడు నడుపుతున్న లింకన్ కాంటినెంటల్ తనను ఎందుకు నడపనివ్వడో, అంత విశాలమైన ఖరీదయిన ఇంట్లో వాడుండి, మనల్ని చిన్న ఇంట్లో పెట్టాడేమిటి అనే మనోవేదన మూడో షాకు. అంతే కాని అంత భవనం, పెద్ద కార్ల వెనుక ఎన్ని సంవత్సరాల కృషి, అహోరాత్రాలశ్రమ ఉందో వారికి తెలియదు. 'ఎంత చెట్టుకు అంత గాలి' అన్న సామెత గూఢార్థం 'ఎవరి ఖర్చులు వారికి ఉంటాయి'అని కదా. భారతదేశం నుండి కుటుంబాలు తరలి వచ్చి, ఇక్కడి వారిమీద ఎంత దగ్గర బంధువులైనా ఆధారపడటం సమంజసం కాదు. అలా ఆధారపడినప్పుడు మనస్పర్థలు, తిట్టుకోవటాలు, కొట్టుకోవటాలు జరుగుతున్నాయి.

ఇండియా టుడే, ఫిబ్రవరి 6-20, 1994 తేది తెలుగు సంచిక 61వ పేజీలో ఆసక్తికరమైన వ్యాసం 'అమెరికా కలల అలలపై విరుచుకు పడిన కల్లోలం' ప్రచురితమయింది. ' అమెరికా గడ్డమీదకు ఇటీవల చేరిన భారతీయులు ఎటువంటి దుస్థితిలో చిక్కుకు పోతున్నారో' తెలిపే కథలు చాలాఉన్నాయి. ప్రవాస భారతీయుడు ఒకాయన 'ఇండియా ఎబ్రాడ్'లో ప్రచురించిన ఉత్తరంలో 'భారతీయులకు విజిటర్ వీసాలు ఇవ్వకూడదని, ఇక్కడకు వచ్చి చట్ట విరుద్ధంగా దేశంలో ఉండిపోతున్నారని, తాము కష్ట పడి ఆర్జించిన సంపాదనలో కొంతభాగం పన్నుల రూపంలో వీరి బాగుకి ఉపయోగిస్తున్నారని, ఆయన లాంటి వారి శ్రమ వృథా అయిపోతున్నదంటూ వాపోయాడు.

'ఇండియా టుడే' లోని వ్యాసంలో 'ఆశల రథ చక్రాలక్రింద పడి వందలాది మంది నలిగిపోతున్నా, వేలాది మంది కొత్త స్వాప్నికులు అట్లాంటిక్ సముద్రాన్ని దాటి అమెరికాలో వాలడానికి పరుగులు పెడుతున్నారని' రాయబడింది. ఇక్కడ పరిస్థితులను అవగాహన చేసుకున్న తరవాతే అమెరికా వస్తే, వచ్చినవారికిగాని, వీసా ఇప్పించిన వార్కికాని, మనస్తాపం ఉండదు. ఈ సలహాకి మినహాయింపు ఏమిటంటే, అమెరికాలో పెద్ద చదువులు చదవాలన్న పిల్లలను మాత్రం సర్వవిధాల ప్రోత్సహించి తీసుకుని రావాలి. ప్రవాస భారతీయులు విద్యార్థుల రాకకోసం స్కాలరుషిప్పులు ఏర్పాటు చెయ్యాలి. అంతేకాని వేళ్ళు పాతుకు పోయిన వృద్ధ వృక్షాలను భారతదేశంలో పెరికి అమెరికాలో నాటుదామంటే జరిగే పని కాదు. మా అబ్బాయికి పెళ్ళిచేసి, చెప్పిన సలహా ఏమిటంటే, కష్టపడి పనిచేసి గౌరవంగా భారతదేశంలో బ్రతుకమని. •

(పై వ్యాసం ఈ సంచిక గమనానికి ఒరవడి)


Full Color • High Quality • Budget Based

Arangetram

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*



ACCU-PRINTS, Inc.

(609) 627-2228

అమెరికా

# కలల అలలపై విరుచుకుపడిన కల్లోలం

## వలస భారతీయులను దెబ్బతీస్తున్న ఆర్థిక మాంద్యం

న్యూయార్క్ నుంచి **లావినా మెల్వాని**

▶ న్యూయార్క్‌లో క్రిక్కిరిసిన పెన్ స్టేషన్ దగ్గర, గూడూ నీడాలేని యాచకులలో ముగ్గుబుట్టలాగా మారిన తలతో ఓ భారతీయుడు కూడా కనిపించడం లాంగ్ ఐలండ్ రైల్‌రోడ్ ప్రయాణికులకు పరిపాటి అయింది.

▶ రాజేష్ గుప్తా అవడానికి ఇంజనీరే కానీ, కాలిఫోర్నియాలో ఒక కిరాణా దుకాణంలో కాఫీ పొడి, వక్కలు వంటివి అమ్మి పొట్ట పోసుకుంటున్నారు. ఆర్థిక మాంద్యం కోరలలో చిక్కుకుని, అయిదంకెల జీతాన్ని, ఆకర్షణీయమైన ఉద్యోగాన్ని పోగొట్టుకున్న ఆయన దుస్థితి ఇది.

▶ బాల్టిమోర్‌లో నిరాశ్రయుల శిబిరానికి ఎవరో నిప్పు పెట్టగా, 28 ఏళ్ళ భారతీయ వనిత కాలి చనిపోయిందని ఒక అల్ప సంఖ్యాక వర్గాల వార్తాపత్రిక తెలియజేసింది.

అమెరికా వెళ్ళాలన్న అందమైన కలలపై తేలిపోయే వారికి అమెరికా చేరినవారి విజయ గాథలు తప్ప మరేవీ చెవికెక్కవు. ఈ విజయగాథల హోరులో వాస్తవ విషాద గాథలు దూది పింజల్లా కొట్టుకుపోతున్నాయి. భారతీయులు కూడా ఒక ఆదర్శ అల్పసంఖ్యాక వర్గంగా కీర్తి కిరీటాలు అందుకుంటున్నప్పటికీ, అవకాశాల నిలయంగా పేరుపడిన అపురూప సంయుక్త రాష్ట్రాలలో ఆశాసౌధాలు పేక మేడల్లా కూలిపోయిన వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. వాస్తవానికి, 1990 జనాభా లెక్కల నాటికే ప్రతి 12 మంది వలస వచ్చిన భారతీయులలో ఒకరు పేదరికంలో మగ్గుతున్నారని తేటతెల్లమయింది. ఇక 1987, 1990ల మధ్య అమెరికా చేరినవారిలో అయిదోవంతు మంది తిండి గడవడానికే నానా అగచాట్లు పడుతున్నారు.

వలస వచ్చిన భారతీయులు సంపన్నులు, విద్యావంతులు, వృత్తి నిపుణులు అనే మూస అభిప్రాయాన్ని వెక్కిరించడానికి విఫల మనోరథులు ఎంతోమంది అందుబాటులో ఉన్నారు. ఆర్థిక మాంద్యపు విషవలయంలో చిక్కుకుని, దురదృష్టపు కాటు కూడా తిన్న భగ్న హృదయులు వీధులలో సెంటు సీసాలు, గులాబీలు అమ్ముతూ కనిపిస్తారు. అంతెందుకు, అట్లాంటిక్ సిటీ కాసినోలలో మరుగుదొడ్లు శుభ్రం చేసే పనిలోను, కనీస వేతనాలు లభించే పనిలోను ఎంతోమంది భారతీయులు కనిపిస్తారు. వివాహబంధం విఫలమైన అభాగినులు, వలస సమస్యలలో చిక్కుపడిన మహిళలు ఆఖరికి వేశ్యావాటికల పాలవుతున్నారు.

“అత్యధిక ఆదాయవర్గం తామేనని భారతీయులు ఇప్పటికీ తమ గురించి తాము చెప్పుకుంటున్నారు. అది నిజమే. కానీ, భారతీయ జనాభా సగటు ఆదాయ స్థాయిని లెక్కలోకి తీసుకుంటే, అది రోజు రోజుకీ పడిపోతోంది'' అని దక్షిణాసియా వలస జాతులలో మారుతున్న పరిస్థితిపై పరిశోధన జరిపి, కార్నెజీ మెలన్ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్.డి పట్టా పొందిన మధులికా ఖండేల్వాల్ చెప్పారు. న్యూయార్క్ క్వీన్స్ కళాశాలలోని ఆసియన్-అమెరికన్ సెంటర్ పరిశోధకులు ఒకరు దానికి

చిత్రాలు: కె.ఎం. మధుసూదనన్




**ఇటీవల అమెరికా చేరిన వారిలో చాలామంది హీనమైన ఉద్యోగాలతో పొట్ట పోసుకుంటున్నారు. కొందరు మహిళలు వైవాహిక, వలస సమస్యలలో చిక్కుకుని, ఆఖరికి వ్యభిచార గృహాల పాలవుతున్నారు.**

ఇలా జోడించారు: “ఆరోగ్య భీమా లేక ఎప్పుడు ఏ తీవ్ర అనారోగ్య ప్రమాదంలో చిక్కుకుపోతామో అనే భయం అన్నిటికన్నా మొదటిది. దీని కారణంగానే ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు లభించే ప్రమాదకర ఉద్యోగాలకు చాలామంది సిద్ధపడుతున్నారు.''

అమెరికా గడ్డ మీదకు ఇటీవల చేరిన భారతీయులు ఎటువంటి దుస్థితిలో చిక్కుకుపోతున్నారో జనాభా లెక్కలలో స్పష్టంగా బయటపడుతోంది: అమెరికాకు వలస వచ్చిన భారతీయులలో దాదాపు 44 శాతం మంది 1980కి ముందు వచ్చినవారే. వారిలో చాలామంది ఆర్థికంగా అత్యంత విజయం సాధించిన వారే. వారిలో 58 శాతం మంది యాజమాన్య పరిధిలో చేరినవారు లేదా వృత్తి నిపుణులు.

భారతీయ అమెరికన్‌లు దాదాపుగా రెండు వేర్వేరు ప్రపంచాలలో నివసిస్తారు. ధనిక వర్గం సంపన్నమైన శివారులలో నివసిస్తుంది. పేదవర్గం గుమాస్తాల కోవకు చెందినవారి వాడలలో భుక్తి కోసం పెనగులాడుతూ జీవిస్తుంది. “కేవలం జనాభా లెక్కల ప్రాతిపదికగా భారతీయులను కులీనవర్గంగా పరిగణించరాదని గ్రహించాలి. ఎందుకంటే, పేదవారిని అసలు భారతీయులుగానే పరిగణించని రాజకీయం ఇక్కడ ఉంది. ఫలితంగా, వారిని పట్టించుకునే నాథుడే లేడు'' అని ఖండేల్వాల్ అన్నారు. బాధిత మహిళల న్యాయవాదుల న్యూయార్క్ నగర సమ్మేళనం సమన్వయకర్త సుజాతా వారియర్ ఇలా అన్నారు: “చైనీస్ అమెరికన్‌ల మాదిరిగానే మమ్మల్ని కూడా ఆదర్శవంతమైన అల్పసంఖ్యాక వర్గంగా పేర్కొన్నారు. మా విజయాల గురించి మేము గొప్పగా ఏకరవు పెట్టుకోవచ్చు. కానీ, ఒక జాతిగా మేము విఫలమయ్యామని ఒప్పుకోక తప్పదు.''

ఉదాహరణకు, దిలీప్ సింగ్‌నే తీసుకోండి. ఆయనలాంటివారు భారతీయ వర్గంలో ఎంతో మంది ఉన్నారు. పంజాబ్‌లో ఆయన స్వగ్రామంలో ఆయన స్నేహితులు, కుటుంబం బహుశా సింగ్ గురించి గోరంతలు కొండంతలుగా చెప్పుకుంటూ ఉండవచ్చు కానీ, అమెరికాలో ఆయన చేసే పని రోడ్డు పక్కన వార్తాపత్రికలు అమ్మడం అని వారికి తెలిసి ఉండకపోవచ్చు. న్యూయార్క్‌లోని క్వీన్స్‌లో మరో రెండు వలస కుటుంబాలతో కలసి ఆయన, ఆయన భార్య, ఇద్దరు యుక్త వయస్కులైన పిల్లలు ఒకే అపార్ట్‌మెంట్‌లో నివసిస్తారని కూడా వారికి తెలిసి ఉండకపోవచ్చు. ఏడాదిక్రితం ఆయన ఢిల్లీలో తపాలా కార్యాలయంలోని తన ఉద్యోగాన్ని చేజేతులా వదులుకుని, ఇల్లు వాకిలి అమ్మి, ఆ డబ్బుని విమానం టికెట్లకు ఖర్చు పెట్టి, తన కుటుంబంతో సహా అమెరికాకు చేరారు. కళాశాల డిగ్రీ ఉండి కూడా, ఎంత ప్రయత్నం చేసినా ఆయనకు మంచి ఉద్యోగం ఎండమావే అయింది. చేదు అనుభవం ఆయన ఆశలను వమ్ము చేసింది. కానీ, వెనుదిరగడానికి కూడా ఆయనకు ముఖం చెల్లడం లేదు. “జనం ఏమనుకుంటారు? ఏ ముఖం పెట్టుకుని నేను ఇంటికి తిరిగి వెళ్ళగలను?'' అని ఆయన ఆక్రోశించారు. కలలు చట్టుబండలయిన అనేకానేక మందిలో ఆయన కేవలం ఒకరు. హృద్రోగ నిపుణులు, మోటెల్ యజమానులు, స్టాక్ మార్కెట్ మేధావులైన వాల్‌స్ట్రీట్ సంపాదనాపరులు, శక్తిమంతులైన వ్యాపారుల ప్రపంచానికి చెందని అభాగ్యులు. గ్రాడ్యుయేట్ గౌతమ్ ఖన్నా వారానికి 50 డాలర్ల అద్దె ఇచ్చి మాన్‌హటన్‌లోని ఒక మురికి హోటల్‌లో బస చేస్తారు. ఎలుకలు, బొద్దింకలు ఆయనతో సహజీవనం చేస్తాయి. పైకప్పు ఎప్పుడు ఊడి నెత్తిన పడుతుందా అన్నట్లుగా ఉంటుంది. దుర్భర పరిస్థితులు, ఘోర దారిద్ర్యం, తాగుడు దుర్వ్యసనం, కుటుంబ సమస్యలు కొత్తగా అమెరికా చేరిన భారతీయుల విషయంలో అంతకంతకూ ప్రబలుతున్నాయి.

పులి మీద పుట్రలా 1990కి ముందరి సంవత్సరాలలో తీవ్ర ఆర్థిక మాంద్యం అమెరికా ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసింది. ప్రధాన జీవన స్రవంతిలోని అమెరికన్‌లే ఉద్యోగాలు లేక వీధిన పడిన తరుణంలో, పరాయి దేశాల నుంచి వచ్చిన

వారికి భవిష్యత్తు మరింత అంధకారబంధురమే నని గ్రహించక తప్పదు.

అమెరికా ఆర్థిక వ్యవస్థలోని తిరోగమనం, ఇప్పటికే స్థిరపడిన భారతీయ అమెరికన్‌ల జీవనాన్ని సైతం అతలాకుతలం చేసింది. ఇంజనీర్ రాజేష్ గుప్తా ఆకర్షణీయమైన ఉద్యోగాన్ని ఆర్థిక మాంద్యమే పొట్టన పెట్టుకుంది. నెలల తరబడి నిరుద్యోగం కోరలలో నలిగి, ఆఖరికి ఆయన గంటకు కేవలం ఏడు డాలర్ల కూలీకి ఒక కిరాణా దుకాణంలో కాషియర్‌గా, స్టాక్‌బాయ్‌గా, ఇంకా అటువంటి పనులలో కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

కాలిఫోర్నియాలోని శాన్‌జోస్‌లో వృత్తి, పునరావాస సలహాదారు యానీ దండావతి తన సలహాల కోసం వచ్చేవారిలో కనీనం పదోవంతు మంది భారతీయులు, పాకిస్తానీయులేనని చెప్పారు. ఉద్యోగాలు కోల్పోయి, అతి తక్కువ స్థాయి జీవన సరళికి దిగిపోయిన కనీసం ఇద్దరు ఇంజనీర్లు తనకు తెలుసునని ఆమె చెప్పారు. భారతదేశంలో పొలం పుట్రా పెట్టుకుని, ఇంకా ఏదో సాధించాలనే తపనతో అమెరికా చేరినవారు కుడా చాలామంది దండావతి దగ్గర సలహా కోసం వస్తుంటారు. ఇంతాచేసి, వారు అమెరికాలో సంపాదించగలిగే పనులు చాలా తక్కువ ప్రతిఫలం లభించే విడిభాగాల కూర్పు, వ్యవసాయ కూలీ, ట్రక్కులు నడవడం వంటివి మాత్రమే. ఉద్యోగాలు కోల్పోయిన మరికొందరు టాక్సీ డ్రైవర్లుగా, చిన్న గుమాస్తాలుగా మారారు.

కానీ, గణాంకాలు చెప్పలేని నగ్ననత్యం ఒకటుంది. అదే, భారతదేశం నుంచి చట్ట విరుద్ధంగా వలస వచ్చిన, లెక్కకు చిక్కని భారతీయుల గాథ. వారు రెస్టారెంట్లలో పళ్ళాలు కడుగుతారు. వీధులలో నిలబడి నకిలీ నగలు, గొడుగులు విక్రయిస్తారు. బ్రాడ్‌వేలో లారీల మీదకు సరకులు మోస్తారు. 27 ఏళ్ళ పవన్ భల్లా అనధికారికంగా ఏడేళ్ళ నుంచి అమెరికాలో జీవిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ టోకు వ్యాపారంలో అట్టపెట్టెలతో ప్యాకింగ్ చేయడం, అట్టపెట్టెలు సరఫరా చేయడం ఆయన పని. 20 ఏళ్ళు నిండని వయసులో ఆయన మెక్సికో సరిహద్దులుదాటి అమెరికాలోకి చొరబడినప్పుడు, ఇక్కడ సొంత వ్యాపారం పెట్టుకోగలనని పగటి కలలు కన్నారు. ఇప్పటికి ఎలాగో అమ్మకందారు స్థాయికి ఆయన ఎదిగారు. ఆయన అమెరికా నివాసానికి సిఫార్సు చేస్తూ, ఆయన కొత్త యజమాని ఒక చట్టబద్ధమైన ప్రాతిపదికను కల్పించారు. కానీ, కంటికి కునుకు లేకుండా గడపిన రాత్రులు, పని కోసం అలమటించిన రోజులు, మరో నలుగురు అక్రమ వలసదారులతో కలసి ఒకే అపార్ట్‌మెంట్‌లో ఇరుక్కుని గడిపిన జీవన పరిస్థితులు ఆయన ఈ జన్మలో మరిచి పోలేనివి. ఆయనకు ఇంకా గ్రీన్ కార్డ్ చేతికి అందలేదు. అది అందాకగానీ భవిష్యత్తును గురించిన ఆయన ఆందోళనకు తెరపడదు.

దిక్కు లేకుండా నడి రోడ్డుపై వదలివేసిన మహిళల పరిస్థితి మరీ దుర్భరం. దక్షిణాసియా మహిళల స్థితిగతులపై సైరకూస్ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్.డి తెచ్చుకున్న వారియర్, అత్యాచారాలకు గురైన, అర్ధాంతరంగా వదలివేయబడిన మహిళలు మురికివాడల వంటి సంక్షేమ శిబిరాలలో మగ్గడాన్ని చూశారు. వలసల తీరు తెన్నులు మారుతున్న ఈ కాలంలో పట్టణాల నుంచి వచ్చే విద్యావంతులైన యువతుల సంఖ్య పరిమితంగానే ఉంటుంది. ఇదీ, ఇంకా అనేక కారణాలవల్ల సంక్షేమ శిబిరాలలో చేరే మహిళల సంఖ్య మున్ముందు మరింత ఎక్కువ ఉండవచ్చునని ఆమె అంచనా వేశారు.

కేవలం పొట్ట గడవడానికి, న్యూయార్క్ 42వ వీధిలో లేదా జాక్సన్ హైట్స్‌లో తేలే భారతీయ మహిళలు ఎంతోమంది ఉన్నారనీ, చాలామంది జీవితం ఇలాగే పరిణమించవచ్చునని వారియర్ పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు నైతిక విలువలకు నీళ్ళు నొక్కేస్తాయన్నది జీవిత సత్యం.



భారతీయ అమెరికన్‌లంటే డబ్బున్న, విద్యావంతులయిన, వృత్తి నిపుణుల అల్పసంఖ్యాక వర్గం అనే అభిప్రాయం భ్రమగా మారిపోతోంది.

---

42వ వీధి అంటే సెక్స్ దుకాణాలకు, అశ్లీల పుస్తకాలకు పేరు మోసిన చోటు. ఎక్కువగా దక్షిణాసియా కుటుంబాలే వాటిని నడుపుతాయి. ఒక్కొక్కప్పుడు వృద్ధమాతలు ఆ దుకాణాలలో కూచుని, అశ్లీల పుస్తకాలను విక్రయిస్తుండడం కూడా కనిపిస్తుంది.

బ్రాంక్స్‌లో జాకోబీ నగర ఆస్పత్రిలో పని చేస్తున్న మనస్తత్వ వైద్యుడు డాక్టర్ అపూర్వ షా, ఆయన సహోద్యోగి కలసి 'దోస్తి' అనే పేరుతో ఒక ఇష్టాగోష్ఠి అధ్యయన బృందాన్ని నెలకొల్పారు. సాంస్కృతిక సంఘర్షణల తీరుతెన్నులను కనిపెట్టడం ఆ బృందం ధ్యేయం మాన్‌హాటన్‌లో పశ్చిమ భాగాన మురికి కూపంలా ఉన్న ఒక హోటల్‌ను సందర్శించిన అనుభవాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ హోటల్‌లో 50కి పైగా భారత, బంగ్లాదేశీ, పాకిస్తానీ కుటుంబాలు ఆశ్రయం పొందుతున్నాయి. ఆయన ఇంకా ఇలా అన్నారు: "సంక్షేమ శిబిరంగా చలామణి అయ్యే హోటల్‌ను నేను చూడడం అదే మొదలు. అది నేను అనుకున్న దానికన్నా అధ్వానంగా, బొంబాయిలోని మురికివాడలాగా ఉంది."

ఎక్కువగా గ్యాస్ స్టేషన్‌లలో, పచారీ దుకాణాలలో, ఎలక్ట్రానిక్స్ దుకాణాలలో పని చేసేవారే ఈ సంక్షేమ శిబిరాలలో నివసిస్తున్నారు. వీరిలో చాలామందికి ఇంగ్లీషు రాదని షా కనుగొన్నారు. ప్రభుత్వ సహాయం గురించి గానీ, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ సదుపాయం గురించి గానీ వీరికి ఎంత మాత్రం తెలియనే తెలియదని కూడా ఆయన పరిశీలనలో తేలింది. ఈ విషయాన్ని ఆయన అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. తాము సహాయం చేస్తామని షా, ఆయన సహచరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినప్పటికీ వారెవరూ దరఖాస్తుల మీద సంతకాలు పెట్టడానికి ముందుకు రాలేదు. "పరిస్థితులు వక్రించినప్పటికీ, వారు సాయం కోరడాన్ని హీనమైన పనిగానే అనుకుని ఉండాలి. వారు దానినే ఆత్మ గౌరవంగా భావించి ఉండాలి. అమెరికాలో తాము అంటి పెట్టుకున్న భావాలకు, ప్రభుత్వం వద్దకు వెళ్ళి సహాయం కోరడం విరుద్ధమైన పనిగా వారు భావించి ఉంటారు" అని షా అభిప్రాయపడ్డారు.

శరణాలయాల మీద ఆధారపడిన భారతీయులకు షా, వారియర్, దండావతి, ఖండేల్వాల్‌లు సాక్షీభూతంగా నిలుస్తారు. దండావతి ఇలా అన్నారు: "అమెరికాలో ప్రజా సంక్షేమ వ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది. ఎక్కువ మంది అమెరికన్‌లతో పని చేసే నేను, సంక్షేమ శిబిరాలలో భారతీయులు చాలా తక్కువ సంఖ్యలో చేరడాన్ని గమనించి సంతోషపడుతుంటాను. కష్టాలు పడుతున్నా అవి ఇతరులకు తెలియరాదనే మనస్తత్వం దీనికి కారణం కావచ్చు."

ఆశల రథచక్రాల కింద పడి వందలాదిమంది నలిగిపోతున్నా, వేలాదిమంది కొత్త స్వాప్నికులు అట్లాంటిక్ సముద్రాన్ని దాటి అమెరికాలో వాలడానికి పరుగులు పెడుతూనే ఉన్నారు. మాన్‌హాటన్‌లోని పెన్ స్టేషన్ వెలుపల 16 ఏళ్ళ రాజు నిలబడి, దారిన పోయేవారికి రెస్టారెంట్ల కరపత్రాలు పంచుతూ ఉంటాడు. పంజాబ్‌లోని ఒక గ్రామానికి చెందిన రాజు, తన మేనమామతో కలసి మెక్సికన్ సరిహద్దును దాటి, అమెరికాలో అక్రమంగా ప్రవేశించాడు. అతడికి చట్టబద్ధమైన అనుమతి పత్రాలు ఏవీ లేవు. మరో ఆరుగురితో కలసి ఒకే అపార్ట్‌మెంట్‌లో అతడు ఎలాగో సర్దుకుని నివసిస్తున్నాడు. అతడు సంపాదించేది కనీస వేతనం కన్నా తక్కువే. కానీ, ఈ వయసులో అతడికి ఇదంతా బాగానే ఉంది. అమెరికాలో తన జీవితం ఇంకా ఇప్పుడే మొదలయిందని అతడు భావిస్తున్నాడు. కానీ, ఆస్తులు అమ్ముకుని, ఆశల అలలపై తేలుతూ చాలాదూరం వచ్చిన చాలామందికి మాత్రం కంటి మీద కునుకులేని కల్లోలపు రాత్రులే గడుస్తున్నాయి.

---

(వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడానికి కొన్ని పేర్లను మార్చి రాయడం జరిగింది.)

# Dr. Nirmala Akkapeddi
## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

**TRI/STAR PHYSICAL THERAPY CENTER**
(201) 777-9595

**MAIN MEDICAL IMAGING CENTER**
(201) 777-6661

**CLIFTON MEDICAL CENTER**
(201) 777-9595

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS





VAIKUNTA MURTY GULIVINDALA
VICE PRESIDENT
WESTMINSTER SECURITIES CORPORATION
MEMBER
NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC
19 Rector Street 11th floor
New York, NY 10006
1(800) 553-6428
1(212) 480-2503
Fax: (212) 480-2549

SERVICES INCLUDE:

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# A STEP IN THE RIGHT DIRECTION...

## "Let's Talk": A Student's Perspective

When I registered for a class entitled "Ethnicity in American History," I expected to learn a very objective history of the various immigrant groups who settled in this country. While I had hoped to learn something of Indian immigrants, I did not realize that I would learn anything of a more personal nature. One of the class assignments was in fact to write a family history. At first I was little disappointed -- a family history seemed like a simplistic term paper for an upper-level college course.

But, my professor explained to me the terms of the assignment differently. Yes, we had to compile dates and events and facts. But more important was the examination of the underlying motivations and reactions -- why did my parents emigrate from India? Do they perceive themselves as American? Would they ever return to India?

As I approached these question, as well as many others, I felt that interviewing my parents would be a formality; after all, I knew all the answers, right? It didn't take me long to realize that I didn't. After interviewing my father, I learned that he never intended to stay in the United States after receiving his doctorate. Interestingly enough, my mother feels that she could never return to India as A permanent resident. And who would have thought that my father and a friend drove a VW Bug across the South in 1967?

You will definitely discover little known (or well-hidden) facts about your parents. But, you will also learn things that are relevant to your own perceptions of your heritage and your own identity -- *and how these may differ from your parents perceptions*. Learning about your parents lives may help you to understand the *context* of their beliefs. In doing so, you will be able to understand how your own context (and, therefore, your beliefs) may or may not be different. For example, I know that my parents have always discouraged me from entering non-science professions. As a graduate student in a foreign country, far from the emotional and financial security of his family, my father had to follow a profession that would provide him with this missing security. As an Asian immigrant, entering a technical area is a good choice -- technical work is easier to assess on an objective basis, unlike managerial positions, whose criteria for hiring and promotion are more difficult to define.

At the same time, while I understand my parents' motivations for choosing occupations, I can see how my life is different. While I definitely want to be financially independent, I know that if I should need my parents' help, they are nearby. And as a natural-born U.S. citizen and a native speaker of English, I do not

face the *same* potential for discrimination (though biases will exist, no one can say that they cannot understand my English). Besides, I have grown up in this country and have a different outlook on American culture -- I do not see myself as completely separate from it, so "adjustment" is not a concern for me in the same way it was for my parents.

I realize that there may be some parents , or even some kids, who will read this article as a call to separate from traditional Indian culture. Nothing could be further from the truth. I want to be perfectly clear about what I am trying to say: context is the critical determiner of beliefs. It is important for both parents and children to understand how their situations are similar as well as how they differ. Even though you may disagree with your parents, your must understand the reasons for their beliefs. *But the same holds true for parents*, and it is more important to emphasize that, because to a certain extent, I think children already try to justify the beliefs of their parents. When we disagree, try to think about the motivation for doing so.

In no way do I endorse blatant hostilities between parents and children. I do not intend this article as a license for either parents or children to avoid compromise and excuse themselves on the grounds of "different perspectives." What I am trying to work towards is a tolerance and understanding; it will be slow and difficult in coming, but ultimately worth it.

* * * * * * * * * * * * * * * * * * * * * * *

*POINT TO PONDER...*

*As I sat in the audience during one Thyagaraja Aradhana Day celebration, I noticed that many people were having a tough time paying attention to the singers and musicians on stage. Kids were running around and people were chatting loudly, forgetting that the participants on stage worked hard in practicing their krithis (songs).*

*As I looked to my left, I saw two American women dressed in saris. The women were quietly listening and thoroughly enjoying the music. Furthermore, they had each brought along a book of compositions of Thyagaraja, and each time a performer presented a new Krithi, they would look it up in the book for the Raga, Tala and meaning of the lyrics.*

*If two foreigners can sit quietly and respectfully, fully appreciating the beauty and divinity of Carnatic sangeetham, then, why can't we? A point to ponder.*

**My America.................R.K. Narayan**

Source: Frontline, Oct. 85

(This article is very interesting and we feel that it is still valid in the present day social values. Hence we are sharing the views with you.)

At the American Consulates the visa issuing section is kept busy nowadays as more and more and more young men seek the Green Card or profess to go on a student visa and many try to extend their stay once they get in. The official handles a difficult task while filtering out the "permanents" and letting in only the "transients". The average American himself is liberal-minded and doesn't bother that more Indian engineers and doctors are swarming the opportunities available in the country possibly to the disadvantage of the American candidate himself.

I discussed the subject with Prof. Ainslee Embree of Columbia University who has had a long association with Indian affairs and culture. His reply was noteworthy. "Why not Indians as well? In course of time they will be Americans. The American citizen of today was one an expatriate, a foreigner who had come out of a European or African country. Why not from India too? We certainly love to have Indians in our country."

There are however, two views on this subject. The elderly parents of Indians settled in America pay a visit to them, from time to time (on excursion round ticket), and feel pleased at the prosperity of their sons or daughters in America. After a Greyhound tour of the country and a visit to Niagara, they are ready to return home when the suburban existence begins to bore them whether in New Jersey, or The Queens or the Silicon Valley neighborhood of California. But they always say on their return, "After all our boys are happy there. Why should they come back to this country, where they got no encouragement?"

EXASPERATION

Our young man who goes out to the States for higher studies or training, declares when leaving home, "I will come back as soon as I complete my course, may be two years or a little more, but I will definitely come back and work for our country, and also help our family...." Excellent intentions, but it will not work that way. Later when he returns home full of dreams, projects, and plans, he only finds hurdles at every turn when he tries for a job or to start an enterprise of his own. Form-filling, bureaucracy, caste and other restrictions, and a generally feudal style of functioning, exasperate the young man and waste his time. he frets and fumes as days pass with nothing achieved, while he has been running around presenting or collecting papers at various places.

He is not used to this sort of treatment in America, where, he claims, he could walk into the office of the top man anywhere, address him by his first name and explain his purpose; when he attempts to visit a many of similar rank in India to discuss his ideas, he realizes that he has no access to him, but can only talk to subordinate officials in a hierarchy. Some years ago a biochemist returning home and bursting with proposals, was curtly told off by the big man when he innocently pushed the door and stepped in. "You should not come to me directly, send your papers through proper channels." Thereafter the young biochemist left India once for all, having kept his retreat open with the help of a sympathetic professor at the American end. In this respect American democratic habits have rather spoilt our young men. They have no patience with our official style or tempo, whereas an Indian at home would accept the hurdles an inevitable Karma.

The America-returned Indian expects special treatment, forgetting the fact that over here chancellors of universities will see only the other chancellors, and top executives will see only other top executives and none less under any circumstance. Our administrative machinery is slow, tedious and feudal in its operation, probably still based on what they called the Tottenham Manual, creation of a British administrator five decades ago.

LACK OF OPENINGS

One other reason for young man's final retreat from India could also be attributed to the lack of openings for his particular qualification. A young engineer trained in robotics had to spend all his hours explaining what it mans, to his prospective sponsors, until he realized that there could be no place for robots in an over-crowded country.

The Indian in America is a rather lonely being, having lost his roots in one place and not grown them in the other. Few Indians in America make any attempt to integrate in American cultural or social life. So few visit an American home or a theater or an opera, or try to understand the

American psyche. An Indian's contact with the American is confined to colleagues working along with him and to an official or seminar luncheon. He may also mutter a "Hi!" across the fence to an American neighbor while lawn-mowing. At other times one never sees the other except by appointment, each family being boxed up in their homes securely behind locked doors.

After he has equipped his new home with the latest dish-washer, video, etc., with two cars in the garage and acquired all that the others have, he sits back with his family counting his blessings. Outwardly happy, but secretly gnawed by some vague discontent and aware of some inner turbulence or vacuum, he cannot define which. All the comfort is physically satisfying, he has immense "job satisfaction" and that is about all.

ENNUI

On a week-end he drives his family fifty miles or more towards another Indian family to eat an Indian dinner, discuss Indian politics or tax problems (for doctors particularly this is a constant topic of conversation, being in the highest income bracket). There is monotony in this pattern of life, so mechanical and standardized.

In this individual, India has lost an intellectual or an expert; but it must not be forgotten that the expert has lost India too, which is a more serious loss in the final reckoning.

The quality of life in India is different. In spite of all its deficiencies, irritations, lack of material comforts and amenities, and general confusion, Indian life builds up an inner strength. It is through subtle inexplicable influences (through religion, family ties, and human relationships in general). let us call them psychological "inputs" to use a modern terminology, which cumulatively sustain and lend variety and richness to existence. Building imposing Indian temples in America, installing our gods therein and importing Indian priests to perform the puja and festivals, are only imitative of Indian existence and could have only a limited value. Social and religious assemblies at the temples (in America) might mitigate boredom but only temporarily. I have lived as a guest for extended periods in many Indian homes in America and have noticed the ennui that descends on a family when they are stuck at home.

Children growing up in America present a special problem. They have to develop themselves on a shallow foundation without a cultural basis, either Indian or American. Such children are ignorant of India and without the gentleness or courtesy and respect for parents, which forms the basic training for a child in an Indian home, unlike the American upbringing whereby a child is left alone to discover for himself the right code of conduct. Aware of his child's ignorance of Indian life, the Indian parent tries to cram into the child's little head all possible information during an 'Excursion Fare' trip to the mother country.

DIFFERING EMPHASIS

In the final analysis America and India differ basically, though it would be wonderful if they could complement each other's values. Indian philosophy lays stress on austerity and unencumbered, uncomplicated day-to-day living. On he other hand, America's emphasis is on material acquisitions and limitless pursuit of prosperity. From childhood an Indian is brought up on the notion that austerity and contended life is good. And also a certain other-worldliness is inculcated through the tales a grandmother narrates, the discourses at the temple hall, and through moral books. The American temperament, on the contrary, is pragmatic.

INDIFFERENCE TO ETERNITY

The American has a robust indifference to eternity. "Visit the church on a Sunday and listen to the sermon if you like but don't bother about the future," he seems to say. Also, "dead yesterday and unborn tomorrow, why fret about them if today be sweet?" - he seems to echo Omar Khayyam's philosophy. He works hard and earnestly, and acquires wealth, and enjoys life. He has not time to worry about the after-life; he only takes the precaution to draw up a proper will and trusts the Funeral Home around the corner to take care of the rest. The Indian who is not able to live on this basis wholeheartedly, finds himself in a half-way house; he is unable to overcome the inherited complexes while physically flourishing on the American soil. One may hope that the next generation of Indians (American-grown) will do better by accepting the American climate spontaneously or in the alternative return to India to live a different life.

(The above article is communicated to our Secretary by electronic mail by Mr. Raghu Yedavalli and Mr. Sachin Mittal.)

# ధనమూలమిదం జగత్

కూనపులి వేంకటాచలపతి శర్మ, Flushing, NY

'ఓం శాంతి: ఓం శాంతి: ఓం శాంతి: అమ్మలారా, అయ్యలారా, యీ మాట విన్నారా? 'ధనమూలమిదం జగత్'. ఔరౌరా! ఏమి యీ ధైర్యము, ఏమి మాట! దీనికర్థం తెలుసా? యీ ప్రపంచానికి మూలం డబ్బు అని. ఇది నిజమేనా? ధనములేకపోతే జగత్తు లేదా? యీ మాట అనడానికి ఎంత సాహసం కావలెను, డబ్బంటే అంత దురభిమానమా? అసలు, యీ మాటలు ఎవరన్నారు? ఎప్పుడన్నారు? ఏ సందర్భంలో అన్నారు? సంస్కృతంలో అన్నట్లు తెలుస్తున్నదికదా! కానీ ఎప్పుడన్నారో తెలీదు, ఎవరన్నారో తెలీదు. కానీ, బహుళ ప్రచారం చెందింది.'

నేను యీ మధ్యనే ఇండియాలో ఎండల బాధనుండి తప్పించుకుందామని న్యూయార్క్ వచ్చాను. మా అబ్బాయి యిక్కడ వైద్యవృత్తిలో వున్నాడు. కొత్తగా వచ్చిన నన్ను, మా అబ్బాయి ఒకరోజున Jones Beach కి తీసుకవెళ్ళాడు. అక్కడచూసిన దృశ్యాలను ఏవగించుకుంటూ రాత్రి పడుకున్నాను. నిద్ర పట్టింది. ఓ కల వచ్చింది. ఆ కలలో నేను Jones Beach లో వున్నాను. కొంతదూరంలో కొంతమంది నిలబడివున్నారు. తెలుగు మాటలు వినబడితే అటు వెళ్ళాను. ఒక వ్యక్తి యి పైమాటలు చెబుతున్నాడు. ఆయనెవరని నా ప్రక్కనున్న ఒక వ్యక్తిని అడిగాను. 'జంఘాలశాస్త్రి' అని చెప్పాడు. ఆహా! పానుగంటి లక్ష్మీనరశింహారావుపంతులుగారు వ్రాసిన సాక్షి సంపుటాలలోని జంఘాల శాస్త్రి ఉపన్యాసాలను చదివాను గాని, వినలేదు. అట్టి అదృష్టం నాకు వచ్చిన కలలో కలిగింది. భారతదేశంలో తీర్థయాత్రలు చేయలేదనే కొఱత అమెరికాయాత్రలో జంఘాలశాస్త్రి ఉపన్యాసాన్ని యధాతథంగా వివరిస్తున్నాను.

'సంస్కృతం భాషలన్నిటికీ తల్లి. అందువల్ల అన్నిభాషలవారూ అన్నిదేశాలవారూ యీమాటను తు.చ. తప్పకుండా పాటిస్తున్నారు. ఇటువంటి మాటు అనటం ఒక్క కవికే చెల్లును. భాషా పాండిత్యం తనకున్నదనీ, కవిత్వము చెప్పట తనకు తెలుసుననీ ఏమైనా చెప్పవచ్చునా? నిరంకుశా: కవయ: అన్న సూక్తి సార్థకమైనది. కత్తికున్న శక్తికంటె కలముకున్న శక్తి యెక్కువకదా! ఓ అజ్ఞాతకవీ! ఎంతసాహసం చేశావు? ప్రపంచానికి శ్రేయస్సును కలిగించేది కావ్యము. అట్టి కావ్యాలను రచించేవారు కవులు. అంటే ప్రపంచానికి శ్రేయస్సును కలిగించేవారు కవులు. వారు రచించే కావ్యాలు, వాక్యాలు, వాక్కు చేతను, అర్థముచేతను దోషములు లేకుండా వుండాలి. (తత్, అదోషౌ, పరిష్కృతౌచ వాగర్థౌ) 'రవి కాంచనిచో కవి కాంచునేగదా' అనే మాటను దుర్వినియోగం చేశావు. నీ సొంతతెలివిని ఉపయోగించావు. ఓ అజ్ఞాతకవీ! నీకు తెలుసుకదా, వేదమార్గాన్ని అనుసరించి, పురుషార్థములు, అంటే మానవజీవితానికి ప్రయోజనములు నాలుగు. అవి ధర్మ, అర్థ (ధనము), కామ, మోక్షములు. వేదదృష్టిలో మొట్టమొదటిది ధర్మము. రెండవది డబ్బు. మూడవది కోరిక. నాలుగవది మోక్షము. ఓ అజ్ఞాతకవీ! అట్టి వేదధర్మాన్ని ధిక్కరించి స్వతంత్రమైన వాక్యాన్ని పలికావు. క్రమంగా సాగిల్సిన జీవితమార్గాన్ని తల్లక్రిందులుచేశావు. ఆకర్షణీయమైన నీ మాట నమ్మి, ధనసంపాదనే మొట్టమొదటిదానినిగా పరిగణించి చేయరాని పనులోను చేస్తున్న ప్రజలను చూడు. వారుపడే కష్టాలను చూడు. నీ కళ్ళుతెరు. నీ కవిత్వాన్ని సరిదిద్దుకో. ప్రజలను సక్రమమార్గంలో నడిపించు.'

'అమ్మయ్యలారా! నేను డబ్బుకు వ్యతిరేకిని కాను.'

ఎవరో అరుస్తున్నారు. 'అమ్మయ్యలారా – ఏం భాషయ్యా నీది?'

జంఘాలశాస్త్రి చెబుతున్నాడు. 'అమ్మలారా, అయ్యలారా, నేను మాట్లాడేది అచ్చమైన తెలుగుభాష. అప్పుడప్పుడు మనం అంటాం, గుర్తు తెచ్చుకోండి. ఏమని? 'అమ్మయ్య' అని. దాని అర్థం ఏమిటి? తల్లిదండ్రులను స్మరణ చేయుటమేకదా! ఇక్కడ నేను బహువచనంలో మిమ్ములనందరినీ సంబోధించాను. అంతే.'

ఇంకెవరో అంటున్నారు. 'దోవతప్పక. అసలు విషయానికిరా.'

జంఘాలశాస్త్రి అంటున్నాడు. 'వయస్సులో వున్నవారే దోవతప్పతున్నారు. వయసు మళ్ళినవాడిని. తప్పపట్టకండి.'

'డబ్బుతో అన్నీ సాధించలేము. కొన్నటిని మాత్రమే సాధిస్తాం. దురదృష్టవశాత్తు యీ రోజున డబ్బు సంపాదించటమే ప్రధానంగా సాగుతోంది. నేను అమెరికాలో ఎక్కడకు వెళ్ళినా 'గిలిహోయ లి.హో.(ఙ్ర్ర)యిశ' అనే మాటే వినిపిస్తోంది. ఈ మాట విని, విని, నాచెవులు చిల్లులు పడుతున్నాయి. ఒక్క యాభై సంవత్సరాల వెనుకకు వెళ్ళి భారతదేశంలో గ్రామజీవనం చూడండి.'

'గ్రామాలలో వైద్యులుండేవారు. రోగం చిన్నదైనా, పెద్దదైనా ముందు వైద్యం చేసేవారు. డబ్బు తరువాత. ఈ చికిత్సకు యింత రుసుము అని పట్టికలు లేవు. 'వైద్యో నారాయణో హరి:' అనే సూక్తిని అక్షరాలా ఆచరించారు. ప్రాణదానంచేసే వైద్యుని సేవలను డబ్బుతో వెలకట్టగలమా? సమాజంలో వారికి ఉన్నతస్థానం ఉండేది. వారి జీవనంలో అన్ని సదుపాయాలనూ పొందారు.'

'ఇక ఉపాధ్యాయులను చూడండి. విద్యాబోధనయే వారి లక్ష్యం. ఆనాటి ఉపాధ్యాయులవద్ద విద్యనేర్చినవారు, యీనాడు ఎంతో ఉన్నతపదవులలో ఉన్నారు. విద్యాబోధనకు వెలకట్టగలమా! 'గురుస్సాక్షాత్ పరబ్రహ్మ' అనే వాక్యం సార్థకమైంది.'

'ఇక న్యాయస్థానాలను పరికించండి. ఆనాటి న్యాయానికి ధరవరలు లేవు. వాదప్రతివాదులకు, న్యాయం, న్యాయబద్ధంగా పంచబడేది. ధనవంతులకూ, పేదవారికీ, తరతమన్యాయాలు లేవు. డబ్బుతో న్యాయాన్ని తూచలేదు. న్యాయవాదుల పిడిగుద్దుల చప్పళ్ళకు, ఆనాడు న్యాయం భయపడలేదు. ఆనాటి న్యాయదేవత కళ్ళకు గంతలు లేవు.'

'ఇక పురోహితుల వద్దకు రండి. ఆమాటకే, వారు అర్థాన్ని కలుగజేశారు. వారు చేయించే ధర్మకార్యాలకు గాని, పూజాకార్యక్రమాలకు గానీ, రుసుములు నిర్ణయింపబడలేదు. బేరములు లేవు. వారిచేతలు ధర్మప్రధానమేగాని, అర్థ (ధన) ప్రధానము కాలేదు. వారికి సమాజంలో గౌరవస్థానముండేది. వారికే యిబ్బంది లేకుండా సమాజం శ్రద్ధ తీసుకునేది.'

అనర్గళంగా సాగే ఉపన్యాసం మధ్యలో ఎవరో అరుస్తున్నారు.

'చాల్లేవయ్యా, నీ పాతచింతకాయపచ్చడి కబుర్లు. నువ్వు యిక్కడకు ఎందుకు వచ్చినట్లు? నీకు డబ్బు అక్కరలేదా? ఎదుటివారిని విమర్శించటమేనా నీపని.'

జంఘాలశాస్త్రి గొంతెత్తి బిగ్గరగా చెబుతున్నాడు.

'నేను యీనాటి వైద్యులను గురించిగాని, ఉపాధ్యాయులను గురించిగాని, న్యాయవాదులను గురించిగాని, పురోహితులను గురించిగాని విమర్శించుటలేదు. నన్ను తప్పగా అర్థంచేసుకోవద్దు. ఆనాడైనా, యీనాడైనా లక్ష్యం ఒక్కటే. అనుసరించే విధానం మార్చినా ఫరవాలేదు. కాని లక్ష్యం చెడనియ్యకండి. దేశకాలపరిస్థితులను అనుసరించి మీ వృత్తులకు న్యాయం చెయ్యండి. మీరు జీవించండి. ఎదుటివారి జీవనానికి సహాయం చెయ్యండి. లక్ష్యాలను చిత్తశుద్ధితో పాటించండి. లక్ష్యసాధనకోసం ఒక్కొక్కప్పుడు మనవిధానాలను మార్చవలసివస్తుంది. ఫరవాలేదు. కానీ, విధానాలకోసం లక్ష్యాలను త్యాగం చెయ్యకండి. నాకు తెలిసిన ఒక పెద్దమనిషికి ఒక నియమం ఉండేది. తను లంచం యివ్వడు. పుచ్చుకోడు. ఆహా! ఎంతటి ఉదాత్తపురుషుడు! ఎంతటి సంస్కారము! ఒకసారి తన పనికోసం, ఆయన ఎవరికో లంచం యివ్వకతప్పలేదు. కాని నియమం అడ్డువచ్చింది. తను తనచేతులతో లంచం యిస్తే నియమం తప్పుతుంది. అందుకని నన్ను పిలిచాడు. సంగతి నాకు చెప్పి, నాకు యాభై రూపాయలిస్తానన్నాడు. దేనికి? తను యివ్వవలసిన లంచం డబ్బును నేను యివ్వాలిట! నేనడిగాను. ఏమండీ, లంచం నేనిచ్చినా, డబ్బుమీదేకదండీ, అని. ఆయన 'నా చేతులతో

# అమెరికాలో మన సంస్కర్తలు, భట్రాజులు, నక్షత్రకులు!

'శ్రీనివాస్', Rockland

మొన్ననీమధ్య మా చిన్ననాటి ఫ్రెండు, సన్నిహితుడు బొంబాయి ఎటామిక్ ఎనర్జీలో డైరెక్టరుగా రిటైరయి ఇక్కడకు వచ్చి మాయింటికి రావడం తటస్థించి, మా హడావిడి, హంగామా చూసి ఈ వూళ్ళో సభలేమైనా జరుగుతున్నాయా అని ప్రశ్నించాడు. మరి నేనవునంటే మరీ వూళ్ళో సంస్కర్తలు, భట్రాజులు, నక్షత్రకులు (సం.భా.నలు) తయారవలేదా అనడిగేడు. వున్నారో లేదో తెలియదుగానీ ఈ సందేహం ఎందుకొచ్చిందంటే తన స్వానుభవం చెప్పడం మొదలెట్టాడు.

బొంబాయిలో 200 సం. పైగా తెలుగులు స్థిరపడినా, పెద్ద పెద్ద పొజిషన్‌లలో ఉన్నా, తెలుగు సంఘాలు అవీ అంటే దూరంగావుంటాం. ఎందుకంటే వీళ్ళ బాధ పడలేక గానీ, కల్చర్‌మీద అభిమానం లేకకాదు. కారణం ఎప్పుడో 40 ఏళ్ళక్రితం ఎంతో ముచ్చటపడి జరుపుకున్న మొదటి మహాసభలేనట....

రావు ఉవాచ:

"అవి మేం బొంబాయి వచ్చిన క్రొత్తరోజులు. ఏదో చేంబూరులో క్రొత్తగా కట్టిన అపార్ట్‌మెంట్లలో కొత్త వధువు ఇందిరతో క్రొత్త కాపురం. ఆ రోజుల్లో ఉత్సాహం ఉద్రేకం చాలా హెచ్చు. ఓ రోజు కేడిల్‌రాక్ షెడ్డులో పనిచేస్తూంటే మా రాజమండ్రి ఫ్రెండ్ సుబ్బారావుగారు పిలిచి, మేము మొదటిసారిగా తెలుగు మహాసభలు జరుపదల్చుకున్నాం, మీరు మా మీటింగ్‌కు వస్తే బాగుంటుంది అని ఆహ్వానించాడు. సరే, క్రొత్తగా వచ్చిన రోజులు కనుక ఉత్సాహంతో బైకుల్లాలో బస్సు ఎక్కి మతూంగాచేరేసరికి ఓ పదిమంది తెలుగు ప్రముఖులు ఉన్నారక్కడ. అందరు ఏకగ్రీవంగా మన వూళ్ళో మొదటిసారిగా ఈ మహాసభలు జరపాల్సిందే అని తీర్మానించేశారు. వుప్పరాళ్ళతో కలిసి తెలుగు జనాభా బొంబాయిలో ఓ లక్షట. అప్పటికింకా ఆంధ్రప్రదేశ్ ఏర్పడలేదుకనుక తెలుగు మహాసభలన్నారు. ఆంధ్రుల ఆరంభశూరత్వం నిరూపించడానికి వెంటనే సునాయాసంగా అందరికీ అందుబాటులో ఉన్న ఓ పెద్దమనిషి పేరయ్యాగారికి పెద్దరికం యిచ్చి ఈ భట్రాజులంతా అయన్ను చైర్మన్‌గా నియమించారు. ఎంతో ఉత్సాహంతో యింటికి చేరి ఇందిరతో చెప్పాను. మా ఆవిడ ఆంధ్రాలో అడ్వొకేట్ డిగ్రీ ప్రభావమేమో మనకెందుకండీ ఈ గొడవలు అంది. ఈ సస్పిషన్ నేచర్ కొందరికి పుట్టుకతో వచ్చుంటుందిలే అని సరిపెట్టుకున్నాను. మరో వారం రోజుల్లో పేరయ్యగారు పిలిచి, రావుగారూ, రాజమండ్రి కవిత్వానికీ, కల్చర్‌కీ పుట్టినిల్లు, వీరేశలింగంగారి సోషల్ రిఫార్మ్స్‌కు మెట్టినిల్లు కనుక మిమ్మల్ని కల్చరల్ ఇన్‌చార్జ్‌గా చేస్తున్నాం. ఏమంటారన్నాడు?.. చాలా ఉబ్బితబ్బిబ్బయిపోయాను - చూడు ఇండియా రాంగానే ఏం మర్యాదలూ, ఏం ఆదర్శాలూ! వీళ్ళ సంస్కృతి యిది అని ఇందిరతో అంటే, ఇందులో ఏదో కిటుకు ఉంది - వుత్తినే పేరయ్యగారు ఎవరిప్రేరణా లేకుండా పిలిచే మనిషికాదని మన పక్కింటి పార్వతి చెప్పిందని తన డౌట్స్‌వెలిబుచ్చింది.

మరోవారం తిరక్కుండానే బాగా ఆరితేరి అభిరుచులున్న ప్రముఖులందర్నీ ఏకగ్రీవంగా ఎడ్‌హాక్ కమిటీకి ఎన్నుకోవడం, అందరూ ముందు ఎబ్బెట్టు చేసినా నిముషంలో ఒప్పేసుకున్నారు.... అందరూ తమ పథకాలు, ప్రణాళికలనూ విన్నవించడం ఓ కుటుంబంలా వుయ్ బిలాంగ్ హియర్ అన్నట్లు మహాగొప్పగా జరిగిపోయాయి. వాళ్ళు చెప్పిన కబుర్లన్నీ మా ఆవిడకు చెప్తే - మీకేం తెల్సండి అమాయకులు, ముందున్నది ముసళ్ళపండుగు అంది. మరో రెండువారాలు చాకచక్యంగా జరిగిపోయాయి మా కార్యక్రమాలు. ఎడ్‌హాక్ కమిటీ మొదటి మీటింగ్‌లో పేరయ్యగారు డొనేషన్ల పేరు ఎత్తగానే సగంమంది చప్పబడిపోయారు. కారణం వీళ్ళందర్కీ కళలమీద, కల్చర్‌మీద ఎంతో ఆసక్తి ఉన్నా, రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితి. ఇదే నాంది మా అనర్థాలకూ, అపవాదులకూనూ. మన పేరయ్యగార్కి ఏం జరుగుతోందోనని తెలిసేలోపున డబ్బున్న సం.భ.నలు డబ్బుపేరుతో పదవులను పంచేసుకోవడం, పేపర్లో వేసుకోవడం జరిగిపోయాయి. మా కమిటీకి మాత్రం మీ పనులు మీరు చేయండి, మేం జోక్యం కలుగజేసుకోం అని చెప్పేశారు. అన్నట్లు నన్ను కల్చర్ నుండి కామర్స్‌కమిటీ కో చేయిర్ గా మార్చారు. ఎందుకంటే (5000 రూ ఇచ్చిన) కామయ్యగారికి కల్చర్ అంటే అభిమానమంట! అదీగాక రామయ్యగారికి నల్లురు దుకాణాదార్లు తెలుసుగనుక ఆయన చెయిరూ! మా ఆవిడ చెప్పిన యధార్థాలు ముందు కొంచెం చేదుగా కనిపించినా ఇప్పుడు నిజాలయి కూర్చున్నాయి. ఏమన్నాలంటే అందిగదా, మన పూర్వోత్తరం గుర్తుకు తెచ్చుకోండి. విశ్వామిత్రుడి వంశం మనందరదీను. ఆరంభశూరత్వంలోనూ, కోపతాపాలలోనూ, ఆవేశాలలోనూ ప్రాధాన్యత యివ్వడం నేర్చుకున్నాం. మాఆవిడ మాటలు నమ్మబుద్ధవుతోంది. ఇంకా ఏమని అడుగుతే మన వూళ్ళో సం.భ.నలు బియ్యంలో రాళ్ళు, పురుగులు ఏరినట్లు గబగబా తేలిపోతారు చూస్తూవుండమని చెప్పింది.

మరో వారం కార్యకర్తలందరూ మళ్ళీ పనుల్లో మునిగిపోయి, కార్యక్రమాలన్నీ సరిదిద్దడం జరిగిపోయింది. ఇలా ముందుకు సాగిపోతున్న కార్యక్రమానికి సడన్ సెకండ్ బ్రేక్ బడ్జెట్‌రూపంలో వచ్చింది. పేరయ్యగారు ప్లెడ్జ్‌చేసిన పెద్దలు చాలామంది ఇప్పుడు వెనుకాడుతున్నారని, మరికొందరు ఈ గొడవలన్నీ విని మరో ప్రతిపక్షంవారి పుకార్లు నమ్మి ముందుకు రావడంలేదని అందుకని అందరూ కార్యకర్తలూ తమ టైంతో పాటు మరింత ధనం అంటే డోనర్స్ కావాలని తీర్మానించారు. దాంతో మళ్లీ స్క్వేర్ 1 కు వచ్చింది. ఇవన్నీ తీర్చడానికి నల్లురు భట్రాజులను నిర్ణయించారు. అసలు ఈ నల్లురు పదంలో చాలా భావం వున్నట్లు కన్పిస్తోంది.

చతుర్విధా భజంతే మాం!
చాతుర్వర్ణ్యం మయా సృష్ట్యా
గుణకర్మ విభాగశః

అన్న శ్లోకం మనందరికీ వర్తిస్తుందనిపిస్తోంది.

మనుష్యులందర్నీ నాలుగు మనస్తత్వాలతో పుట్టించాడనిపిస్తోంది భగవంతుడు. 1. Aggressive Good - మంచిపనులను సూచించి చేసే మహానుభావులు, సద్గుణులు ( కృష్ణుడు), 2. Aggressive Bad - చెడుపనులకు దారులు తీసి పన్నాగాలు పన్నే యుద్ధండులు, క్రూరులు, ఒకప్పుడు మూర్ఖులు (దుర్యోధనుడు), 3. Passive Good - మంచి పనులు అనుకోకుండా, ఆలోచించకుండా అలవాటు ప్రకారం చేసే పుణ్యులు, వీళ్ళకు వెన్నెముక తక్కువ (ధర్మరాజు), 4. Passive Bad - చెడ్డపనులు అలవాటుగా ఆలోచించకుండా చేసే మంచివాళ్ళు (కర్ణుడు), ఇలా నాలుగు రకాలు. వీళ్ళందరూ అన్ని జాతుల్లోనూ కనపడుతారు. నిజానికి మనలో చాలామంది మూడవతెగకు సంబంధించినవారు. ఎందుకంటే ఈ గొడవలన్నీ మాకెందుకనుకుని, లేనిపోనీ పేచీలెందుకనుకుని సరిపెట్టుకునేవాళ్ళు. అలాగని ఊరికో ఉండరు. రెండవతెగకు చెందినవాళ్ల మాటలు వినడం వారికి లొంగిపోవడం వాళ్ళ పుకార్లు నమ్మడం వీరికి అలవాటయిపోయింది. మరి మొదటితెగవారు చాలా తక్కువ అవడంవల్ల ఈ కలియుగంలో కృష్ణవతారం యింకా రాలేదు. కనుక వీళ్ళ ప్రభావం మీటింగ్స్‌లో చాలా తక్కువ. ఇక మిగిలిపోయిన నాలుగవ తెగవారికి పనేమీలేదు గనుక నోరుతెరిచి ఎప్పుడూ మాట్లాడరు. తమ మనసులో ఏముందో ఎవరికీ చెప్పరు. కానీ చెడ్డపనులను మాత్రం ఆలోచించకుండా చేసేస్తూవుంటారు. అందరి మన్ననలకోసం అనేపేరుతో.

అలాగే మా మహాసభలలోనూ ఇలాంటి వ్యక్తులు ఇద్దరు తటస్థపడ్డారు.

యిస్తేకదా, నేను లంచం యిచ్చినట్లు' అని ఫక్కున నవ్వాడు. నేను భోరున ఏడ్చాను. చూశారా, యిట్టి విధానాలను అనుసరించి లక్ష్యాలను త్యాగం చెయ్యకండి. పాపం శమించుగాక.'

ఎవరో అరుస్తున్నారు. 'శాస్త్రుల్లూ, నీకు డాక్టర్లూ, టీచర్లూ, లాయర్లూ, పురోహితులు, వీళ్ళే దొరికారా? మిగతావారిని వదిలేశావేమిటి?'

జంఘాలశాస్త్రి అంటున్నాడు

'ఈ నలుగురే సమాజానికి పట్టుకొమ్మలు. ఎవ్వారి మనుగడ (జీవితము) పదుగురి మనుగడకు కారణభూతమో, వారి మనుగడయే మనుగడ. అట్టివారే వీరు. అందుకే వీరిని ఉదహరించాను. వీరంటే నాకు వల్లమాలిన గౌరవము. అందుకే వీరిని హెచ్చరించుట.'

ఇంకెవరో అంటున్నారు.

'శాస్త్రిగారూ, మీరు చెప్పిన 'ధనమూలమిదం జగత్' అన్న మాట విడిమాటకాదు. అది ఒక ప్రసిద్ధమైన శ్లోకంలోనిది. ఇందాకటినుంచి వింటున్నాను. ఊరికే ఊకదంపుడు దంపుతున్నారు.'

జంఘాలశాస్త్రి చెబుతున్నాడు.

'అయ్యా, ఆ శ్లోకం నాకు తెలుసు. మీ తెలివితేటలముందు నేను చిన్నవాడినే. ఆ శ్లోకం చెబుతాను. వినండి.

'వేదమూలమిదం బ్రాహ్మ్యం, భార్యామూలమిదం గృహం!
కృషిమూలమిదం ధాన్యం, ధనమూలమిదం జగత్!!'

ఈ శ్లోకంలో నాలుగు మాటలున్నాయి. మొదటి మూడుమాటలు ఆణిముత్యాలు. వాటికోవన ఈ నాలుగోమాట నిలబడలేకుండా వున్నది. మొదటిమాట – జ్ఞానానికి మూలం వేదాలు. ఎంతచక్కని మాట. ఇక రెండోది. ఇంటికి మూలం యిల్లాలు. అయ్యా, ఎంత సొగసైనమాట. సన్యాసికి కొంప ఎందుకు? గృహస్థుకే కదా గృహం కావాలి! ఇది సబబుగా ఉంది. ఇక మూడోమాట. కష్టపడితేగానీ ఫలితం దక్కదు. ఇది నూటికి నూరుపాళ్ళు యధార్థము. బహు భేషైనమాట. అయ్యా, ఇప్పుడు చెప్పండి – నాలుగోమాట. 'ధనమూలమిదం జగత్' గుర్రాల ప్రక్కన వేటినో నిలబెట్టినట్లుంది. అందుకే నా యీ గోల.'

ఇంకెవరో కేక పెడుతున్నారు.

'ఇప్పుడు దేవాలయాల్లోకూడా ధరవరలు పెట్టి రకరకాలకుసుములతో దేవుడిని కూడ హెచ్చుతగ్గులతో వెలకడుతున్నారు. వారినేమంటావు?'

జంఘాలశాస్త్రి చెబుతున్నాడు.

'అయ్యా, నేటి దేవాలయాలను గురించి చాలా చెప్పాల్సివుంది. వినండి.'

ఇంతలో దగ్గరలో ఏదో గొడవ జరిగి జనం పరుగెడుతున్నారు. ఉపన్యాసం వినేవారుకూడా పరుగులు తీస్తున్నారు. ఎవరో నామీద పడ్డారు. నేను క్రింద పడ్డాను. కల కరిగిపోయింది. మెలకువ వచ్చేసరికి నేను మంచం మీద నుండి క్రిందపడివున్నాను. దెబ్బలు తగలలేదు. అయినా మా అబ్బాయి వైద్యుడేకదా. ఇది జరిగి వారం రోజులయింది. జంఘాలశాస్త్రి తరువాత ఉపన్యాసం ఎలా చెప్పాడో వినాలనివుంది. అందుకోసం ప్రతిరోజు beach కి వెళ్ళివస్తున్నాను. నిద్రపోతున్నాను. మళ్ళీ కలవస్తే, జంఘాలశాస్త్రి ఉపన్యాసం వినవచ్చుకదా అని. కలలొస్తున్నాయి. కాని, కల్లలే మిగులుతున్నాయి. నిజంగా కల్లలేని కల వస్తే మళ్ళీ మీకు వివరిస్తాను. అంతవరకు సెలవు.***************

తెలుగు కళాసమితి మ్యాజర్ల-రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారికి కార్టున్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్



## జోలపాట

ప॥ పసిడి పండంటి పాపాయివమ్మా
లాల పోసేను జోలల్లా పాడి
ఆణిముత్యంలాంటి అందాల పాప
ఉగ్గమరపెట్టేను జోలల్లా పాడి....॥పసిడి॥

చ॥ ముద్దూ మురిపాలు చూపించవమ్మా
మురిసిపోయేను జోలల్లా పాడి
చిలకల్లే పలికే చిన్నపాపాయీ
తేనియలే పెట్టేను జోలల్లా పాడి....॥పసిడి॥

చ॥ ముద్దామోముతో పారాడేపాప
జాబిల్లి చూసేను జోలల్లా పాడి
పువ్వంటి నీ మేను కందిపోయేను
ఉయ్యాలలూపేను జోలల్లా పాడి....॥పసిడి॥

– నాగలక్ష్మి కొంకపాక
*Schiller Park, IL*




అమెరికా - ముగింపు

సనయ్యగారు, రామయ్యగారు. వీళ్ళిద్దరూ పదవులేం అడగలేదు. అలా అని ఊరుకోరు. డబ్బిచ్చారుగా. ప్రతి కమిటీ వ్యవహారంలోనూ జోక్యం కల్పించుకోవడం, స్వయంగా వస్తున్న కార్యక్రమాలలో పుల్లలు పెట్టడం తప్ప వీళ్ళేమీ సహాయం చేయలేదు. ఇంతదాకా తట్టుకున్నవాళ్ళు, ఈ దెబ్బతో షాక్ తిన్నవాళ్ళుగా ఎవరితో చెప్పకోలేక ఈ అగాధంలో ఎందుకు దిగేం అని విమర్శించుకోలేక, తమ దృక్పథాలకు వ్యతిరేకంగా వస్తున్న పథకాల–న్నింటినీ చూస్తూ చూస్తూ చివరి క్షణంలో ఇరికించలేక తాపత్రయపడేవాళ్ళు – మనలాంటి మూడవరకం సభ్యులు – " అని తన కథ ముగించారు బొంబాయి రావుగారు.

రావుగారి కథంతా విన్నాక మనలోనూ అంటే – చదువుకుని ఐశ్వర్యంతో తులతూగుతున్న సంస్కర్తల్లో కూడా ఇలాంటి ఒకరిద్దరి ప్రభావం చాలానే ఉన్నట్లు కనిపిస్తోంది. తాత్కాలికంగా వీరు మనస్సులకు నొప్పి కలిగించినా ఉద్దేశ్యాలు ఒకరకంగా మంచిగానే వున్నాయి గనుక – వీళ్ళ మాటలు, చేతలు అంతగా పట్టించుకోకుండా, మన సాయిరాంగారు చెప్పినట్టు వీళ్ళ సలహాలను విని దులిపేసుకుని ప్రోగ్రాముల బాగోగులను చూసుకుంటే మన సభలన్నీ దిగ్విజయంగా జరుగుతాయి.

( ఈ వ్యాసంలోని అంశాలు, అభిప్రాయాలు అన్ని రచయిత స్వంతంవి.... సంపాదకులు)

(తెలుగు కళా సమితి న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో రూ. 500/-లు బహుమతి గెలుచుకున్న కథ

# మహాశయా

– వల్లూరు శివప్రసాద్

యాదృచ్ఛికంగా పలుమార్లు తారసపడిన ఒకానొక అపరిచితుడి సమక్షంలోకి అవసరం మనల్ని లాక్కు వెళ్ళటం విచిత్రంగానే అనిపించవచ్చు. కాని నా విషయంలో అలానే జరిగింది. ఏయే సందర్భాలలో అతడు తారసపడిందీ చెప్పిన తర్వాత చివరి కలయిక గురించి చెప్పటం సమంజసం. అతడి గురించి ఇలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందో కూడా అప్పుడే మీకు తెలిసేది.

ఆదివారం. ఉదయం ఆట సినిమా టికెట్ బుకింగ్ దగ్గర క్యూ తొక్కిసలాటగా వుంది. నా ముందు నలుగురైదుగురికి మించి లేరు.

టికెట్ దొరకొచ్చునని ఉప్పొంగుతున్న ఆశ ఒక్కసారిగా బుకింగ్ తలుపు ధడేలుమని మూసుకోవటంతో చల్లారిపోయింది. క్యూ నిరాశగా పలచబడుతున్నది.

"ఆరు పది...ఆరు పది" ఎవరిదో గొంతు చెవి దగ్గర గుసగుసలాడుతున్నట్లనిపించింది.

చూడగానే అర్థమయింది. బ్లాక్‌లో టిక్కట్లు అమ్ముతున్నాడు. నలు



గురూ కొనటానికి సిద్ధమవుతున్నంతలో ఒకతను గభాల్న వాడి చొక్కా కాలరు దొరకబుచ్చుకున్నాడు.

"రేయ్! బ్లాక్ టిక్కట్లమ్ముతావురా! ఎక్కడివి నీకివి. పద నీ సంగతి తేలుస్తా!" అతన్ని బరబరా థియేటర్‌లోపలకు ఈడ్చుకు పోతున్నాడు.

అతని మొండి ధైర్యం నన్నాశ్చర్యపరిచింది. థియేటర్ వాళ్ళకు రౌడీ ముఠాలతో ఇలాంటి విషయాల్లో లాలూచీ లుంటాయన్నది జగమెరిగిన సత్యం.

"ఎవరయ్యా మేనేజర్! వీడికిన్ని టిక్కెట్లు ఎక్కడివి. మీరే అమ్మిస్తున్నారని కేసు పెడతాను" ఆఫీసు ముందు కేకలు పెడుతున్నాడు.

లోపల్నుంచీ మేనేజర్ కాబోలు వచ్చాడు.

"రేయ్! ఎన్నిసార్లు చెప్పినా బుద్ధి

రాదు నీకు" రెండు తగిలించాడు. మేనేజరలా కొట్టడంలో చాతుర్యమే చూపాడో లేక తినేవాడికని అలవాటైనదో ఏమోగాని టికెట్లమ్మే వాడి ముఖంలో బాధ లేదు. కాలరు పట్టుకున్నతని కేసి గుడ్లురిమి చూస్తున్నాడు.

"టిక్కెట్లు అసలు ధరకు తలోటి ఇవ్వు. లేదా పోలీస్ స్టేషన్‌కు ఈడ్చుకు పోతాను, రాస్కెల్!" అరిచాడు అతను.

"ఊ! ఇవ్వతా తలోటీ!" మేనేజర్ గద్దించాడు.

అలా పంపిణీ జరిగిన టిక్కెట్లలో నాకూ ఒకటి దక్కింది. చివరి టిక్కెట్టు అతను తీసుకుని ఆరు రూపాయలు చేతిలో వుంచాడు.

థియేటర్‌లో ఇద్దరం ప్రక్క ప్రక్క సీట్లలో కూర్చున్నాం. నాకు అతనంటే ఎంతో గౌరవం కలిగింది. ఈ రోజుల్లో పది మంది కోసం అంతటి సాహసం, తెగింపు ఎందరు చూపుతారు!

"మీరు చేసింది మంచి పనే! రౌడీ మూక ఒకటై మిమ్మల్ని ఏమన్నా చేస్తే మీకు సాయం ఎవరు నిలబడతారు" అన్నాను విశ్రాంతి సమయంలో.

"ఇలాంటి నీతిమాలిన వెధవల్ని స్పేర్ చెయ్యకూడదండీ! ఆ క్యూలో నాకో, మీకో దక్కాల్సిన టిక్కెట్ వాడు మనకే లాభానికి అమ్మి సొమ్ము చేసుకొంటాడా!" అన్నాడు ఆవేశంగా. సినిమా మొదలైంది.

* * *

బస్ రద్దీగా వుంది. టిక్కెట్లు చక చకా కొడ్తున్నాడు కండక్టర్.

మునిసిపల్ ఆఫీసుకి నేను రెండ్రూపాయలిచ్చాను. రూపాయి పావలా టిక్కెట్లిచ్చి పావలా చిల్లర ఇవ్వలేదు.

నా ప్రక్కతను అదే స్టాప్ అడిగాడు. టిక్కట్టిచ్చాడతను.

"పావలా ఇవ్వలేదు" కంఠం కంగుమంది.

అప్పుడు చూశాను. అతనే అతను. సినిమా హాలు దగ్గర తారసపడిన వ్యక్తి. చిల్లర దిగేటప్పుడు అడిగి తీసుకోమన్నాడు కండక్టర్. దిగాల్సిన స్టేజి దగ్గర పడుతున్నది.

"కండక్టర్ ! పావలా చిల్లర!" గుర్తు చేశాడతను.

"మార్చుకు రావాలండీ!... పదులూ పావలాలూ ఎందరికని ఇవ్వగలను" అన్నాడు చిల్లర లేదన్నట్టు.

"మీ సంచిలో చిల్లర గలగలలాడుతున్నది. అతి తెలివి చూపకండి" కరుగ్గా అన్నాడతను.

కండక్టర్ సంచిలో చేయిపెట్టి తడిమాడు. "మీ దగ్గర పావలా వుందా!" అడిగాడు అర్థరూపాయి తీస్తూ.

"ఇటివ్వండి. వీరికో పావలా ఇవ్వాలి గదా! నేనిస్తాను" అంటూనే కండక్టర్ చేతిలో అర్థరూపాయి గుంజుకున్నాడు.

బస్ ఆగింది. ఇద్దరం దిగాం.

"ఇదిగోండి మీ పావలా! చిల్లర కాజేయటం మరిగారు. డ్యూటీ దిగే సరికి పాతికో పరకో మిగుల్చుకోవాలన్న ఆశ. నీతిలేని కక్కుర్తి మనుషులు" పావలా బిళ్ళ నా చేతికందిస్తూ చకచకా వెళ్ళిపోయాడు.

కాసేపతనితో ముచ్చటిస్తే బాగుండుననిపించిందిగాని అతను హడావిడిగా వెళ్ళిపోయాడు.

ఒక సాయంత్రం ఫ్యాన్సీ షాపులో వస్తువులు కొంటున్నాను.

"ముప్పై ఎనిమిది ఇవ్వండి సార్!" షాపతను ఏదో ప్యాకేజి అందిస్తూ అన్నాడు.

"రూపాయి ఎక్కువెందుకు? ఇన్‌క్లూజివ్ ఆఫ్ ఆల్ టాక్సెస్ అనుంటే" నిలదీస్తున్నాడెవరో.

అప్పుడు చూశానుగదా! ఇంకెవరు! ఈ కాలంలో అన్ని చోట్లా వుండాల్సిన వాడు! అతనే!

"టర్నోవర్ టాక్సు వుంది గదండీ!" అన్నాడు షాపతను తెలివిగా.

"మీ టర్నోవర్ ఎంత! ప్రభుత్వానికి ఎంత చూపిస్తున్నారు. ఎంత టాక్స్ కట్టారు! ఏదో మీ రిపోర్టు ఇలా ఇవ్వండి."

షాపతను కంగుతిన్నాడు. ఇంత ధైర్యంగా అతను నిలదీస్తాడనుకోలేదు. వాదన పెంచటం తన వ్యాపారానికి మంచిది కాదనుకున్నాడేమో! ప్యాకెట్ మీదున్న ధరకే ఇచ్చాడు.

"చూశారు గదండీ! వ్యాపారిగా అతనికొచ్చే మార్జిన్‌తో తృప్తి పడలేదు. నిజాయితీ లేని మనిషి అందినంత అన్యాయంగా దోచుకోవాలనే..." అన్నాడు షాపునుండి బయటకు నడుస్తున్న నాతో.

అప్పటికే అతనంటే నాకెంతో గౌరవం, భక్తి ఏర్పడ్డాయి.

"అంతా మీలా ఆలోచించి ప్రతిఘటిస్తే ఈ దేశం ఎంతో బాగుపడుతుంది" అన్నాను బస్ స్టాప్‌కేసి నడుస్తూ ప్రశంసాపూర్వకంగా.

"భలేవారే! ఈ కుళ్ళు రాజకీయాలు, అవినీతి రాజకీయ నాయకులూ ఇలా వర్థిల్లుతున్నంత కాలం ఈ దేశం బాగుపడదు. లాల్‌బహదూర్ శాస్త్రిలాంటి నిజాయితీ వున్న నాయకుడ్ని అప్పటికీ ఇప్పటికీ ఒక్కడ్ని చూపండి చాలు" ఉద్వేగంగా చెప్పకు పోతున్నాడతను.

అంతలో బస్ వచ్చింది. ఎక్కేడతను. ఆ తర్వాత కొద్ది నెలలు అతను తారసపడ్లేదు. అయినా అతన్ని నేను మర్చిపోలేక పోయాను.

బ్యాంక్ ఋణ సహాయంతో చిన్న ఇల్లొకటి ఏర్పాటు చేసుకోవాలన్న అభిలాషతో ప్లాన్ అప్రూవల్‌కి మునిసిపాలిటీలో దాఖలు చేస్తున్నప్పుడు సదాశివం సిఫారసు లేఖ ఒకటి ఇచ్చాడు.

ఏకాఏకి అది తీసుకుని ప్లాను దాఖలు చేసేందుకు వెళ్ళి చూద్దునుగదా, ఆ సీటులో వున్నది నేనింత దాకా చెప్తున్న ఆదర్శమూర్తే! ఎంతో ఆశ్చర్యం, [illegible]ం కలిగింది. నా ముఖం అ[illegible]మాత్రం జ్ఞాపకం తగిలినట్లు లేదు.

ప్లాన్ దాఖలుపరిచిన తర్వాత కాఫీకి కేంటిన్‌లోకి వచ్చాం.

అతను గతంలో నాకు తారసపడిన సంఘటనలు ఒక్కొక్కటిగా గుర్తుచేసి అతనిపట్ల నాకున్న అభిమానాన్ని వ్యక్తం చేసేందుకు ఉబలాట పడసాగేను.

"సదాశివం ఏం చెప్పేడు" అడిగాడు కాఫీ సిప్‌చేస్తూ.

"అంతా మీరే చూసుకుంటారని చెప్పాడు."

"సరే! ప్లింత్ ఏరియాని బట్టి డెవలప్‌మెంట్ ఛార్జీలు వగైరాలు ఇంతని మున్సిపాలిటీకి అఫిషియల్‌గా చెల్లించాలి. అనఫిషియల్‌గా అడుగుకి మూడు రూపాయలు ఇవ్వాలి."

"అనఫిషియల్ అంటే?" అడిగాను ఆశ్చర్యంగా.

"ఎలాంటి రశీదూ ఇవ్వకుండానే మీరు ఇచ్చింది మా ఆఫీసు వాళ్ళంతలా కాస్త పంచుకునేది" ఈ మాత్రం తెలీదా అన్నట్లు నవ్వేడు.

ఒక్కసారిగా నా కాళ్ళ క్రింద భూమి కంపించినట్లయింది.

ఇరవై ఒకటవ శతాబ్దపు ఆత్యాధునిక మానవుడు నా కళ్ళముందు సాక్షాత్కరించినట్లనిపించింది.

తన చుట్టూ అంతా నీతి, నిజాయితీలేని మనుషులే. ప్రతివాడూ అన్యాయంగా తనను దోచుకోవాలనుకునేవాడే‥ క్రూర మృగాల మధ్య ప్రాణాంతకంగా బ్రతుకుతున్న సాధుజీవి తనొక్కడే!

తనను తాను శోధించుకోలేని హ్రస్వదృష్టి ఈ 21వ శతాబ్దపు అత్యాధునిక అవలక్షణం కాబోలు!




తెలుగు కళాసమితి మ్యాజర్సీ–రాజాలక్ష్మీ ఫౌండేషన్‌వారికి కార్టూన్ పోటీలో బహుమతి పొందిన కార్టూన్

# నీడలు

పార్వతి పొన్నలూరి, Passaic, NJ

'ప్రకాశం! కాఫీ తీసుకో! ఢిల్లీయాత్ర బాగా జరిగిందా? ఆగ్రా కూడా వెళ్లానన్నావు. అన్నీ తీరిగ్గా చూశావా? చిన్నప్పుడు నావళ్ళో పడుకొని తాజ్ మహల్, కుతుబ్ మీనార్ అంటూ కథలు చెప్పించుకొనేవాడివి. ఆ వెన్నెల...తెల్ల గులాబీలా మెరిసే తాజ్ మహల్...' అంటున్న బామ్మను మధ్యలోనే ఆపి 'వెన్నెలా...గిన్నెలా... ఓ తాజ్! తెల్లని రాజహంస...అంటూ కవిత్వం చెప్తే పోలీసులు డిష్యుం..డిష్యుం అంటారే బామ్మా!' అంటూ గన్ చూపించినట్లు య్యాక్షన్ చేశాను. ' ఇదేం విడ్డూరంరా! వెన్నెట్లో తాజ్ మహల్ ని చూడాలి అని నువ్వేగా అన్నావు. మధ్యలో ఈ డిష్యుం, డిష్యుంలు ఏమిటి?'

'బామ్మా! ఆ రోజులు పోయాయి. మీతరం వాళ్ళకే ఆ అందాలు, ఆనందాలు. టెర్రరిష్టులు పెరిగిపోయారు. సెక్యూరిటీ కోసం తాజ్ మహల్ ని సాయంత్రం 7గంటలు కాకముందే మూసేస్తున్నారు' అన్నాను.

'ఊ! బాగానే వుంది. ఏం చేస్తాం. రోజులు మారడం లేదూ!' అంటూ దీర్ఘంతీసింది బామ్మ. వరండాలో ఈజీఛైర్ లో కూర్చుని పశ్చిమాన సూర్యుడ్ని చూస్తున్నాను. నా చిన్నప్పుడు చరిత్ర పాఠం చెప్పే మాష్టారు ఇలా అంటుండేవారు. చాలాకాలం క్రిందట ఇళ్ళకు అసలు తాళాలు వేసే-వారుకారట. రాత్రి ఆరుబయట, ఆకాశం క్రింద, చల్లగాలిలో నక్షత్రాల అందం చూస్తూ హాయిగా నిద్రపోయేవారట. ఇప్పుడలా పడుకుంటే తెల్లవారేసరికి కటకటాలు లెక్కపెడుతూ కూర్చోవాల్సిందే. అందమైన వెన్నెల, స్వచ్ఛమైన గాలి అనుభవించడం ఈ రోజుల్లో చాలా ఖరీదైన విషయాలు.

చిన్నప్పుడు నాన్నగారు అప్పుడప్పుడు విమానాశ్రయానికి తీసుకెళ్ళే-వారు. విమానాలు భూమిమీద దిగడం, ఆకాశంలోకి ఎగరడంచూస్తే ఎంత ఉల్లాసంగా వుండేదో! మరీమరీ ప్రశ్నలు అడిగి నాన్నగార్ని విసిగించేవాడ్ని. ఇప్పుడా వినోదం, విజ్ఞానం నా పిల్లలకు తాను అందించగలడా? ఎప్పుడు, ఎక్కడ బాంబులు పేలుతాయో ఆ భగవంతుడికే తెలియదు. ఎప్పుడయినా పని ఉంటే ఆదివారాలుకూడా ఆఫీసుకు వెళ్తాను. సెక్యూరిటీ గార్డుకు నేను తెలుసు. అతను నాకు తెలుసు. అయినా నాజేబులో తాళంచెవులు లేకపోతే ఇద్దరం ఒకరికొకరం అపరిచితులం. ఉదయం ఆఫీసుకని ఇంట్లో బయలు-దేరితే సిటీ బస్సులో, బజార్లలో జేబులోని మనీపర్స్ పైననే ధ్యాసంతా ఉంచుకోవాలి. అలా కాకపోతే అంత పరధ్యానమయితే ఎలా?అంటూ మన-పర్సు కొట్టేసినవాడే మనల్ని సముదాయిస్తాడు. పోనీ ప్రశాంతతకోసం గుడికి వెళ్తామా! చిత్తం చెప్పులమీద, చేతుల్లో నమస్కారం పోజు. ఇంకెక్కడి ప్రశాంతత, భక్తి?

ఎందుకీ ఇన్ సెక్యూరిటీ ఫీలింగ్! మనల్ని చూసి మనమే భయపడుతూ రోజుల్ని ఎలా సాఫీగా గడప గలుగుతున్నామో అర్థం కాదు.

భూమిపై ప్రతి అణువునీ స్వాధీనంచేసుకొన్న మనిషి చంద్రమండలాన్ని కూడా కొద్దికొద్దిగా సొంతం చేసుకొంటున్నాడు. అంతేకాక ఇతరగ్రహాలమీద దాడిచేయడానికి అనుక్షణం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కాని జన్మభూమిపై గజం మేర స్థలాన్నికూడ ప్రశాంతంగా ఉంచుకోలేకపో-తున్నాడు. హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, అవిశ్వాస తీర్మానాలు – గాలిపీల్చుకోడం, నీరుత్రాగడం వంటివి సహజకృత్యాలైనాయి.

నా చిన్నప్పుడు మా బామ్మ ఒక కథ చెప్తుండేది. కలియుగం ప్రారంభమవుతుందనగా ఒక రాజుగారు ఒక తగాదాను పరిష్కరించవలసి వచ్చిందట. తగాదా ఏమిటంటే ఒక కాపు తన పొలాన్ని భూస్వామికి అమ్మాడు. భూస్వామి ఆ పొలాన్ని దున్నిస్తుండగా లంకెబిందెలు బైటప-డ్డాయి. ఆ లంకెబిందెల్ని భూస్వామి కాపును తీసుకోమన్నాడు. పొలం మీకు అమ్మేశాను కాబట్టి ఆ లంకెబిందెలోని ధనంకూడా మీదే! అని మీకు సంబంధించినవేకాని నావికావు అన్నాడు. నువ్వు పొలం అమ్మావు కాని లంకె బిందెల్ని అమ్మలేదు. కాబట్టి ఆ ధనం నీదే! అని భూస్వామి వాదించాడు. ఇద్దరూ తగాదాను పరిష్కరించుకోలేక రాజుగారి దగ్గరికి వెళ్ళారు. రాజుగారు విషయం అంతావిని తగాదాను అప్పటికి వాయిదావేశారు. ఈసారి వాయిదా రోజు కాపు, భూస్వామి పూర్వం తమ వాదాలకు భిన్నంగా వాదించ-సాగారు. లంకె బిందెలోని ధనం నాదంటేనాదని పోట్లాడుకో సాగారు. రాజుగారికి విషయం అర్థమయింది. కలియుగం ప్రారంభం అయిందని తెలుసుకొన్నాడు. నేను అడవుల్లో తపస్సుచేసుకోవడానికి వెళ్తున్నాను. నా తర్వాత ఈ సింహాసనం అధిష్టించే రాజుగారు మీతగాదాను పరిష్కరిస్తారు. అని ఆ రాజుగారు అడవులకు వెళ్ళిపోయాడు (అట).

ఈ కథలో లంకె బిందెలలోని ధనం చివరకు ఎవరుతీసుకున్నారనే విషయం అలా ఉంచితే, మొదటిసారిగ కాపు, భూస్వామి వాదించుకొన్న వాదనలో చిత్తశుద్ధి తలచుకొంటే, ఇప్పటికి నాకు ఆశ్చర్యం కలుగుతుంటుంది.

తాగే నోరు, పీల్చేగాలి కలుషితంకావచ్చు. అభిమానాలు, ప్రేమలు, ఒకరిపై ఒకరికి ఉండవలసిన నమ్మకం కలుషితం కానక్కర్లేదే! నవ్వులో మల్లెలురాలితే అందం. నమ్మకం జారనక్కర్లేదే!

ఈ రోజుల్లో జంతువులకు, రాక్షసులకు, భూతప్రేత పిశాచాలకు భయపడని నేను, నాలాంటి వాడిని చూసి భయపడుతుంటాను.

ఏదైనా వస్తువు ఎక్కడైనా మర్చిపోతే, లేదా పోగొట్టుకొంటే ఆ వస్తువును యజమానికి తిరిగి అందజేయబడే రోజులువస్తే ఎంతబాగుంటుంది?

ఏ పరిస్థితుల్లోను, నాలాంటిమనిషి నాకు ఏవిధంగాను హానిచేయడు. అనే గ్యారంటీతో మనుషులుపుడితే ఎంత ఆనందం!

ఇంటికి ఎవరైనావస్తే ఎవరదీ! అని వెలుపలి వాళ్ళను (అడిగి) అదేవిధంగా వెనక్కు పంపకుండా తలుపు తెరచి లోపలికి ఆహ్వానించగలిగే ధైర్యం అందరికీ రావాలంటే ఈ పరిస్థితులు ఎంతగా మారాల్సిన అవసరం ఉందోకదా!

మనకు చీకటి అంటే భయం. ఒంటరితనం అంటే భయం. అపరి-చితులు అంటే అంతకంటే భయం.

భయం, కోపం, స్వార్థం, అవకాశవాదం, అనుమానం ఈ లక్షణాలన్నీ జంతుప్రవృత్తులు. మన రూపంమారినా ఈ లక్షణాలు మారడానికి యింకా ఎన్నియుగాలు పడుతుందో! కాని ఈ భయం అనే సహజాతాన్ని (instinct) జంతువులు అనుభవించని విపరీతస్థితిలో మనం అనుభవిస్తున్నాం. ఎందుకంటే ఏ జంతువు తనలాంటి జంతువును చూచిభయపడదు. కాని, నాలాంటి వాడిని చూచి భయపడతాను.

ప్రకృతి సృష్టించని యిరుకుగోడలు, ఇనుపకంచెలు, మన చుట్టు మనం కట్టుకుంటున్నాం. కొన్నిసమయాల్లో మనల్ని మనమే నమ్మము. మననీడ చూసి మనమే భయపడుతుంటాం.

ధైర్యస్థుడు అంటే భయంలేనివాడు అనే డిక్షనరీ అర్థానికి జాగ్రత్త తెలియని అసమర్థుడు అని లౌకికనిర్వచనం వాడుతుంటాం.

నమ్మకాన్ని నిలువునా హత్యచేసి భయం పరిపాలించేరాజ్యంలో మనం-దరం పౌరులం. (నా ఆలోచనలకు తెర పడింది).

'ప్రకాశం! అలా కూర్చున్నావేం? చీకటి పడింది. వీధితలుపులు తీసే-వున్నాయి. ఎవరైనా జొరపడగలరు. అంత పరధ్యానమయితే ఎలా!' అంటున్న బామ్మముఖాన్ని ఆ మసకచీకట్లో చూడలేక తలదించుకొన్నాను.

....ఈ ధోరణికంతం మనకనంతమా? లేక కలియుగాంతమేనా??...కి.ర.

# పెద్ద (చిన్న) మనసు

— శశి, New Jersey

వరండాలో మంచంమీద నడుం వాల్చారు వరలక్ష్మిగారు విసురుకుంటూ. ఏమిటో జూలై నెలలో కూడా వేడిగానే అనిపిస్తుంది, అనుకుంటుంటే నవ్వువచ్చింది. మనిషి ఎంత తొందరగా సుఖానికి అలవాటు పడతాడు అని.

అమెరికానుండి వచ్చి నెల రోజులయింది. అక్కడ వున్నది ఎనిమిది నెలలే అయినా ఈ వేడి వాతావరణం తట్టుకోలేనట్లు అనిపిస్తుంది. తనకే యింత కష్టంగా వుంటే, పాపం అక్కడే పుట్టి పెరిగిన మనుమరాలు, మనుమడు ఎలా తట్టుకునేవాళ్ళో. కాని ఎప్పుడూ ఒళ్ళు కంప్లెయింటు చేయలేదు.

రెండు సంవత్సరాల క్రితం పిల్లలిద్దరూ—మీర, హరి వచ్చి తన దగ్గర మూడునెలలు వున్నారు. We want to spend time with నానమ్మ, and our cousins అంటూ. వున్నన్ని రోజులు వాళ్ళు ఆనందంగా వుండటమే కాక అందరికి ఆనందం పంచియిచ్చారు. యాసతోనైనా చక్కటి తెలుగు మాట్లాడేవాళ్ళు. కళ్ళమ్మట, ముక్కమ్మట నీళ్ళు కారుతున్నా it is OK నానమ్మ అంటూ ఆవకాయ, కూరలతో అన్నం తినేవాళ్ళు. అమ్మ, నాన్న లేకుండా వాళ్ళు ఇద్దరే వస్తున్నారు అన్నప్పుడు ఎంత ఆందోళన చెందిందో. తీరా వాళ్ళు వెళ్ళిపోతున్నప్పుడు అంత బాధగాను అనిపించింది. అందుకే అబ్బాయి ప్రభాకరం రమ్మన్నప్పుడు వెంటనే సరే అంది. కాని తను వెళ్ళిన తరువాత వాళ్ళు అంత ప్రశాంతంగాను, నిశ్చింతంగా వున్నారా?

యిప్పుడు ఆత్మావలోకనం చేసుకుంటుంటే అనిపిస్తుంది ఎప్పుడూ యిండియాలో అమెరికాని పోల్చి విమర్శ చేస్తుంటే వాళ్ళ ముఖాలు చిన్నబోయేవి. వారానికి ఒకసారి మీరెలా వున్నారు, మీ పిల్లలెలా వున్నారు అని ఫోనులు చేసే కోడలు సుజాత ఫ్రెండ్స్‌ను చూచి ఏమిటో యిండియాలో అయితే ఆ గుమ్మంనుండి పలకరించి వెళ్ళేవాళ్ళు వెళ్తే ఈగుమ్మంనుండి పలకరించటానికి యింకోళ్ళు. ఇక్కడ మనుషులకు ముఖంవాచి పోతున్నాము అనేది. అక్కడకూ ప్రతివారం పార్టీలకన్నా చూడవలసిన ప్రదేశాలకి వున్నన్ని రోజులు time అడ్జస్టు చేసుకుంటూ తిప్పనే తిప్పారు. టూర్లకు వెళ్ళినప్పుడు కూడా వాళ్ళకు యాతనగానే వుండేది. ఆ పీట్జాలు, ఫ్రెంచి ఫ్రైలు అవీ వుప్పూ, కారం లేకుండా చప్పగా వున్నాయని తను తినేది కాదు. తన గురించి ప్రత్యేకంగా యింటి నుండి ఏదో ఎకటి పేక్ చేసి తెచ్చేవాళ్ళు. యీవినింగు మీరు ఖాళీయేనా 6'o clock వస్తాము ఏమయినా క్యాసెట్లు వుంటే యిద్దురుగానిఅని కోడలు call చేసి వెళ్తే యిదేం విడ్డూరం phone చేసి time చెప్పకుని ఆ time ప్రకారం వెళ్ళాలా? ఫ్రెండ్సన్న తరువాత job నుండి వస్తూ అలా కార్లో వెళ్ళి రావచ్చు కదా అనుకునేది. కాని యిప్పుడు, అక్కడికి వెళ్ళి వచ్చిందని తనను పలుకరించటానికి (చెప్పా చెయ్యకుండా) వచ్చే జనాలతో తనకంటూ ఒళ్ళు అరగంట లేక విసుగ్గా వుంది. ఏవి సర్దాలన్నా, చేయాలన్నా call చేసి వస్తే బావుణ్ణు, ఈ పని మొదలు పెట్టక పోయేదాన్ని అనిపిస్తుంది మధ్యలో ఆగిపోయిన పనులు చూచి.

'ఏమ్మా! T.V. చూస్తలేరా? మంచి సినిమా వస్తుంది' అంటూ వచ్చింది మంగ. 'ఏమోనే చూడబుద్ధి కావటం లేదు.' అంటూ పక్కకి వత్తిగిలారు. అవును చూస్తే మటుకు ఏం బుర్రకి ఎక్కి చస్తుంది కనుక. సినిమా అనగానే పది పదిహేను మంది చేరుతారు చుట్టు ప్రక్కల వాళ్ళు పిల్లలతో సహా. అక్కడే అన్ని కబుర్లు, పరామర్శలూను. డైలాగు ఒకటి వినిపిస్తే ఒకటి వినిపించదు. లివింగు రూములో quietగా కూచుని చూడ్డానికి అలవాటు పడ్డ తరువాత, యిక్కడ ఎంతమంచి సినిమా కాని చూడబుద్ధి కావటం లేదు. అక్కడ వున్నప్పుడు అది మటుకు మనస్ఫూర్తిగా ఆనందించిందా అదీ కాదు. పాతిక, యిరవై మైళ్ళ దూరంలో వున్న storesకి వెళ్ళి ఫ్రెండ్సును అడిగి తీసుకువచ్చేవాళ్ళా సినిమాలను. వాళ్ళయితే ఫాస్టు ఫార్వార్డులో చూస్తారుట అదే మీరా అంటే time లేక ఫైటింగులు, పాటలు ఫార్వర్డు చేసి రెండు మూడు రోజులకు ఒక సినిమా చూస్తారుట. Work నుండి వచ్చిన తరువాత కూడా తనను ఒంటరిగా వదలలేక అలసిపోయి వచ్చి, కళ్ళు వాలిపోతున్నాఆ తనకు తోడుగా కూర్చునే వాళ్ళు. అంతా చూసిన తరువాత ఏంబాగుంది చెత్త సినిమా యిలాంటివి తెస్తారెందుకు అనేది. వాళ్ళ ముఖాలు చిన్నబోయేవి. మనసులో ఏదీ వుంచుకోదు కనుక సుజాత అక్కడికీ ఒకసారి అంది, 'మాకు మాత్రం ఎలా తెలుస్తుంది అత్తయ్యా మేము అక్కడ చూసి తీసుకురాము కదా కొత్తగా ఏవి వచ్చాయి అంటే అవి తీసుకు వస్తున్నాము.' అని. అయినా వాళ్ళను అని ఏం లాభం, యిక్కడ గొడవలో బుర్రకు ఎక్కక సరిగ్గా తెలిసేది కాదు కాని ఏదో ఒకటి అరా తప్ప యిప్పుడు వచ్చే సినిమాలే అలా తగలడుతున్నాయి. యిలాంటి చిన్న చిన్న వాదనలతో అక్కడ, యిక్కడ అని పోల్చుకుంటూ వున్నన్నాళ్ళు వాళ్ళను ప్రశాంతంగా వుండనీయక టెన్షన్ పెట్టేది.

చిన్న పిల్లలకు వున్నంత అండర్‌స్టాండింగు కూడా తనకు లేకపోయింది. వచ్చిన రెండు మూడు రోజుల్లోనే మీరు ఎలా వుంటే మేము అలా, మీరు ఏం తింటే మేము అది అని చక్కగా అడ్జస్టు అయిపోయారు (వరలక్ష్మిగారికి నవ్వు వచ్చింది. అమ్మా పగలస్తమానూ అలా కిటికీ దగ్గఱ కూర్చుంటే బోరుకొడుతుంది. మధ్యలో T.V. చూస్తుంటే అదే కొంచెం కొంచెం అలవాటు అవుతుంది అంటే అబ్బా ఆ భాష వింటేనే నాకు ఒళ్ళు మంట అది. యిప్పుడు వచ్చిన నాలుగు రోజులకే తనకూ ఆ మాటలు వచ్చేస్తున్నాయి.) పాపం మేలో వాళ్ళు వచ్చే సరికి యిక్కడ పిల్లలందరికి schools open అయిపోయాయి. మరి వాళ్ళకు జూను నుండి సెప్టెంబరు వరకూ శెలవలు. పగలస్తమానూ యిద్దరే వుండే వాళ్ళు యింట్లో. అయినా ఎప్పుడూ బోరు కొట్టింది అనలేదు. ఏదో పజిల్సు చేసుకుంటూనో, డ్రాయింగూ, కలరింగూ చేసుకుంటూ, కొద్దిసేపు తెలుగు నేర్చుకుంటారని తన దగ్గర కూర్చుని అలా ఏదో ఒకటి కల్పించుకుని టైము పాసు చేసేవాళ్ళు. అలా బోరుకొడుతుందనే తను, వాళ్ళు యింకా వుండకుండా మొండిగా వచ్చేసింది. యింకా నయం యిప్పుడయితే గొంతెత్తి పిలిస్తే పలికేంత దూరంలో వున్నారు మనవాళ్ళు. ప్రభాకరం వాళ్ళు వెళ్ళిన మొదట్లో అయితే 40, 50 మైళ్ళు ప్రయాణం చేసి వెళ్తే కాని ఒకరో ఇద్దరో ఫ్రెండ్సుని కలవటానికి వుండేది కాదుట. సంవత్సరానికి ఒకటి, రెండు తెలుగు సినిమాలు వచ్చేవట. యిప్పుడు ములక్కాడ, కరివేపాకు నుండి మల్లెలు, తమలపాకుల వరకూ అన్నీ అందుబాటులో వున్నాయి. మొదట్లో అయితే బీర, దొండ వంటి కూరలు దొరకయం గగనమట. అయినా అలాగే అడ్జస్టు అయి యింత వాళ్ళు అయారు ప్రభాకరం లాంటి వాళ్ళందరూ.

ఏమిటో ఇప్పుడు తలచుకుంటుంటే సిగ్గుగా వుంది. పైపై సౌఖ్యాల గురించి పిల్లల మనసు ఎంత కష్టపెట్టాను. మీరాకి, హరికి వుత్తరం వ్రాయాలి. మళ్ళా యీ శెలవులకి యిక్కడికి రమ్మని, అలా అయితే నేను మళ్ళా మీతో వచ్చి మీరు వుండమన్నన్ని రోజులు వుంటాను అని వుత్తరం వ్రాయడానికి వుపక్రమించారు వరలక్ష్మిగారు.

# నిరాశ

– శ్యామలదేవి దశిక, North Brunswick, NJ

జానకమ్మగారికి ఎక్కడా కాలు నిలవటం లేదు. ఆవిడ మనసు ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నది. విదేశాల్లో ఉన్న ఒక్కగానొక్క కొడుకు కుటుంబంతో సహా త్వరలో ఇండియా రాబోతున్నాడని ఈ రోజే తెలిసింది. కొడుకును చూడబోతున్న సంబరంలో ఆవిడ కాలు, చేయి ఆడటం లేదు. పొద్దుటి నుంచి ఏపని సరిగ్గా చేయలేక పోతున్నారు. ఉదయం జానకమ్మ గారి భర్త రావుగారు భోజనానికి కూర్చుని పచ్చడి కలుపుకుని ముద్ద నోట్లో పెట్టుకోగానే మొహం అదోలా పెట్టారు. జానకమ్మగారు వెంటనే "ఏమిటండి పచ్చడి బాగాలేదా, కారం తక్కువైందా" అని అడిగారు. రావుగారు "జానకీ, కొడుకును చూడబోతున్నానని నీకు అంత సంతోషంగా ఉంటే ఒక గ్లాసెడు పరవాన్నం చేసి ఇస్తే తాగి నేనూ సంతోషిద్దును కదా, పచ్చడిలో ఉప్పుకు బదులు పంచదార వేసి ఇలా నన్ను ఇరకాటంలో పెట్టకపోతే" అంటూ వేళాకోళం ఆడారు.

జానకమ్మ గారికి వయసు 60 దాటినా ముఖం మీద చక్కని చిరునవ్వుతో మనిషి ఎప్పుడు ఉత్సాహంగా ఉంటారు. ఆవిడకు క్రొత్తవిషయాలు తెలుసుకోవడం అన్నా, క్రొత్త మనుష్యుల్ని కలుసుకోవడం అన్నా, క్రొత్త క్రొత్త వంటలు నేర్చుకోవడం అన్నా మహా సరదా. రావుగారు సర్వీసులో ఉన్నప్పుడు ఉద్యోగరిత్యా ఎన్నో ఊళ్ళకు ట్రాన్స్ఫర్లు అవుతుండేవి. ఇలా ట్రాన్స్ఫర్లు వచ్చినప్పుడల్లా భర్త, పిల్లలు విసుక్కుంటూ ఉంటే, జానకమ్మగారు మాత్రం చాలా సంతోషంగా బయలు దేరేవారు. ఏ రాష్ట్రం వెళ్ళినా అక్కడి భాషను, పద్ధతుల్ని ఇట్టే నేర్చేసుకునేవారు. రావుగారు, పిల్లలు ఎక్కడ ఉంటే అక్కడి భాషలో నాలుగుమాటలు ముక్కున పట్టి, దానికి ఇంగ్లీషు జోడించి ఎలాగో నెట్టుకొస్తూ ఉండేవారు. కానీ జానకమ్మ గారు మాత్రం నెల తిరక్కుండానే అక్కడి భాషే కాకుండా, పాలవాడితో ఎలా మాట్లాడాలో, పచారి షాపులో ఎలా మాట్లాడాలో కూడా నేర్చేసుకునేవారు. అందుకే రావుగారు షాపింగుకు వెళ్ళాలన్నా, పిల్లలు సినిమాకు వెళ్ళాలన్నా జానకమ్మ గారిని వెంట పెట్టుకొనేవారు. శని, ఆది వారాలు వస్తే భోజనంలోకి రకరకాల స్పెషల్సు చేసేవారు. జానకమ్మ గారి తెలివితేటల్ని, చురుకుదనాన్ని చూసి రావుగారు "జానకీ, నిన్ను ఐదో తరగతి చదువుతోనే ఆపేయించి మీవాళ్ళు పెద్ద తప్పు చేసారోయి!" అంటూ హాస్య మాడుతూ ఉంటారు.

ప్రస్తుతం జానకమ్మగారి మనసంతా ఇంకా కొద్దిరోజుల్లో రాబోతున్న కొడుకు, కోడలు, ముద్దుల మనవరాలి చుట్టే తిరుగుతోంది. వాళ్ళు ఇక్కడ ఉన్నప్పుడు ఏమేమిచేయాలో అప్పుడే ప్లాన్లు వేసుకోవడం మొదలుపెట్టారు. కొడుకుకు ఇష్టమైనవన్నీ చేసిపెట్టడంతో పాటు, కోడలిదగ్గరనుంచి ఇంగ్లీషు పిండివంటలు నేర్చుకోవాలనుకుంటున్నారు. జానకమ్మగారి కోడలు ఇండియాలో ఉన్నప్పుడు ఇంటికి ఎవరైనా అనుకోకుండా గెస్టులు వస్తే చిటికలో స్వీటు, హాటు సృష్టించేది. అమెరికావెళ్ళి ఇంకెన్ని నేర్చుకుందో ఆ కేకులు, పుడ్డింగులు అవన్నీ ఎలాచేయాలో నేర్చుకోవాలి కోడలి దగ్గరనుంచి అని జానకమ్మగారు చాలా ఆతృత పడుతున్నారు. ఇంక మనుమరాలు సరేసరి! చిట్టితల్లి ఇక్కడ ఉన్నప్పుడు ఎన్నికబుర్లు చెప్పేదో. మూడేళ్ళ వయసుకే అటు నర్సరీస్కూల్లో నేర్చుకున్న ఇంగ్లీషు పాటలు, పద్యాలు, ఇటు ఇంట్లో జానకమ్మగారు నేర్పిన బుల్లిపద్యాలు, చిన్నిచిన్ని శ్లోకాలు, పాటలు ముద్దొచ్చేటట్లు చెప్పేది. మరి ఇప్పుడు అమెరికా దేశంలో పెరుగుతూ ఎన్ని కొత్తపద్యాలు, పాటలు ఇంకెన్ని భాషల్లో వినిపిస్తుందో, అవన్నీ వినటానికి జానకమ్మగారి మనసు ఉవ్విళ్ళూరుతున్నది.

ఎదురుచూసినంతసేపు పట్టలేదు. జానకమ్మగారి కొడుకు కుటుంబంతోసహా రావడం తిరిగి అమెరికా వెళ్ళిపోవడం అంతాజరిగిపోయింది. ఆవిడ వాళ్ళు రాకముందు అనుకున్నవాటిలో ఒక్కటీ జరగలేదు. జానకమ్మగారికి పిల్లల్ని చూసానన్న సంతృప్తి, వాళ్ళు ఉన్నన్ని రోజులు సరదాగా గడిచాయన్న ఆనందం కలిగినా ఎక్కడో మారుమూల ఆవిడ మనసులో వెలితిగానేఉంది. కొడుకుకు ఇష్టమని జానకమ్మగారు బోలెడు రకాలు చేసారు. అన్నీ కొద్దిగా రుచిచూసి వదిలేసాడే తప్ప పూర్వంలా ఇష్టంగా తినలేదు. జానకమ్మగారు చూసిచూసి "ఇదేమిటిరా ఇవన్నీ నీకు ఇష్టమని చేసాను" అంటే ఇందులో నూనె ఎక్కువ, ఇందులో ఉప్పు, కారం వంటికి మంచిది కాదు, దీంట్లో ఫాట్ కంటెన్ట్ ఎక్కువ వుంటుంది, దీన్నే కొలెస్ట్రాల్ అంటారు అంటూ ఏమిటేమిటో చెప్పాడు.

ఒకరోజు కొడుకు కాస్త తీరుబడిగా ఉండటంచూసి మిసెస్ అగర్వాలా ఇంటికి తీసుకువెళ్ళారు జానకమ్మగారు. జానకమ్మగారువాళ్ళు ఢిల్లీలో ఉన్నప్పుడు పక్కింట్లో ఉంటున్న అగర్వాలా కుటుంబం ఎంతో స్నేహంగా ఉండేవారు.జానకమ్మగారి కొడుకు వాళ్ళ అబ్బాయిలతో ఎక్కువ భాగం వాళ్ళింట్లోనే గడిపేవాడు.ఎప్పుడైనా అకస్మాత్తుగా పెళ్ళిళ్ళని, పేరంటాలని ప్రమాణాలు చేయాల్సివచ్చినప్పుడల్లా కొడుకు చదువు పాడవకుండా మిసెస్ అగర్వాలా మీ అబ్బాయిని మేము చూసుకుంటాం, ఏం భయం లేదు వెళ్ళిరండి అంటూ పంపించేవారు. జానకమ్మగారి కొడుకును చూసి ఆవిడ బోలెడు సంబరపడిపోయి గలగలా మాట్లాడుతుంటే జానకమ్మగారి కొడుకు బిక్కమొహం వేసుకొని తల్లివైపు చూడ్డం మొదలుపెట్టాడు.జానకమ్మగారు నీకు హిందీ సుబ్బరంగా వచ్చుగదురా అంటే ఇప్పుడు అంతా మర్చిపోయాను పొమ్మన్నాడు.

కోడలు వచ్చినప్పటినించి షాపింగని, అదని, ఇదని ఎప్పుడూ హడావిడిగానే ఉంది. జానకమ్మగారు ఇంక చివరకు ఒకరోజు కోడల్ని అడిగేసారు అక్కడ కేకులు, పిండివంటలు ఎలా చేస్తారో ఒకటి, రెండు చూపించమని. జానకమ్మగారి కోడలు "అవన్నీ నాకు రావు అత్తయ్యగారు, ఇలాంటివన్నీ అక్కడ షాపుల్లో చాలా చౌకగా అమ్ముతారు ఎప్పుడు కావాలంటే అప్పుడు కొనుక్కోవచ్చు, పైగా ఇవి వంటికి మంచిది కాదని మీ అబ్బాయి తినడం తగ్గించేసారు అందుకే మన స్వీట్లు కూడా చెయ్యడం మానేసాను" అంది. ఇంక ముద్దుల మనవరాలు సరేసరి, చిన్నప్పుడు జానకమ్మగారి వడిలోనుంచి దిగేదికాదు. ఇప్పుడు దగ్గరకు రమ్మని ఎంతపిలిచినా రాలేదు. మనవరాలిని మాలిమి చేసుకునేటప్పటికి తాతలు దిగొచ్చారు. కాస్త అలవాటు పడే టైముకు వాళ్ళు వెళ్ళేపోయారు. మాట్లాడిన కాసేపు ఆ ఇంగ్లీషులోనే ఏదో గొణిగింది. జానకమ్మగారు "ఇదేమిటిరా ఇక్కడ ఉన్నప్పుడు చక్కగా తెలుగు కూడా మాట్లాడేదికదురా" అంటే దానికి వాళ్ళ అబ్బాయి అక్కడ పిల్లలు అందరూ అంతేనమ్మా, అమెరికాలో పెరిగేవాళ్ళకు తెలుగుతో పనేముంది అంటూ సమర్ధించాడు.

చాలా విషయాల్లో సరేలే అని సరిపెట్టుకొని అర్ధం చేసుకొన్నారు. కానీ, ఒక విషయం మాత్రం జానకమ్మగారిని బుర్ర ఎంత బద్దలు కొట్టుకున్నా అర్ధం కాలేదు. ఇండియాలో పుట్టి పెరిగి మూడు భాషలు మాట్లాడగలిగే కొడుకు ఇంకా పై చదువులకోసం అమెరికా వెళ్ళి ఇప్పుడు రెండే భాషలు మాట్లాడుతున్నాడు ఇండియాలో పుట్టి రెండు భాషలు మాట్లాడగలిగిన మనవరాలు అమెరికాలో పెరుగుతూ ఇప్పుడు ఒక్క భాషే మాట్లాడుతోంది. మరి ఐదోతరగతితో ఆపేసి ఏ దేశము వెళ్ళకుండా ఐదు భాషలు అవలీలగా మాట్లాడగలిగిన జానకమ్మగారికి ఈ కీలకం ఏమిటో ఎంత ఆలోచించినా అంతుపట్టలేదు. ఉన్న దేశంలోనే ఇక్కడా, అక్కడా తిరిగి ఎన్నో నేర్చుమని, దేశం వదిలి మరో గొప్ప దేశం వెళ్ళి వచ్చిన కొడుకు కుటుంబం దగ్గరనుంచి ఇంకా ఎన్నో నేర్చుకోవచ్చుని అనుకున్న జానకమ్మగారికి మిగిలింది (గొప్ప) నిరాశే అయింది పాపం! ******

# కిష్కింధలో రజితోత్సవం

విజయశ్రీ

అంగదుడు రాజ్యానికి వచ్చి పాతిక సంవత్సరాలయింది. రజితోత్సవం జరుపుకుంటే బాగుంటుందని కోరిక కలిగింది. కిష్కింధపురవాసుల జీవితంలో ఎన్నో మంచి మార్పులు రావటానికి తను స్వయంగా రాజ్యవ్యవహారాలు నడుపుతూ అందరి మన్ననలకి పాత్రుడయినాడు. శ్రీరామచంద్రుని సహాయంతో వాలిని తొలగించి కిష్కింధను పదిహేను సంవత్సరాలు పరిపాలించిన తర్వాత సుగ్రీవుడు రాజ్యాధికార బాధ్యతలనుంచి తప్పుకొని తన అన్నకొడుకయిన అంగదునికి పట్టాభిషేకం చేశాడు. ఆనాటినుంచి అంగదుడు ధర్మపరిపాలన సాగించి కిష్కింధపురవాసులకి సకల సౌకర్యాలు కలిగేటట్లు చేశాడు. శ్రీరామచంద్రుని సామ్రాజ్యంలో కిష్కింధకి మాణిక్యరాష్ట్రం అని పేరు వచ్చేటట్లు పరిపాలించాడు.

అంగదుని పరిపాలనలో కిష్కింధలో అందరూ సమానులే. భల్లూకాలు, గోలాంగులు, సుందరకపులు (అంటే దేవతలు, గంధర్వుల తో వానరసంపర్కంవల్ల జన్మించిన లేతవర్ణజాతి ), నరకపులు, మర్కటములు, దస్యకపులు – అనే వివిధ జాతుల వానరులు ఉన్నారు. రామరావణయుద్ధం అయింతర్వాత చాలమంది దానవ యువతులు వీరులయిన వానరులను వరించి వారితో కిష్కింధకు వచ్చి స్థిరపడపోయారు. ఆ మిశ్రమ దాంపత్య ఫలితంగా పుట్టిన వారిని దస్యకపులు అంటారు మిగిలిన వాళ్ళంతా. వీరు స్థూలకాయులు. పరాక్రమ వంతులు. వఇటువంటి తేడాలు గుర్తించడం వాలి మరణంతోటే సమసించి పోయాయన వచ్చును. దీనికి కారణం సుగ్రీవుని ఉదారస్వభావమే అనాలి. సుగ్రీవుని సమతాదృష్టినే అంగదుడు తన పరిపాలనలో ధృడపరిచాడు. రామరాజ్యంలో కూడాలేని ప్రజాస్వామ్యాన్ని అంగదుడు అమలులో పెట్టాడంటే అతిశయోక్తి లేదు.

మధువనంలో పర్ణశాలకట్టుకుని నిరంతర దైవచింతతో కాలంగడుపుకుంటున్న తన పినతండ్రి సుగ్రీవునితో ముందు సంప్రదించాడు. ఆయన అంగీకారం సంపాదించాడు. తన తల్లి తార సుగ్రీవునితోనే ఉంటోంది. ఆమె సమ్మతికూడా తీసుకున్నాడు. తార వానర స్త్రీల జీవితంలో తీసుకు వచ్చిన మార్పులు యింకా వానరసంఘం పూర్తిగా జీర్ణించుకోలేదు. ఆమె స్వాతంత్రాభిలాష, చురుకుదనం, పట్టుదల గురించి కిష్కింధలోనే కాదు అయోధ్యలోకూడా చెప్పుకుంటారు. రజితోత్సవ సమయంలో స్త్రీలకు ముఖ్యపాత్ర ఉంటుందని అంగదుడు మాట యిచ్చింతర్వాతనే తన సమ్మతి యిచ్చింది.

రామరావణయుద్ధంలో వానర సైన్యాలకు అధ్యక్షతవహించిన మహాసేనాని నీలుడితోసంప్రదించాడు. అతడు సుముఖుడే. భల్లూక కుటుంబాలన్నిటికి పెద్ద అయిన జాంబవంతుడు మొదటలోనే సరే నన్నాడు. గోలాంగుల (తెల్లటి నోరుతో చక్కని ముఖవర్చస్సుతో ఆకర్షణీయులైన వానరజాతి) ప్రముఖ నాయకుడు శతవాలి చాలా ఉత్సాహంతో అంగదుణ్ణి ప్రోత్సహించాడు. విశ్వకర్మకు సాటి అయిన నలుడు ( సముద్రంపై వారధి కట్టిన నలుడే) అంగదుడికి కావలసిన సహాయంచేస్తానని మాట యిచ్చాడు.

ఇక మిగిలినది అంజనేయులు. వారితో సంప్రదించటానికి కుదరలేదు. ఆయన శ్రీరామ పట్టాభిషేకం నాటినుంచి అయోధ్యలోనే ఉండిపోయారు. ఇంతమంది పెద్దలు ఆశీర్వదించి సమ్మతించిన కార్యాన్ని ఆంజనేయులు కాదనరు అనే ధైర్యంతో అంగదుడు రజితోత్సవ సన్నాహాలు ప్రారంభించాడు. అతను చేసిన మొదటి పని రజితోత్సవ కార్యక్రమాలన్ని అజమాయిషి చెయ్యటానికి ప్రధాన పర్యవేక్షకుణ్ని నియమించటం. చాలా ఆలోచించి భల్లూకజాతిలో పేరుప్రతిష్టలు సంపాదించుకున్న ధుమ్రకేతువుని నియమించాడు. జాంబవంతుడు ఈ సంగతి విని చాలా సంతోషించాడు. మహోత్సవం చాలా పెద్ద ఎత్తున జరపాలని, బాధ్యతలు చాలా ఉంటాయని హెచ్చరిస్తూ ధుమ్రకేతువుకి సర్వాధికారాలు యిచ్చాడు.

ధుమ్రకేతువు ప్రజాస్వామ్యవాది. తనకి సర్వాధికారం సంక్రమించినా అందరినీ సంప్రదించి వీలయినంతవరకూ చాలామందికి నచ్చే పద్ధతిలో ఉత్సవాలు జరపాలని నిర్ణయించుకున్నాడు. ఉత్సాహవంతులు యువకులయిన వారిని పదిమందిని పిలిచి వారిని తనకి సహాయపడవలసిందని కోరుతూ ఒక పర్యవేక్షక సంఘం నియమించాడు.

నలుని కుమారుడు కునాలుడుకూడా ఈ సంఘంలో సభ్యుడు కావటంతో నలుడుకూడా చాలా ఉత్సాహంతో రజితోత్సవ నగర నిర్మాణానికి పూనుకున్నాడు. ఋష్యమూక పర్వతం నుంచి ప్రశ్రవణపర్వతం వరకూ మహావృక్షాలు నాటించి వాటిపై సకల సదుపాయాలతో వసతి గృహాలు నిర్మించటానికి తను బాధ్యత వహించాడు.

ఈ మహోత్సవాలన్నీ మహేంద్రపర్వత ఛాయలలో ప్రతేకంగా నిర్మించిన ఉద్యానవనంలో జరగాలని అంగదుడే నిర్ణయించాడు. మహోత్సవంగురించి ఆంజనేయునికి ప్రత్యేకంగా కబురు పంపే లోపుగానే తెలిసిపోయింది. కిష్కింధలో జరిగిన ప్రతివిషయం ఎప్పటికప్పుడు ఆయనకి తెలుస్తూనే ఉంది. రామరాజ్యంలో వానరుల సహాయంతో ఏర్పాటుచేయబడిన వార్తాసేకరణ పథకం వల్ల దేశంలో ఏమూల ఏంజరిగినా ఎప్పటికప్పుడు అందరికీ (ముఖ్యంగా ప్రధాన వ్యవహార కర్తలకి) తెలిసి పోతుంది. ఆంజనేయునికి కొంచం మనస్సు చివుక్కుమంది. ఒకటి రెండు రోజులు ఈ విషయంగురించి పట్టించుకోలేదు. నిరంతర రామనామస్మరణతో కాలంగడుపుతున్న హనుమంతుడు ఈ చిన్నవిషయాలనుంచి మనస్సు మళ్లించుకోవాలని నిర్ణయించుకున్నాడు. పైగా కిష్కింధలో ఏదో చిన్న సంతర్పణ జరుగుతూంటే తన కెందుకి ఆసక్తి. రోజు రోజుకి కొత్త విషయాలతో సమాచారాలు వస్తున్నాయి. సన్నాహాలు పెద్దపెట్టున జరుగుతున్నాయని తెలియటంతోటే ఆంజనేయుని అహంకారానికి కొంచం కలవరంకలిగింది.

ఆంజనేయుడు దేవాంశ సంభూతుడు. వాయుదేవుని అనుగ్రహంవల్ల జన్మించిన కారణ జన్ముడు. దేవతలు, గంధర్వులు వానరులతో కూడటంవల్ల జన్మించిన వానరులందరిని సుందర కపులు అంటారు. వీరందరికి యితరులకి లేని ప్రత్యేక శక్తులున్నాయి. మంచి శరీర సౌష్టవం కలవారు. కిష్కింధలో వీరందరికి ప్రత్యేక గౌరవంతోపాటు ప్రత్యేక వసతులు, సౌకర్యాలు ఉన్నాయి. అందుకనే చాలమంది యితరజాతి వానరులకి వీరంటే అసూయ, ఈర్ష్యలు. రామ రావణ యుద్ధం అయిన తర్వాత మిగత జాతుల పలుకుబడి కూడా కొంచం పెరిగింది. యుద్ధ సమయంలో అన్ని జాతులవారు వీర కృత్యాలు చేసి సరిసమాను లనిపించుకున్నారు కదా.

కాని సుందర కపులలో మట్టుకు ఉన్నతభావం తగ్గలేదు. హెచ్చు తగ్గులు తీసివెయ్యటానికి సుగ్రీవుడు, అంగదుడు అమలు పెట్టిన పద్ధతులంటే వీరికి పూర్తిగా నచ్చలేదు. హనుమంతునికే నచ్చలేదు. అయినా ఆయన కిష్కింధలో లేడుగా. చిన్నప్పటినుంచి ఆయనకి ఏదికావాలంటే అది

సాధించుకు తెచ్చుకోవటం అలవాటు. తల్లి అంజని దేవి తండ్రి వాయుదేవుడు ఉగ్గుపాలతో పోసిన అహంకారమది. మహా శక్తి సంపన్నుడు. సీతారాముల సహవాసం దొరకకపోతే అతని అహంకారానికి అడ్డుకట్టలుండేవి కావేమో.

తనజాతి సుందరకపులలో ఒకణ్ని ప్రధానపర్యవేక్షకుణ్నిగా వెయ్యనందుకు అంగదుడిమీద కోపం వచ్చింది. వెంటనే కబురు పంపిచాడు, ''రజితోత్సవం సక్రమంగా జరగాలంటే అశ్వనీదేవసంభూతులు మైందుడు, ద్వివిధుడు - వీరిద్దరినీకూడా పర్యవేక్షకులుగా నియమించు'' అంటూ అంగదుడికి. అసలే అంగదుడుకి హనుమంతులవారికి ముందుగా కబురు పంపలేదే అని భయంభయంగా ఉంది. ఈ కబురు రావటంతో మనస్సు కొంచం కలవరపడింది. వెంటనే ధుమ్రకేతువుని పిలిచి జరిగిన విషయంచెప్పి అర్థించాడు. ధుమ్రకేతువు విశాల హృదయుడు. సుందర కపులంటే చాలా గౌరవం కలవాడు. అశ్వనీ కుమారులంటే మరింత గౌరవం. తనకి అభ్యంతరం లేదన్నాడు. మైందుడు, ద్వివిధుడు సహాయ ప్రధాన పర్యవేక్షకులుగా నియమించ బడ్డారు.

సహృదయతతో అందరు పనులు ప్రారంభించారు. నలుడు, కునాలుడు - తండ్రి కొడుకుల జట్టు - మహేంద్ర పర్వత ఛాయలలో రజితోత్సవ సుందరోద్యానవనం నిర్మిస్తున్నారు. దేశం నలుమూలలకి బలశాలులయిన వానరులని, భల్లూకాలని పంపించి రకరకాల వృక్షాలని తెప్పించి నాటించారు. నందనోద్యానవనం దీని చిటికిన వేలుతో కూడా సరితూగదని వార్త ప్రపంచం అంతటా వ్యాపించిపోయింది. దేవతలుకూడా వచ్చి చూసి వెడుతున్నారు.

సుగ్రీవునితో నివసిస్తున్న తార తనకుమారుడు అంగదుని కార్యదీక్షకి ఎంతో గర్వపడింది. తనుకూడా వెళ్ళి సహాయంచెయ్యాలని కుతూహల పడింది. వెంటనే సుగ్రీవుని అనుమతి అడిగింది. సుగ్రీవునికి కూడా అంగదుడంటే చాలా యిష్టం. కాదనలేదు. వెంటనే కిష్కింధకి వెళ్ళి అంగదునితో తన సహకారం తీసుకోమని అడిగింది. తల్లిని కాదంటాడా. ఉత్సాహంతో ఉప్పొంగిపోయాడు. ఆమెనుకూడా సహాయ ప్రధాన పర్యవేక్షకత్వానికి నియమించాడు. మరు క్షణంలో ఈవార్త హనుమంతుని చెవిని జేరింది.

తార పై హనుమంతునికి చాలా గౌరవం. చిన్నతనం నుంచి తన తల్లిలా తనని చూసింది. తార అసాధారణమైన వ్యక్తి. స్త్రీస్వాతంత్రం ఆమె జీవితాశయం. ఆ విషయంలో హనుమంతునికి నచ్చలేదు. స్త్రీ మాతృదేవత, మాతృదేవతగానే ఉండాలి ఈ లోకం సరిగ్గా నడవాలంటే - అని అతని ఉద్దేశ్యం. సీతా మహలక్ష్మి తనకి మరొక తల్లి. అందరూ సీత లాగే భర్త అడుగు జాడలలోనే ఉండాలి. వానర సంఘంలో తార ప్రవేశ పెడుతున్న కొత్త పద్ధతులంటే హనుమంతునికి భయం, అనుమానం.

రజితోత్సవాలకి ఆహ్వానాలు వెడుతున్నాయి దేశదేశాలకు. అయోధ్యానగర వాసులందరికీ ప్రత్యేక ఆహ్వానాలు వచ్చాయి. శ్రీరామచంద్రుడు ఒకరోజున హనుమంతునితో మాటవరుసకి అడిగారు, ''కిష్కింధకి వెడుతున్నావయ్యా'' అని.

''నా సీతారాముల సన్నిధి వదలి వెళ్ళడం ఎలా? మనసు చిక్కటంలేదు రామయ్య ప్రభూ'' అన్నాడు. '' అదేమిటోయ్, నీ వాళ్ళందరిని చూసి నట్లుంటుంది ఓ సారి వెళ్ళిరా. పైగా నువ్వంటే అక్కడి వ్యాందరికీ చాల గౌరవం. నిన్ను చూసి సంతోషిస్తారు,'' అన్నారు రామచంద్రులు.

ఈ సంభాషణ జరిగిన కొన్ని రోజుల వరకూ హనుమంతుని మనస్సు మామూలుగానే రామనామస్మరణలో నిమగ్నమయి ఉంది. ఒక రోజున రాములవారి మాట ఒకటి జ్ఞాపకం వచ్చింది. కిష్కింధలో అందరికి తన మీద గౌరవం అని కదా అన్నారు. అలా ఆయన ఎందుకన్నారు? అని ఆలోచించ సాగాడు. నిజానికి కిష్కింధా పురవాసులకి తను జ్ఞాపకం ఉన్నానో లేదో అని కూడా అనుమానం వచ్చింది. ఇన్ని సంవత్సరాలనుంచి తను అయోధ్యలో ఉంటున్నాడుగదా. తనపై కుశల ప్రశ్నలు వేస్తూ ఒక్కరైనా ఎప్పుడయినా కబురు చేశారా? లేదే. మరి వాళ్ళకి తనపై గౌరవం ఏమిటి? మనస్సు మథన పడింది. రజితోత్సవ సమయంలో వచ్చి సహాయం చెయ్యమనయినా అడగలేదు అంగదుడు. పైగా ఆలస్యంగా కూడా కబురు పంపాడు. తన వాళ్ళనుకున్న మైందుడు, ద్వివిధుడు కూడా తనతో ఏమీ సంప్రదించటంలేదు. ఒక్క సారి ఉన్నట్టుండి అతని అహంకారం దెబ్బతింది. మనస్సు పరి పరి విధాల పోయింది.

ఒక రోజు రఘుకులప్రార్థనామందిరంలో ఇక్ష్వాకుల ప్రతిమలని పరిశీలిస్తూ నిలబడి ఉండగా సీతాదేవి కంఠం వినిపించింది, ''హనుమంతా, ఏమిటయ్యా అలా దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?'', అని.

వెనక్కి తిరిగి చూశాడు. ''ఏమీ లేదు తల్లీ. కిష్కింధకి రజితోత్సవాలకి వెళ్ళిరమ్మని రామచంద్రులు సూచించారు. ఆలోచిస్తున్నాను ఏం చేద్దామా అని.''

''అదేమిటోయి. వెళ్ళిరా. దొరికితే ఒక దేవాంశ సంభూతురాలయిన సుందరమైన కపికన్యకను పెళ్ళిచేసుకు రావయ్యా. నీకు సహధర్మచారిణిగా ఉంటుంది. నీకీ ఏకాంతక్షణాలు ఉండవు.'

''మీసాలు పెరిగిన మావయ్య అనో తాతయ్య అనో పిలుస్తారు నన్ను చూచిన వారెవరైనా'' అంటూ చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు హనుమంతుడు.

చిన్న బోయిన అహంకారంతో మళ్ళీ రఘుమహారాజ విగ్రహం వైపు తిరిగాడు. కిష్కింధలో ప్రజలకి తను జ్ఞాపకం ఉన్నదీ లేనిదీ, తనపై గౌరవం ఉన్నదీ లేనిదీ తెలుసుకునే మార్గం మెదడులో మెరిసింది.

* * * *

కిష్కింధలో పర్యవేక్షక సంఘం రజితోద్యానవనంలో సువర్ణవేదిక పై సమావేశమయింది. నలుడు, కునాలుడు తాము నిర్మించిన ప్రత్యేక సదుపాయాలన్నీ సంఘసభ్యులకి వివరంగా చూపించారు. అందరి సమ్మతిని సంతోషంతో స్వీకరించారు. అంగదుడు కూడా సంఘసమావేశంలో పాల్గొనటానికి వచ్చాడు. ధుమ్రకేతువు అందరి పనులని సమీక్షించి మెచ్చుకున్నాడు. మైందుడు వెంటనే తన చెయ్యి ఎత్తి సంజ్ఞచేశాడు. అది గమనించిన ధుమ్రకేతువు, ''ఏమిటి మైందా, ఏమిటి విశేషం?'' అన్నాడు.

''ఇంతకష్ట పడి పనిచేస్తున్నాము మనం సాధించిన కార్యాలు వాటి ఫలితాలు శాశ్వతంగా జ్ఞాపకం ఉంచుకోవటానికి. అంగదుడి పరిపాలనలోనే కాదు అంతకు పూర్వం కూడా మనం విశిష్టమైన ఘనకార్యాలు చేశాం. అవి కూడా జ్ఞప్తికి తెచ్చుకోవటం మన కర్తవ్యం అని నా అభిప్రాయం. ముఖ్యంగా నామనస్సులో ఉన్నదేమిటంటే మన వానర సమాజపు ఉనికిని ప్రపంచదృష్టిలోకి ప్రప్రథమంగా తీసుకువచ్చిన శ్రీ ఆంజనేయులవారి ఘనతను గుర్తించటానికి ఏదయినా చేస్తే బాగుంటుందని.''

"ఏమిటి నీ ఉద్దేశ్యం? నీ మనస్సులో ఏముందో పూర్తిగా చెప్పు." అంది తార అతని కళ్ళలోకి తిన్నగా చూస్తూ.

"మనలో ఈ మధ్యన కొత్తగా శిల్పకళలో ప్రావీణ్యత సాధించిన వారున్నారు. అయోధ్యానగరంలో నేర్చుకుని వచ్చారు. రామరాజ్యపు శిల్పులతో సరితూగగలవారు ఈ శిల్పులు. వారి చేత శ్రీ ఆంజనేయులవారి నిలువెత్తు విగ్రహం ఒకటి చేయించి మహేంద్ర పర్వతంపై ఆవిష్కరిస్తే బాగుంటుందని నా అభిప్రాయం."అన్నాడు మైందుడు. వెంటనే ద్వివిదుడు మెచ్చుకున్నాడు ఈ అభిప్రాయాన్ని. మిగతా సభ్యులందరికి ఏమనాలో తెలియలేదు. కొంచంసేపు నిశ్శబం. చివరికి ధుమ్రకేతువు పలికాడు. "హనుమంతులవారిపై మనందరికి మమకారమే. మనవానరులలో ఘనకార్యాలు చేసిన మహామహులు ఇంకాచాలా మంది ఉన్నారు. వారందరూ ఏమయినా అనుకోవచ్చు ..... ". ఇంకా మిగిలిన వారందరూ ఒకరి తర్వాత ఒకళ్ళు ధైర్యంగా మాట్లాడడం మొదలు పెట్టారు.

* * *

హనుమంతుని విగ్రహం మీద చర్చలు అనేకం జరిగాయి. ఈ అవకాశం చూసుకుని దస్యకపులు విభీషణుని విగ్రహంకూడా పెట్టడం మంచిదని ప్రతిపాదన చేశారు. గోలాంగుల ప్రతినిధి శతవాలి కొడుకు ఉల్కాముఖుడు ససేమిరా వీలు లేదన్నాడు. అసలు కిష్కింధలో ఈ సంకరజాతి దస్యకపులకి చోటివ్వడమే మంచిది కాదన్నాడు. అగ్ని సంభూతుడు నలుని కుమారుడు కునాలునకి ఈ వాదనలు చికాకు కలిగించి ఒకసారి లేచి వెళ్ళిపోయాడు, "నేను చేస్తాన్న పని చేస్తాను, ఈ జాతి కలహాలతో నాకు సంబంధం లేదు" అంటూ. పర్యవేక్షకసంఘం చాలాసార్లు కలుసుకుంది. ఏ నిర్ణయానికి రాలేక పోయింది. తార తన ఉదార స్వభావంతో చివరికి అందరికి విన్నపం చేసుకుంది. " అనవసరమైన చర్చలలో పడి, ఒక జాతిపై మరొకజాతివాళ్ళు చెడుమాటలు పలుకుతూ మనలో ఉన్న ఐకమత్యానికి ద్రోహం చేసుకుంటున్నాం. జాతి విభేదాలు మనం తెచ్చి పెట్టుకున్నవి. ఈ అభిప్రాయాలని మన మనస్సుల్లో పెరిగి ధృడంగా నాటుకోనివ్వడం మన తప్పు. మనలో ఎవరూ ఎవరికీ తీసిపోరు. సంబరాలు చేసుకుంటూ ముచ్చటలు అనుభవిస్తూ రజితోత్సవం జరుపుకోవలసిన వాళ్ళం ఇలా అంతఃకలహాలలో మునిగిపోవటం మంచిది కాదు."

ధుమ్రకేతువు "మనందరం కలసి సుగ్రీవులవారి దగిర్గకి వెళ్లి సలహా అడుగుదాం" అన్నాడు.

* * *

రజితోత్సవాలకి ఆంజనేయులవారు రాలేదు. "బతికున్నవారి విగ్రహాలు పెట్టుకోవటం ఆనవాయితీ కాదు. అయోధ్యలోకూడా స్వర్గస్థులైన వారి విగ్రహాలే చూశాము. కావలస్తే మనం మా అన్న వాలి విగ్రహం ప్రతిష్టించుకోవచ్చు. ఆయన బహు పరాక్రమశాలి. అటువంటి పరాక్రమం యింతవరకూ మనలో ఎవరికీ లేదు" అని సుగ్రీవుడు ఇచ్చిన సలహా పాటించి మహేంద్ర పర్వతంపై వాలి విగ్రహం చేయించి రజితోత్సవ సమయంలో అంగదుడు ప్రతిష్టించాడు.

* * *

ఆంజనేయులు చిరంజీవి. అతని భక్తి, శ్రద్ధలకి విజ్ఞానానికి మెచ్చుకుని ప్రతి వాడలోనూ ఆయన విగ్రహం వెలుస్తుందని, చిన్న పెద్ద అందరికి ధైర్యసాహసాలు యివ్వగలిగే చైతన్యంతో సర్వదా ప్రకాశిస్తుందని శ్రీరామచంద్రులు తన నిర్యాణ సమయంలో ఆంజనేయుడికి వరం యిచ్చారు.

## ప్రేమికుడు - పండుగ

అందాలు, ఆనందాల ప్రతీకలే పండుగలు
ప్రకృతి పూజ, నిబిడీకృత సత్యమే, పండుగలు
నా చెలి నవ్వుల పూలమతాబులే నాకు పండుగలు
నా చెలి కనులకాంతులే నాకు చిరువెలుగుల దీపకళికలు
నీవే ప్రకృతి, నేనే నీ పూజారిని, నాకేల వేరే పండుగలు!

(వివరణ: సంవత్సరంలో ఒక్కసారి వెల్లువలా వచ్చిపోయే పండుగకంటే నిత్యనూతనంగా వుండే చెలి, చిరునవ్వులలో నిజమైన పండుగ వుందని చెప్పడమే నా ధ్యేయం)

— బేతనపల్లి బోస్
*Fairlawn, NJ*


**BURGDORFF**
**REALTORS**

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255



# Excel Photography

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

# దృక్పథం

పూడిపెద్ది శేషశర్మ

"ఇదిగో జానకీ, మన శ్రీనివాస్ ఫోన్‌మీదున్నాడు. మాట్లాడతావా?" మా శ్రీవారి గావుకేకకి తుళ్లిపడి ఆవకాయను కలుపుతున్నదాన్నల్లా, గరిట పక్కన పెట్టి, సింక్‌లో చేతులు కడుక్కుని, తువ్వాలుతో తుడుచుకుంటూ, కిచెన్‌లోని కార్డ్‌లెస్ ఫోనెత్తా!

"హలో శ్రీనివాస్, బావున్నారా! ఎప్పుడొచ్చారూ తిరిగి" అన్నా కుతూహలంగా. "నేనొచ్చి అప్పుడే ఒకవారం అయిందండీ. ఇంతకీ మీకు చెప్దామనుకుంటూనే అలా ఆలస్యం అయిపోతోంది. .....నేను పెళ్లి చేసుకొచ్చానండీ" రిసీవర్‌లో మాటలు తడుముకుంటున్నట్టుగా వినిపించాయి.

"అదేవింటీ పెళ్లిచేసుకొచ్చారా? మరి మాకో కార్డుముక్కయినా పంపలేదే! మూడు వారాలలో ఇండియాకి వెళ్లడం, పెళ్లిచూపులు, పెళ్లి కుదరడం, పెళ్లయిపోవడం, తిరిగి రావడం అన్నీ ఎలా అయ్యేయి బాబూ" అన్నా ఆశ్చర్యబోతూ!

"అదేనండీ, మా ఆక్కా, అమ్మా చూసి కుదిర్చేరండీ! నే వెళ్లి చూశాను. నాకు ఆ అమ్మాయీ, ఆ అమ్మాయికి నేనూ నచ్చేమండీ. వెంటనే పెళ్లి చేసుకున్నాం. తన పేరు మీనా అండీ. నాతోకూడా తీసుకొచ్చేను. మీకు ఖాళీగా ఉన్నప్పుడు మేమిద్దరం వస్తాం" అన్నాడు శ్రీనివాస్.

"గొప్పవారే మీరు శ్రీనివాస్! మాకు మాట మాత్రానికైనా చెప్పకుండా పిల్లనెత్తుకొని పరాయిదేశానికి పరుగెత్తుకొచ్చేశారా! ఆ శంకరూ, క్రిష్ణమూర్తి, పెళ్లయి మూడు సంవత్సరాలైనా, ఆలి ముఖం ఎలా ఉంటుందో గుర్తుకు తెచ్చుకోలేక పోతున్నారు. అలాంటిది ఆ వీసావాడి కళ్లలో కారంకొట్టి చడీ, చప్పుడూ లేకుండా చల్లగా మీ ఆవిణ్ణి ఎత్తుకొని వచ్చేశారా! భలే తెలివైన వారు సుమండీ" అన్నా ఆశ్చర్యంగా.

"అదేనండీ, ఇప్పుడు తీసుకురాకపోతే ఇంకో మూడు నాలుగు సంవత్సరాలు భజన చేయాల్సిందేనని ఇలా చేశానండీ"

"అది సరేగాని, మీ ఆవిడ దేశంకాని ఈ దేశంలో అడ్జెష్టు అవటానికి కొంతకాలం పడుతుంది కదా! మరి జాగ్రత్తగా చూసుకుంటున్నారా, లేక ఆవిడగారి కష్టాలు ఆవిడే పడాల్సిందేనా?" అన్నా ఎగతాళిగా!

"లేదండీ, నా సంగతి మీకు తెల్సుగా! అయామ్ ఎ పెర్‌ఫెక్ట్ జంటిల్‌మన్" అన్నాడు శ్రీనివాస్ నవ్వుతూ!

"సరేలెండి, నాకు గుర్తుందిగా నేను పడ్డపాట్లు. అంత వేగంగా మర్చిపోలేం. ఇంతకీ ఎప్పుడు తీసుకొస్తారు మీ భార్యారత్నాన్ని మాఇంటికి"

"మీదయ, మాప్రాప్తి. మీరెప్పుడంటే అప్పుడే. వచ్చేవారం ఫోను చేస్తా! మీకు ఖాళీగా ఉంటే కాస్సేపు వస్తాం."

"సరే ఉంటామరి, మీసతీమణిని అడిగానని చెప్పండి" అంటూ ఫోన్ పెట్టేశా. ఇంతట్లో మాపుత్రరత్నం ఆనంద్, బయట ఆడుతూ, బురదలో పడ్డట్టున్నాడు, ఒళ్లంతా మట్టి అంటించుకొచ్చాడు లోపలికి.

"అదేవిట్రా ఆ అవతారం, పో వెధవా, బయటికి ఫో, ఆ జోళ్లతో లోపలికి రాకు" అని వాడిని అవతలికి నెట్టి, వాడి జోళ్లు, బట్టలూ విప్పేసి, లోపలికి లాక్కెళ్లి షవర్ లోకి తోశా. వాడికి ఉతికిన బట్టలూ, తువ్వాలూ చేతికి అందేటట్లు పెట్టి, తిరిగి వంటింట్లో ఆవకాయ కలపడం మొదలెట్టా! ఇంకా అక్టోబరు నెల ప్రారంభమయి, ఒక వారమన్నా కాకపోయినా, గత రెండు రోజులనుంచీ విపరీతంగా చలిగా ఉంది. రెండునెలల క్రితం పెట్టిన ఆవకాయ నూనె చాలక, పైనంతా పొడిగాఅయిపోయి, ఎండావకాయలా తయారయింది. మొన్ననే ఫార్మర్స్ మార్కెట్టులో చవగ్గా ఉన్నాయని ఓ ఐదు పౌన్ల నిమ్మకాయలు తెచ్చి ఊరవేశా! వెధవది, ఈ దేశం వచ్చి పన్నెండేళ్లయినా కూడా ఇంకా జిహ్వ చావలేదు. పులుపూ కారం తగిలితే గాని, తిండి గొంతు దిగదు! ఇంకొంచెం నూనెపోసి ఆవకాయ కలుపుతూండగా, పన్నెండేళ్లక్రితం ప్లెయిన్ దిగి న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో కాలెట్టిన సంఘటన గుర్తుకొచ్చింది.

* * * * * * *

సరిగ్గా పధ్నాలుగేళ్లక్రితం, ఆంధ్రాయూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో ఎం.ఎ చేస్తున్నా! చదువులో బాగా ఎడ్వాన్స్‌డ్‌గా ఉన్నా, పాత చింతకాయ పచ్చడిలాంటి పాతకాలపు భావాలు నావి. గట్టిగా పిడకలాగా జడా, పెద్ద అంచు చీరలూ, మోచేతి వరకూ ఉండే రవికా, కుడివైపు ముక్కుకి ముక్కుపుడక, రాళ్లదుద్దులూ, నయాపైసా అంత కుంకుమ బొట్టూ, పెట్టుకొని, కాలేజీకి వెళితే నన్ను ఎవరూ వింతగా చూడ్డంగాని, ఎగతాళిగా మాట్లాడడంగాని నాకు గుర్తులేదు. మరీ నాలాగ కాకపోయినా అమ్మాయిలందరూ, చీరల్లోనే కాలేజీకి వచ్చేవారు. ఎక్కడికైనా వెడితే, అమ్మాయిలు మట్టుకు గుంపుగా వేళ్లే వాళ్లం. ఎంతఫార్వర్డ్‌గా ఉన్నా, అబ్బాయిలతో సినిమాకు పోవడం, ట్రిప్‌కి పోవడం, మాకు తెలీదు. అనుకోకుండా నా పెళ్లి అమెరికాలో చదువుతున్న శ్రీరామ్‌తో అయిపోయింది. అదేదో కలలాగా మాయింటికి రావడం, పెళ్లిచూపులూ, తరవాత కట్నకానుకలతో, లాంఛనాలతో సహా పెళ్లి అయిపోవడం, అంతా క్షణాలమీద జరిగి పోయింది. "ఆధునిక ప్రపంచంలో స్త్రీ పాత్ర" అనే విషయం మీద థీసిస్ రాస్తున్నా కూడా, నాకు, అమ్మా, నాన్నా, కట్నాలు, లాంఛనాలగురించి మాట్లాడుతున్నప్పుడు, అదొక తప్పులాగా అనిపించలేదు. అమ్మా నాన్నా బామ్మా అన్నలనీడలలో పెరిగిన నాకు నే చదివే చదువూ, నేను నివసించే వాస్తవికప్రపంచం, సమాంతరరేఖల్లా, ఎక్కడా కలవకుండా సాగిపోతున్నాయన్న దృష్టేలేదు. కాలేజీకి పోవడం, చదువుకోవడం, అమ్మతోపాటు పూజలు చెయ్యడం, బామ్మతోపాటు భజనలకు పోవడం, అందరి ఆడపిల్లల్లా, భవిష్యత్తు గురించి కలలు కనడం తప్పితే, మన భవిష్యత్తు మనకు ఎవరో అందించే కలశం కాకూడదని, దానిని మనం స్వంతంగా తయారు చేసుకొని, అందులో పోసేది పాలో, నీళ్లో, అమృతమో మనమే చూసుకోవాలన్న ఇంగిత జ్ఞానం ఉండేది కాదు. అలాంటి స్థితిలోనే మద్రాసులో విమానం ఎక్కా! "జానకీ, నీ పెళ్లికి మీ ఆయన కొన్న నెమలి కంఠం రంగు పట్టు చీర కట్టవే తల్లీ, -అమ్మో, నేనంటే మా ఆవిడకి ఎంత అభిమానమో - అని మీ ఆయన మురిసి పోతాడు" అని బామ్మ అంటే, నిజమే కాబోలు అని, బారెడు జరీ ఉన్న పెద్ద పట్టుచీర కట్టి, రవ్వదుద్దులూ, నల్లపూసలూ, చేతినిండా గాజులూ, తలనిండా మల్లుపూలతో విమానం ఎక్కా!

ఊహలోనైనా ఎరగని విమానప్రయాణం నాకు ప్రాణాంతకం అయింది. లండనులో దిగేసరికి, నాచీరంతా నలిగి పోయి, ఘోరాతిఘోరంగా తయారయింది. మల్లెపూలు కాస్తావాడిపోయి జడంతా చిక్కుబడిపోయింది. ఎక్కడ తలదువ్వుకుంటే, ఎవరు దెబ్బలాడతారేమోనని, భయంగా న్యూయార్క్ ఎయిరోపోర్టులో దిగా! మా ఆయనగారికి ఏవేవి తీసుకెళ్లాలన్న ఆలోచనతప్పితే, ఈ జనవరిలో న్యూయార్క్‌లో విపరీతంగా చలిగా ఉంటుందనీ, ఓ స్వెట్టరూ, మఫ్లరూ ఒంటికి చుట్టుకోవాలనే ఆలోచనైనా

లేదునాకు. మెల్లిగా ఎలాగో కష్టమ్స్ క్లియరన్స్ చేసుకోని, ఆ చలిలోనే, చికాగోకి పోయే విమానం ఎలా ఎక్కాలా అని ఆలోచిస్తూ బయట నుంచున్నా! ఎవరిని ఏమడిగినా, వారు చెప్పే సమాధానం ఇంగ్లీషులోనే అయినా, నాకు రవ్వంతకూడా అర్థంకావటంలేదు. ఎందుకూ, నా యింగ్లీషు లిటరేచరు చెత్తబుట్టలో పారెయ్యడానికి తప్పితే, అని నన్ను నేనే తిట్టుకున్నా! ఇంతలో మా ఆయన ఫ్రెండ్ ప్రసాద్ వచ్చి, నన్ను చికాగోకి వెళ్లే విమానం ఎక్కించాడు. అమ్మయ్య ఒకగండం గడచింది అనుకుంటూ, విమానంలో కూర్చున్నా! విమానం చికాగో చేరే సరికి, రాత్రి పదకొండు గంటలయింది. శుభ్రంగా భోజనంచేసి రెండు రోజులయింది. దానికితోడు విమానంలో కడుపుతిప్పడంతో, కటిక మంచినీరు కూడాతాగలేదు. మెల్లిగా యింటికిచేరి, ఈ రాత్రికి పడుక్కుంటే రేపటికి మామూలు మనిషినవుతాను, అనుకున్నా. విమానం దిగగానే మా ఆయన కనిపించేసరికి, బావురుమని ఏడవాలనిపించింది. పరుగెత్తి పాలుత్రాగే బదులు నిలబడి నీళ్లు తాగమనేది మా బామ్మ. హాయిగా ఇండియాలో ఉండకుండా, ఇంతదూరం వచ్చి, ఏంబావుకుంటామబ్బా ఇక్కడ అనిపించింది.

''ఏంజానకీ, బాగున్నావా? ఇదేవిటి, మరీ వెర్రిదానిలా ఓ స్వెట్టరైనా వేసుకోకుండా ప్రయాణం చేశావా?'' అంటూ తెల్లబోయారు మావారు. తిరిగి సమాధానం ఇచ్చేందుకు కూడా ఓపికలేని నేను, ''అబ్బా, ఎలాగో ఇంటికి చేరుద్దురు బాబూ'' అంటూ కాళ్లీడ్చుకొని వెళ్లి కారులో కూర్చున్నా. అకుచెప్పులు వేసుకోవడం మూలాన పాదాలు కొంకర్లు పోయాయి. చేతులు, చెవులూ, ముక్కూ మంచుముక్కల్లా అయిపోయి మండడం మొదలెట్టాయి.

ఎపార్టుమెంట్ చేరి, స్నానంచేసి, జడదువ్వుకొని, చీరమార్చుకొని తయారయ్యేసరికి దాదాపు ఒంటిగంట అయింది. బాగా అలసిపోయినట్టున్నారు, మావారు నేను బాత్‌రూమ్‌లోంచి బయటకొచ్చేసరికి, ఆనందంగా నిద్రపోతున్నారు. నాకుమాత్రం ఎంతగింజుకున్నా కంటిమీదకి కునుకైనా రాలేదు. ఎలాగోలాగ కాస్సేపు అటూ ఇటూ తిరిగి సోఫామీద నడుంవాల్చా!

నేనెక్కడ కష్టపడిపోతానేమోనని, ఒక వారంరోజులు మాత్రం, మా ఆయన, నన్ను వంటచేయనివ్వకుంతా, ఏ పీచాకో, మెక్సికన్ రెస్టరెంటుకో తీసుకు పోయేవారు. కాని ఏంతిన్నా ఒకటే వాంతులు వికారం. దానికి తోడూ ఇక్కడ పరికరాలూ పరిసరాలు అలవాటులేక ఎప్పుడు ఇంటికి పరిగెత్తుకు పోదామా అనిపించేది. చదువుకున్న నేనే ఇలా ఉంటే, ఏ చదువూలేని పల్లెటూరి బైతయితే ఇక్కడ ఎలా నెగ్గుకొస్తుందబ్బా అనుకొనేదాన్ని.

నే వచ్చిన ఓ వారానికి, డాక్టర్ రమణమూర్తిగారు వాళ్లింటికి భోజనానికి పిలిచారు. చక్కగా, కారంగా, ఉప్పగా, పుల్లగా చింతకాయ పచ్చడీ, ముక్కలపులుసు, గడ్డపెరుగూ, ఆవకాయ చూసేసరికి, నాకు పోయిన ప్రాణంలేచొచ్చినట్లయింది. దాదాపు పదిరోజుల తరువాత కడుపునిండా తినడం మొదటి సారది. మూర్తిగారి భార్య లలిత, నాపాట్లు గ్రహించి, ఓ సీసా నిండా నిమ్మకాయ, ఆవకాయ ఓ డబ్బాడు, కారప్పొడి, చింతకాయపచ్చడి, ఓగిన్నెడు పెరుగూ ఇచ్చి మరీ పంపించారు. కనీసం మొహమాటానికయినా వద్దనకుండా ఆనందంగాఅవి తీసుకొని బయలుదేరా! మెల్లిగా డ్రైవింగు నేర్చుకొని, ఇక్కడి రొటీన్‌కి అలవాటు పడేసరికి, ఐదుసంవత్సరాలు పట్టింది.

''మమ్మీ కమ్ హియర్'' అన్న మావాడి అరుపుకి నా ఆలోచనలకి స్వస్తిచెప్పి బాత్‌రూమ్‌లోకి మారా!

* * * * * * *

''ఇదిగో మిమ్మల్నే, ఇలారండి. వాళ్లొచ్చే లోపలే ఆ పెద్దజాడీలో ఆవకాయ, ఆ ఎర్రమూత జాడీలో నిమ్మకాయ, ఆ నీలండబ్బాలో కారప్పొడి, దానిపక్కనే టప్పర్‌వేర్ డబ్బాలో తొక్కుడుపచ్చడుంది. అవన్నీ ఈ చిన్నసీసాల్లో సర్దండిబాబూ! రెఫ్రిజిరేటర్‌లో ఆ చిన్న కార్నింగ్‌వేర్ డిష్‌లో పెరుగుంది. అవన్నీ శుభ్రంగా ఒక బాగ్‌లో పెడతారా! వెళ్లేటప్పుడు శ్రీనివాస్‌కిస్తాను'' అని మా ఆయన్ని అదమాయించి మొహం కడుక్కుందామని బాత్‌రూమ్‌లోకి దారితీశా!

ఆరోజు ఆదివారం. శ్రీనివాస్‌కి, మీనాకి వీలుకుదిరి వస్తామంటే, భోజనానికి రమ్మన్నా! కమ్మగా నెయ్యివేసి పాటోళి, మజ్జిగపులుసు, కాకరకాయ వేపుడు, కొబ్బరికాయ పచ్చడి చేశా! అన్ని టేబిల్‌మీద సర్దేసి, నేను తయారవుతుండగా బెల్ మ్రోగింది.

''వస్తున్నా'' అంటూ మా ఆయన తలుపుతీయడానికి వెళ్లారు. గబగబా జుత్తు సర్దుకొని, బొట్టుపెట్టుకొని, వాళ్లని పలకరిద్దామని బయటకొచ్చా!

''జానకిగారూ! దిసీజ్ మై వైఫ్, మీనా'' అంటూ శ్రీనివాస్ ఆ అమ్మాయిని నాకు పరిచయం చేశాడు. తెల్లగా, నాజూగ్గా, భుజాలవరకూ, రింగులు రింగులుగా వేల్లాడుతున్న జుత్తూ, తలకి వింటర్‌కేప్, చేతికి గ్లవ్స్, కాళ్లకి వింటర్ బూట్స్‌తో ఈ దేశంలో పుట్టిపెరిగిన అమ్మాయిలా ఉంది.

''ఆంటీ, ఇది మీకు'' అంటూ ఓ రెండు నీట్‌గా ఉన్న డిషెస్ నాకు అదించింది. నాకూ, ఆ అమ్మాయికి 10 - 12 సంవతసరాల వ్యత్యాసం ఉంటుందేమో! అయినా నన్ను చనువుగా చొరవ తీసుకొని ''ఆంటీ'' అని పిలుస్తోందే అని మనసులో అనుకున్నా!

''ఇదేమిటి! మీకు ఈ దేశం వచ్చి ఇంకా నెలయినా కాలేదు, ఇవన్నీ ఏమిటి'' అన్నా!

''ఏంలేదు ఆంటీ, శ్రీనూకి ఇష్టమని పులావ్, బనానా కేక్ చేశాను. మీక్కూడా కొంచెం పట్టుకొచ్చాననంతే'' అంటూ నవ్వుతూ లోపలికి వచ్చి, కోటుతేసి, క్లోజెట్‌లో హేంగర్‌కి తగిలించింది మీనా! ముదురు నీలంరంగు, ఖరీదైన పంజాబీ డ్రెస్, మెళ్లో డైమండ్ పెండెంట్‌తో ఉన్న సన్నటి గొలుసు, చెవులకి డైమండ్ లోలక్కులు --- సినిమా స్టార్‌లా మెరిసి పోతోంది ఆ పిల్ల!

''శ్రీనివాస్, వాట్ కెన్ ఐ గివ్ యూ టు డ్రింక్'' అంటూ మా ఆయన ఓ కోక్ బాటిల్, స్ప్రియిట్ బాటిల్, క్లబ్ సోడా బయటికి తీశారు.

''నేను కోక్ తీసుకుంటా'' అన్నాడు శ్రీనివాస్.

''అంకుల్ నాకు క్లబ్ సోడా యివ్వండి. నాకు కేఫీన్ అంత పడదు'' అంది మీనా నవ్వుతూ!

''ఇవిగో, మా ఆవిడ, మంచి మిరపకాయ బజ్జీలు, ఉల్లి పకోడీలు చేసింది. రుచి చూడండి'' అంటూ పకోడీల ప్లేట్ మీనాకి అందిచ్చారు శ్రీవారు.

''అంకుల్, నాకు కారం అంతపడదంకుల్! సాధారణంగా నేను స్పయిసీ ఫుడ్స్ ఎవోయిడ్ చేస్తాను, ఎక్సెప్ట్ పీచా, అండ్ మెక్సికన్ ఫుడ్. పీచా ఈజ్ మై ఫేవరిట్'' అంటూ ఆనందంగా చక్రాల్లా కళ్లు తిప్పింది మీనా!

''ఒక్క పది పన్నెండేళ్లలో ఈ యువతరంలో ఎంతమార్పొచ్చింది'' అనుకుంటూ నీట్‌గా మా ఆయన పేక్ చేసిన ఆవకాయల పేకెట్ వైపు చూశా! ''కాలం మారిందోయ్,ఇది ఈ లోకం తీరు'' అంటూ అవి నన్ను వెక్కిరిస్తున్నట్టుగా అనిపించింది నాకు. ''నా ఆలోచనలకి ఈ యువతరం దృక్పథానికి ఎంతతేడామో'' అనుకుంటూ, ''భోజనానికి పదండి'' అన్నాను.

* * * * *

**MATRIMONIALS...JUNE 1994**

**F94056302**: Seeking Andhra Brahmin groom for Andhra Brahmin girl 26, M.A., M. Phil. 5ft 2", beautiful, excellent gourment cook, working as a teacher in Hyderabad. Pl. contact (908) 287-3163.

**F94056402**: Looking for a suitable match for a 26 yr. 5'3½", good looking girl M.Sc.,M.Phil in comp. sci. and working as lecturer in Bombay. Pl. cl (908) 287-3163.

**F94056502**: Parents invite correspondence from Telugu Brahmin professionals for their 28 yr. MD daughter. Please reply to 4 Bailey Ave. Sayreville, NJ 08872.

**F94066601**: Correspondence invited from Telugu Brahmin professionals for a 25 yr old pretty girl, fair complexioned, slim, 5'3" tall, Sandilyasa Gotra, M.Com ISC(Computers currently in India. Details and photo to: P.O.Box 10903, New Brunswick, NJ 08906.

**M94054302**: Andhra kapu parents invite correspondence for 25 yr. Medical graduate in India. Pl. reply to following address.

**M94064401**:Hyderabad based Arya Vysya Medico MBBS,DCH, Passed USMLE Step1 & 2, 28 yrs. 5'7", Vegetarian seeks suitable fair Arya Vysya or Brahmin, Vegetarian bride of US Citizen/Green Card. Pl.w.r.t. P. Sathyanarayana, 28 Vikaspuri, Hyderabad - 500 038. Phone: (040) 263808.

*******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

*******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

*******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

*******************************

## విప్లవగీతం

ప్రస్తుతకాలం విప్లవచిహ్నాం ఎరుపు –
కవన పితామహుని గుండెలు మండినా,
కార్మికసంఘాలు కలసికట్టుగీతాలు పాడినా,
మునుముందు ఆకళ్ళ నిండేది ఎరుపు
ఆపైన వర్షించేవి రుధిరధారలు
ఏ కవిత వ్రాసినా – ఏ కతలు చదివినా
ఏముంది మనకు గర్వకారణం.....?
ప్రగతి సాగేది విప్లవశిఖరాల వైపు
జనత నడిచేది మండేటి సూరీడివైపు

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

## భరతావనికి అన్నపూర్ణ

ఎటుచూసిన పచ్చనిపొలాలు
గలగల పారేడి సెలయేర్లు
చూడముచ్చటగొలుపు ఆంధ్రప్రదేశం.
ఎందరో కవుల పుట్టినిల్లు
సంగీతంతో రాముని భువినుండి
భువికి దింపిన రామదాసు
త్యాగయ అన్నమయ్యల సంగమం
బ్రిటిష్‌వారికి గుండెజూపి
మన్నెందొర అల్లూరి
బాల్యవివాహాలకు స్వస్తిపల్కి
నూతన అధ్యాయం నెలకొల్పిన
ఘనుడు మన కందుకూరి
అవధానవిద్యలో ఆరితేరిన
తిరుపతి వెంకట, శేషాద్రి రమణ కవులు
పౌరుషేయులు రుద్రమ, నాగమ్మలు
ఇందరు జనియించిన పుణ్యధరిత్రి
మన ఆంధ్రప్రదేశమ్ము, అన్నపూర్ణ

– డి. శేషకుమారాచార్యులు
*Burgumpadu, AP*




# TRAVELLERS CHOICE

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU NEW YORK CITY

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

# మెఱుపులు: కందము

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

కందము తెలుగులో ఒక విశిష్టమైన పద్యం ఛందోబద్ధంగా కవిత్వం వ్రాయటం అరుదైన ఈ రోజులలో, తెలుగు పాఠాలలో ఛందస్సు విభాగం అంతగా పట్టించుకోని నేటి పరిస్థితులలో, కందపద్యానికి కల ప్రత్యేకత చాలమందికి తెలియకపోవచ్చును.

చంపకమాల, ఉత్పలమాల, శార్దూలం, మత్తేభంలాంటి వృత్తాలకు కందానికి (ఇలాగే ద్విపదకు, ఆటవెలదికి, తేటగీతికి, సీసానికి) ఒక ముఖ్యమైన భేదం ఉన్నది. అన్నీ గణబద్ధమే అయినా, వృత్తాలలోని గణాలు గురులఘువుల ధ్వనులలో నిశ్చితాలు. అనగా, ఉదాహరణకు, ఉత్పలమాలలో మొదటి మూడు అక్షరాలు గురువు, లఘువు, లఘువు – ఇది తప్పదు. అలాగే మిగతా అక్షరాలు కూడ దీర్ఘ, హ్రస్వ – గురు, లఘు– సంకలనాలు. పంక్తికి ఇరవై; చివరి అక్షరం గురువు, పదవ అక్షరం యతిస్థానం. రెండవ అక్షరం ప్రాస. ఈ పన్నుగడకు భిన్నంగా అక్షరాలు, ధ్వనులు పొసగలేవు. ఇవి సంకెళ్ళుగా కొందరకు అనిపించవచ్చుగానీ, వ్రాయటం అలవాటుపడ్డవారికి ఇవి తడుముకోనక్కరలేని చట్రం. అందులో ధ్వనించే శయ్యాసౌందర్యంలో కనీసభాగం దాదాపు ఛందశ్శాస్త్రదత్తం.

ఇక కందమో, నిజానికి గణబద్ధమేకాని, ఈ గణాలు మాత్రాభూయిష్టాలు. ఉదాహరణకు 'నానా' అన్న రెండు గురువులతో పద్యం ప్రారంభించవచ్చును – ఈ రెండక్షరాలు ఒక గణం అవుతాయి. లేదా 'నానన' అన్న మూడు అక్షరాలతో, లేక ' నననా' అన్న మరొక గురు లఘు సంకలమైన మూడు అక్షరాలతో, లేక 'నననన' అన్న నాలుగు లఘువులతో మొదలుపెట్టవచ్చును. మొదటి పంక్తి, మూడవ పంక్తిలో మాత్రం 'ననాన' అన్న 'జ' గణంతో ప్రారంభించరాదు. ఇలాటి మరో కొలది నియమాలున్నాయి. రెండు, నాలుగు పాదాలలో మూడవగణం తప్పనిసరిగా 'ననాన' కాని 'నననన' కాని ఉండాలి. చివరి అక్షరం గురువు కావాలి. ప్రాస రెండవ అక్షరం, యతి రెండు నాలుగు పంక్తులలో మాత్రం నాలుగవ గణం తొలి అక్షరం. తొలి పంక్తి గురువుతో మొదలయితే అన్ని పంక్తులు గురువుతోనే మొదలు కావాలి. అలాగే లఘువుతో నైతే.

ఈ కంద నిర్మాణసూత్రాలు ఛందోశ్శాస్త్రవేత్తలకు సువిదితమే. అవి తెల్పటానికి కాదీ మెఱుపు తళుకు. కందరచనపై వాటికిగల ప్రభావం సూచించటానికి.

పై వివరాలు ముందుగా విసుగు కల్పించినా, వ్రాయబోయే కందవైశిష్ట్యానికి అవి సోపానాలు.

ఒకటి. కందంలో గురులఘు అక్షరాలు సంకలించటంలో కవికి ఎంతో స్వేచ్ఛ ఉన్నది. వాటికూర్పులోనే కవి నేర్పు ఉన్నది. విశ్వనాథ సత్యనారాయణగారు చెపుతూ ఉండేవారు, అల్లసాని పెద్దన వ్రాసిన

' ఆ మందిడి అతడరిగిన
భూమీసురు డరిగె తుహిన భూధర శృంగ
శ్యామల కోమల కానన
హేమాఢ్య దరీ ఝరీ నిరీక్షాపేక్షన్.'

అన్న పద్యం. భావానికి అనుగుణమైన శబ్దధ్వని సంయోగానికి ఉదాహరణమంటూ. సన్యాసి మందు 'పెట్టి' జారుకున్నట్లు 'అతడరిగిన' అన్న లఘుక్రమం ధ్వనిస్తుంది. ఇక చూసుకోమన్నట్లు 'భూమీసురుడు' లోని రెండు గురువుల ప్రారంభం, 'భూధర శృంగ శ్యామల కోమల కానన' అన్న ఉదాత్తధ్వనుల పునరాగమనం, 'హేమాఢ్య దరీ ఝరీ నిరీక్షాపేక్షన్' అన్న ఉరుకుడు ధ్వనులతో (రకార శబ్దాలంకారంతో) ప్రవరుడు ఆత్రంగా కుతూహలంగా దర్శించనున్న హిమాచల శృంగౌన్నత్యం స్ఫురణ – ఇవి అక్షర, శబ్దసంకలనసౌందర్యానికి ఆత్మవంటివి.

అక్షర రమ్యతను ఇనుమడింప చేయగల అవకాశం కందంలో ఉన్నదనటానికి మరొక ఉదాహరణ. ఇది చాలమందికి తెలిసియే ఉంటుంది. భట్టుమూర్తి వ్రాసిన ఒక కందంలో ' గగనధునీ శీకరములు' అన్న పద సముదాయాన్ని కృష్ణదేవరాయలు ' నాకధునీ శీకరములు'గా మార్పించ సూచించారు. ఎంత ధ్వన్యాధిక్యత చేకూరిందో.

రెండు. మాత్రా భూయిష్టగణసూత్రం క్రింద కందానికి మిగత పద్యాలకు లేని ఒక అవకాశం ఉన్నది. 'నారాయణ' అన్న పదం చంపకమాలలో ఇమడ్చలేము. ' శ్రీమన్నారాయణ' అన్న పదం ఉత్పలమాలలో పెట్టలేము. పంక్తి విరుపులో శార్దూలంలో ఉపయోగించవచ్చుగాని, 'లక్ష్మీశ శ్రీమన్నారాయణ' అన్న పదం కూడ అసంభవం. గీత, సీస, ద్విపదలలో కూడ. ఇక కందంలో '...లక్ష్మీశ శ్రీమ న్నారాయణ.... ' అని తేలికగా ప్రయోగం చేయవచ్చును. లేదా '...లక్ష్మీశ శ్రీమన్నారాయణ...' అని, లేదా రెండవ పంక్తి చివరనుండి 'లక్ష్మీశ శ్రీమ న్నారాయణ' అని, ఇన్ని విధాలుగా

మూడు: మొదటిపాదంలోను, మూడవపాదములోను 'జ' గణం 'ననాన' రాకూడదన్న నియమం పైన పేర్కొన్నాము. కాని అదే గణంతో వర్ణించాను మరొక కందంలో.

'.........విచ్చిన విరహం
వ్యధలో స్తనభరధాటీ
విధూత భంగాలి శృంగ విధమౌ.'

నాలుగు: ఒక విధంగా కందం వ్రాయటం ఎంతో తేలిక – నియమ కాఠిన్యం తక్కువ కాబట్టి. కాని అవకాశ బాహుళ్యం ఎంత తేలికైనా, దాన్ని అత్యంత సౌందర్యదాయకం చేసికొనటం అంత కఠినం. నా 'కాదంబిని' నుండి ఈ సూచన చేసిన పద్యం ఒకటి నివేదిస్తాను.

'ఛందోబద్ధముగా పది
కందమ్ములు వ్రాయుటెంత సులభమ్మౌ,
అందముగా చందముగా
కందమొకటి వ్రాయుటంత కఠినము రామా.'

చట్రంలో స్వేచ్ఛ ఉన్న కందంకూర్పు కుంటుపడడానికి వృత్తాలలో కన్న ఎక్కువ అవకాశం ఉంది. ఛందస్సులో ఏ తప్పులేని ఈ క్రింది కందం – అక్షరాల కలయిక – చదివి ఆనందించండి(!)

'తరులు లతలు విరి తతులు క
డు రయముగ విసరెడు గాలి డోలలను కలం
గి రుచి పసలు తొలగి వనమ్ము
మెఱుగు తరిగి నది వనమ్ము మిగుల వగపుతో.'

ఇందుకే కందం వ్రాసినవాడే కవి అన్నారు. ఎలాంటి కందం వ్రాసినవాడికి ఈ సూక్తి వర్తిస్తుందో మీకు తెలుసుననుకుంటాను, పై వ్రాతనుబట్టి.

కంద రచనలో ఒక ఇబ్బంది ఉన్నది. అది సూచించి ముగిస్తాను. కంద పద్యంలో అక్షరబాహుళ్యం తక్కువ. మొత్తంమీద 62 అక్షరాలను మించదు– అన్ని లఘువులు వేస్తే (ఒక్క రెండు నాలుగు పంక్తులలోని తుదిగురువులు తప్ప). కాని సాధారణంగా గురువులు కూడ దొర్లుతాయి కాబట్టి ఈ మొత్తం బాగా తగ్గుతుంది, సగటుమీద. 'ఆ మందిడి' అన్న పెద్దన పద్యంలో 46 అక్షరాలే ఉన్నాయి. ' ఛందోబద్ధముగా' అన్న నా పై పద్యంలో 44 అక్షరాలే ఉన్నాయి. అలాకాక, చంపకమాలలో 84 అక్షరాలు – తప్పనిసరిగా. అనగా దరిదాపు కందంలో కన్న రెండింతలుగా, కనీసం ఒకటిన్నర రెట్లుగా అక్షరబాహుళ్యం ఉంటుంది. అందువలన భావబాహుళ్యానికి వర్ణనావైశాల్యానికి ఎక్కువ వీలవుతుంది. కందము వ్రాసేవానికి ఈ సమస్య తెలియకపోదు. నేర్పుకలవాడైతే, చెప్పదలచిన భావం కుదించి – ఆ కుదింపులో సౌందర్యం కూర్చి వ్రాస్తాడు. ఇది ప్రతిభకు అవకాశంగా పరిగణిస్తాడు.

ఒక్క తుదిమాట. నాకు కందపద్యానికి గల సంబంధం నా 500 కందాల 'కాదంబిని' కావ్యంనుండి, తెలుగుజ్యోతిలో ఏటేటా – సుమారు 15 ఏళ్ళుగా– ఉగాదిమీద నేను వ్రాస్తూవచ్చిన కందపద్యాలనుండి తెలిసికొనవచ్చును. అయితే నేను కందపక్షపాతిని అనుకొనవద్దు. నా వృత్తైకకావ్యాలు 'సన్నుతి', ఇటీవలి 'చంద్రిక' ఇందుకు సాక్ష్యం.

పాఠకులకు ఒక గమనిక. వచ్చేనెల ఇంత బరువులేని వ్యాసం వ్రాస్తాను.

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available



## JYOTHI SILKS & JEWELS

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

**ALSO**

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.


Telugu Fine Arts Society

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________________________
Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________________________
Last First

________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________________________

________________________

ADDRESS: ________________________
No. Street

________________________
City State/Zip Code

PHONE: ________________________
Home Office

OCCUPATION: ________________________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:__________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

Change in Address:
Name:________________________
Address:________________________

City/State/Zip Code__________________

________________________

Youth Forum K.V.Rao.

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. The smallest bird is the bee humming bird, each weighing about 2 gm-even less than a bumble bee !
2. The elephant bird (aepyornis) - an extinct bird which lived in Madagascar between 2 million and 10,000 years B.C. The egg was about 15" long and was equivalent of 180 hen eggs. Presently ostrich's egg is the biggest eqivalent to 8-12 hen eggs.
3. Yes ! The seeds of tambalacoque tree can germinate only when they go thro' the guts of a dodo bird. When dodos became extinct, the trees also became almost extinct until only 13 trees were left in Mauritius. Following the discover of truth that these seeds needs dodo like birds for their survival the seeds were fed to turkeys and the tambalacoque trees made a comeback.
4. Yes ! Honey bird feeds on larvae and wax of honey bees, but it is wary of being stung by bees. Once it finds a honey comb, it will look for a honey badger and attracts its attention with a distinctive song. Then it leads the badger to the honey comb which goes and plunders the nest and devours the honey. After the badger leaves, the honey bird will take care of the larvae and the remaining honey.
5. The white throated spinetail swift bird of Asia and Japan is the fastest at 95 mph. But peregrine falcon reaches 100 mph in 'stoop' dive while hunting.
6. The American woodcock at 5 mph.
7. Kestnels, buzzards and humming birds.
8. Humming birds at 78 beats per second.
Believe it or not, humming birds can fly backwards as well as hover !
9. Albatrosses with a wing span approximating 12 ft are the longest of any living bird. Using wind currents to their advantage, albatrosses can soar over the waves for days together scarcely flapping thier wings.
10. A Ruppell's griffon vulture once collided with an aircraft at an altitude of 36900 ft! This is a good proof for highest flying.
11. Birds can survive thin air at great heights because their circulatory system is very efficient in extracting oxygen from blood and also cope with very low temparature at those heights.
12. You guessed right again ! Bats.
13. There are flying possums, flying squirrels and colugos. All these are tree dwellers that launch themselves into air from the upper branches of a high tree onto ground or another branch at a lower level using their skins on the sides of their body as parachutes.
14. As mentioned in the answer to Q 1, it is about 2 grams.
15. Birds which migrate during summar/winter have been found to have an ability to sense changes in Earth's magnetic field. The magnetic compass seems to be located between a bird's skull and its brain. In pigeons, scientists found a tiny chain of magnetic crystals in this area. Tiny electric currents are set up as it moves its head in relation to Earth's magnetic field. The currents are then turned into flight directions by the brain.
16. Most migrating birds fly in a general direction across a broad 'front', but some follow a specific route each time they migrate. These major bird routes are known as flyways. It can be as narrow as 30 ft wide; often much wider.
17. There are many places where migrating birds could be watched, but Straits of Gibralter, Hawk Mountain in PA, along East Coast of USA and Gulf of Mexico are among the best.
18. Yes ! Arctic Fern 22000 m every year. Reach 1 mil mile mark easily in life.
19. Because of the above, Arctic ferns get maximum sunshine.
20. Bird of Paradise, which can hang upside down in courtship display.

DO YOU KNOW THE DRIEST PLACE ON EARTH is ATACAMA desert in Chile?
No one lives there because of very dry air; and NO RAIN HAS EVER BEEN RECORDED.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

| | | |
|---|---|---|
| **Mon. – Fri.** | : | 10 am - 6 pm |
| **Saturday** | : | 10 am - 2 pm |

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency**
**Representative**

Member
ASTA
American Society of Travel Agents